నమ్మలేని నిజాలు

ఆత్మభ్రమణం
మరణం చిక్కుముడి
శూన్య ప్రయాణం.

అప్పుల కుప్ప
మెడకు గుదిబండ
అతి దానాలు.

ఆదిత్య మిషన్
కాంతి విశ్లేష క్రాంతి
దటీజ్ ఇండియా.

మృత్యునాలాలు
జనం గోడు గోదారి
వానమాటలు.

దివ్వెల పర్వం
బాణసంచా వినోదం
మోదంలో ఖేదం

- రేడియమ్
సెల్: 9291527757

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

శ్రీనిజం

మహిళా బిల్లును తెచ్చే
పార్లమెంటు కొత్త మేడ !
ఇకనుండి ఎటు చూసినా
ఆడవాళ్ళ అడుగుజాడ !

మొప్పయ్ మూడు శాతంతో
వెలుగొందే దివ్యమణులు !
చట్టసభల ప్రవేశంతో
మహిళలిక మహారాణులు !

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

హైదరాబాద్ గురువారం 21-9-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :30 సంచిక:42 పేజీలు:6 వెల: రూ.1/-

మహిళా కోటాలో నా సీటు వదులుకోవడానికి సిద్ధం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 21:మహిళా రిజర్వేషన్ బిల్లును తాను పూర్తిగా స్వాగతిస్తున్నానని మంత్రి కేటీఆర్ తెలిపారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా కోటాలో తన సీటు వదులుకోవడానికి కూడా సిద్ధమేనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అంతర్జాతీయ టెక్‌పార్క్‌ను బుధవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మన జీవితాలు చాలా చిన్నవని.. తన పాత్ర తాను పోషించానని పేర్కొన్నారు.

పెట్టుబడులకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రపంచానికి వ్యాక్సిన్లు ఉత్పత్తి చేసే స్థాయికి హైదరాబాద్ మహానగరం చేరుకుందని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో 40 శాతానికి పైగా ఫార్మారంగ ఉత్పత్తులు ఇక్కడి నుంచే వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడులతో ముందుకొచ్చే కంపెనీలకు అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ లైఫ్‌సైన్సెస్ హబ్‌గా మారుతుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ చాలా అందమైన నగరమని.. ఇక్కడ టాలెంట్‌కు కొరత లేదని అన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ ఖర్చు కూడా తక్కువేనని తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొప్పుల

జగిత్యాల, సెప్టెంబర్ 21:జిల్లా పర్యటనలో భాగంగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో రూ.4 కోట్ల 61 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రోడ్ల నిర్మాణానికి, శంకుస్థాపనలు, మహిళలు, కుర్మ సంఘ భవనాల నిర్మాణానికి ప్రొసీడింగ్ పత్రాలను మంత్రి అందజేశారు.

అలాగే పెగడపల్లి మండలం కేంద్రంలోని 2 కోట్ల రూపాయల నిధులతో షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ, వైస్ ఎంపీపీ గంగాధర్, బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు పొరగంటి రమణా రావు, సర్పంచ్ గుర్రం అనూష, పార్టీ అధ్యక్షుడు లోక మల్లారెడ్డి పాల్గొన్నారు.

యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి : మంత్రి ఎర్రబెల్లి

జనగామ, సెప్టెంబర్ 21: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని మెగా జాబు మేళా నిర్వహిస్తున్నాం. మొత్తం 80 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయి. దీని వలన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం డి.ఆర్.డి.ఎ, జనగామ, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో పాలకుర్తిలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది.

ఈ జాబ్ మేళాలో మల్టీ నేషనల్ కంపెనీలు సహా మొత్తం 80 వివిధ కంపెనీలు పాల్గొనగా, 14వేల 205 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడానికి అవకాశాలు ఉండగా, ఆయా ఉద్యోగాల కోసం వేలాదిగా ఉద్యోగార్థులు తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ కృషితో రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో లక్షా 35వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. మంత్రి కేటీఆర్ కృషిత రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు విదేశాల నుంచి పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. తెలంగాణ యువత నైపుణ్యాలు పెంచుకోవాలి. నైపుణ్యం ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గులాబీ గూటికి రాజ్‌మాన్ సింగ్ తండా.. కాంగ్రెస్ యువజన నాయకులు

మహబూబాబాద్, సెప్టెంబర్ 21:(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం రాజ్‌మాన్ సింగ్ తండాకు చెందిన సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ యువజన నాయకులు గుగులోత్ గణేశ్, గుగులోత్ యాకన్న, గుగులోత్ యాకన్నతోపాటు మరికొందరు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి, బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై తాము బీఆర్ఎస్‌లో పార్టీలో చేరుతున్నట్లు వారు చెప్పారు.

రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి విజయం కోసం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూక్యా బాలకృష్ణ, గుగులోత్ సుధాకర్, గుగులోత్ నరేశ్, గుగులోత్ సుమన్, జాటోత్ సుమన్, గుగులోత్ రాజ్‌కుమార్, జాటోత్ సందీప్ తదితరులు ఉన్నారు. పాలకుర్తి నియోజకవర్గం, దేవరుప్పుల మండలం, సీతారాంపురం గ్రామానికి చెందిన బిజెపి యువజన నాయకులు, మిత్ర యూత్ సభ్యులు బి అర్ ఎస్ పార్టీ లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బుధవారం వారు గులాబీ కండువాలు కప్పుకున్నారు. వారిని బిఆర్ఎస్ పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో జి. శ్రీనివాస్, డి. అఖిల్, జి. రాకెష్, సిహెచ్. అఖిల్, జి. శ్రీకాంత్, ఏ. శ్రీకాంత్, వి. విజయ్, ఏ. నవీన్, జి. ప్రదీప్, ఏ. ప్రదీప్, ఏ. సందీప్, జి. నవీన్ దితరులు ఉన్నారు.

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అనపర్తి ఉపేంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారబోయిన యాకయ్య, వసంత, సతీష్, వెంకన్న, ఉత్తేపు ఎల్లయ్య, అనపర్తి కరుణాకర్, సందీప్, మైసయ్య తదితరులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో ఃఖీూ పార్టీలో చేరారు.

నేటి కందం- నేటికి అందం

కం॥ యుద్ధమునకు సిద్ధమనిడి
పద్ధతులను రూపుమాపి-ప్రగతిపథములో
వృద్ధినొనర్చిన-భువిలో
సిద్ధించును సత్ప్రశాంతి శ్రీశమై, యిశమై !!

(సెప్టెంబర్ 21 ప్రపంచ శాంతిదినం..
Sep 21 International Day of Peace,,,)

-రాధశ్రీ
సెల్:9494481210

భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎన్‌కౌంటర్ -ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 21:చత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో బుధవారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. ఘటన స్థలం నుంచి భద్రత బలగాలు.. ఇద్దరి నక్సలైట్ల మృతదేహాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు అరగంట పాటు జవాన్లు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగినట్లు సమాచారం.

ప్రస్తుతం ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. దంతెవాడ జిల్లాలోని కాకడి, నహాది అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు తలదాచుకున్నారనే సమాచారం రావడంతో భద్రత బలగాలు రంగంలోకి దిగాయి. మంగళవారం రాత్రి ఆపరేషన్‌ను ప్రారంభించాయి.

భద్రత బలగాల బృందం బుధవారం ఉదయం కాకడి–నహరి అటవీప్రాంతానికి చేరుకోగా.. అక్కడ మావోయిస్టుల ఉనికిని గుర్తించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు కాల్పులు ప్రారంభమయ్యాయి.

దాదాపు అరగంట పాటు ఇరువర్గాల మధ్య ఎన్‌కౌంటర్ సాగింది. అయితే దట్టమైన అడవిని ఆసరాగా చేసుకుని పలువురు మావోయిస్టులు అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్టుగా పోలీసు వర్గాలు తెలిపాయి

గచ్చిబౌలిలో పై హెల్త్ క్యాన్సర్ హాస్పిటల్ ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 21: గచ్చిబౌలిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన చికిత్స అందించే క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. పై హెల్త్ క్యాన్సర్ హాస్పిటల్ పేరుతో ఈ హాస్పిటల్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ? అమెరికాలో అందించే క్యాన్సర్ వైద్యం హైదరాబాద్ లో అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్యాన్సర్ పై పరిశోధన చేయవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రైవేటు హాస్పిటల్స్ వారు మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యం అందించాలన్నారు. మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని వైద్యం అందించాలని మంత్రి కోరారు. గ్లోబల్ లోని పై హెల్త్ క్యాన్సర్ హాస్పిటల్ హెడ్ గా వినాయక్ రెడ్డి వ్యవహరించనున్నారు.

తక్షణమే రిజర్వేషన్ అమలు చేయండి.. లేదంటే డెడ్‌లైన్ పెట్టండి: ఎంపీ నామా నాగేశ్వరరావు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:పార్లమెంట్‌లో ఇప్పటి వరకు అయిదు సార్లు మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినట్లు బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఇవాళ ఆయన లోక్‌సభలో మాట్లాడారు. గతంలో దేవెగౌడ, వాజ్‌పేయి ప్రధానులుగా ఉన్న సమయంలో, 13వ లోక్‌సభలో మహిళా బిల్లును ప్రవేశపెట్టారని, 15వ రాజ్యసభలో ఆ బిల్లు పాసైందని, ఇప్పుడు అయిదోసారి లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నామని, ఇది మా పార్టీ విధాన నిర్ణయమన్నారు.

2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత.. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన 12 రోజుల్లోనే లెజిస్టేటివ్ అసెంబ్లీలో 33 శాతం రిజర్వేషన్ మహిళలకు కల్పించేందుకు తీర్మానం చేసినట్లు గుర్తు చేశారు. మహిళల సంక్షేమం కోసం తెలంగాణ సీఎం కేసీఆర్ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. సర్పంచ్, జెడ్పీసీ, ఎంపీటీసీల్లో.. మహిళలకు తమ ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తోందన్నారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీల్లోనూ తెలంగాణ సర్కార్ మహిళలకు రిజర్వేషన్ ఇచ్చినట్లు నామా తెలిపారు.

తక్షణమే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని ఎంపీ నామా డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లోనే ఆ బిల్లును అమలు చేయాలన్నారు. లేదంటే దానికి ఓ డెడ్‌లైన్ విధించాలని కోరారు. నియోజకవర్గాల పునర్ విభజనతో పాటు రిజర్వేషన్ అమలు విషయంలో డెడ్‌లైన్ ఉండాలని బీఆర్ఎస్ ఎంపీ సూచించారు.

మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కోటాకు సోనియా గాంధీ పిలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు సబ్ కోటా ఏర్పాటు చేయాలని ఈ బిల్లుకు మద్దతిస్తూ కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో ఎలాంటి జాప్యం వాటిల్లినా అది భారతీయ మహిళలకు అన్యాయం చేసినట్టే అవుతుందని అన్నారు. అన్ని అడ్డంకులను తొలగిస్తూ మహిళా బిల్లు సత్వర అమలుకు చొరవ చూపాలని పిలుపు ఇచ్చారు.

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చను చేపడుతూ ఈ బిల్లును తొలుత తన భర్త దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ తీసుకువచ్చారని గుర్తుచేశారు.

ఈ సందర్భం తన జీవితంలో ఉద్వేగభరితమైన క్షణమని, అప్పట్లో ఈ బిల్లును రాజ్యసభలో 7 ఓట్ల తేడాతో ఓడించారని,. ఆపై ప్రధాని పీవీ నరసింహారావు సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యసభలో ఆమోదించారని గుర్తుచేశారు. ఫలితంగా స్థానిక సంస్థల్లో దేశవ్యాప్తంగా 15 లక్షల మంది మహిళలు ఎన్నికవుతున్నారని అన్నారు.

రాజీవ్‌గాంధీ కల పాక్షికంగానే నెరవేరిందని సోనియా గాంధీ పేర్కొన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో సరోజినీ నాయుడు, అరుణ అసఫ్ అలీ సహా ఎందరో మహిళా నేతల కృషిని సోనియా తన ప్రసంగంలో కొనియాడారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లుకు నారీ శక్తి వందన్ అధినియం అని నామకరణం చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఈ బిల్లు రూపొందింది. అయితే 2026లో చేపట్టే జనగణన అనంతరం తదుపరి నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఈ బిల్లు అమలుకానుంది.

నేర రాజకీయాలు అడ్డుకోవాలి

భారత దేశములో రాజకీయ పార్టీలు ధనవంతులను నేరచరితులను గెలుపు గుర్రాల పేరు మీద సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలుపుతున్నాయి . భారత ప్రజాస్వామ్యం నేర చరితుల చేతిలో బంధీ అయ్యింది. స్వచ్ఛమైన రాజకీయాలు విలువలతో కూడిన సేవా తత్పరులు అభివృద్ధి రాజకీయాలు కను చూపు మేరలో కనిపించని స్థితి నెలకొన్నది. దుర్రాజకీయాల ఉద్రితిలో ప్రజాస్వామ్యం అపహాస్యం కావడం ఆధునిక రాజకీయాల లక్షణ మైంది .గెలుస్తున్న ప్రతి ముగ్గురిలో ఒకరు నేరచరిత్ర కలిగిన వాడేనని ఇటీవల ఎ, డి, ర్ సంస్థ అధ్యయనంలో తేలింది .మాజీ రాష్ట్రపతి కే' ఆర్' నారాయణన్ రాజకీయ పార్టీలు నేర చరిత్ర లేని వారికే టికెట్లు ఇస్తామని చెప్పే దైర్యం లేదా అన్న ప్రశ్న? నేటికీ ప్రశ్నగానే? మిగిలింది. నేర చరిత వున్న రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు దేశానికి ఇబ్బంది.

అధికారంలో ఇలాంటి వారు వుండడం ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు. 75 యేళ్ళ స్వతంత్ర భారతదేశంలో చట్టసభలకు నేర చరిత్ర కలిగిన అభ్యర్థులు ఎన్నికయ్యే దౌర్భాగ్య పరిస్థితి నుండి భారతదేశం ఎప్పుడు బయట పడుతుంది. రాజకీయాలలో నేరస్తుల ప్రవేశాన్ని కట్టడి చేయడానికి దశాబ్దాలుగా న్యాయ వ్యవస్థ ప్రయత్నం చేస్తూనే ఉంది. అయినా స్వార్థ సంకుచిత రాజకీయ పక్షాలు ఎన్నికలలో నేర చరిత్ర కలిగిన అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయించడంలో పోటీ పడడం వల్ల ప్రజాస్వామ్యం నేరస్వామ్యంగా రూపాంతరం చెందే పరిస్థితులు దాపురించే పరిస్థితుల పట్ల సామాజిక ఆర్థికవేత్తలు న్యాయ కోవిదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చట్ట సభలు ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన సాంఘిక ఆర్థిక పంపిణీ న్యాయం చేకూర్చని సంకట స్థితి నెలకొంది

చట్ట సభలు ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన సాంఘిక ఆర్థిక పంపిణీ న్యాయం చేకూర్చని సంకట స్థితి నెలకొంది .ఎన్నికల కమిషన్ సుప్రీం కోర్ట్ చేసిన హెచ్చరికలను ఆదేశాలను స్వార్థ రాజకీయ పార్టీలు పెడచెవిన పెట్టడం వల్ల రాజకీయాలలో అవినీతి భందుప్రీతి 'కులతత్వం 'మతతత్వం ప్రాంతీయతత్వం కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు వివిధ రకాల మాఫియా ప్రతినిధులు ఎన్.ఆర్.ఐ ప్రతినిధుల సంస్కృతి వేళ్లూనుకొని పోయింది.

రాజకీయ పార్టీలు అవినీతి పరులకు నేరచరితులకు స్కాంలో.చిక్కుకున్న వారికి ధనస్వాములకు, నల్లధనం ఉన్న వారికి కండభలం రౌడీలకు గుండాలకు హింస హత్యలు కుట్రలు దోపిడీలు కుంభకోణాల్లో సంబంధాలు వున్న అభ్యర్థులకు మాఫియా' గ్యాంగులకు, స్మగ్లర్స్ కు దేశ ద్రోహులకు పార్టీలు టికెట్లు ఇచ్చి ఎన్నికల బరిలో నిలపడం వల్ల ఓటర్లను పలు ప్రలోభాలకు ప్రభావితం చేస్తూ డబ్బు మద్యం నోటుకు ఓటు ఉచితాల ప్రకటనతో చీర, సార, ఉచిత లాప్టాప్స్, టీవీలను ఎరగా చూపి ఓటును కొనే వికృత విష సంస్కృతి రాజ్యమేలటం వల్ల ఎన్నికల కాలంలో పవిత్రమైన వోటును ఎన్నికల మార్కెట్లో (ఓటరును) ఒక వస్తువు స్థాయికి దిగ్జార్చడం ప్రజాస్వామ్యానికి విఘాతంగ పరిణమించిందని ప్రజాస్వామ్య వాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేడు భారత రాజకీయాలు ఓట్లు నోట్లు సీట్ల కేంద్రంగా చెలామణి అవుతున్నాయి. రాజకీయాలలో నేరస్తుల సంఖ్య పెరగడం పట్ల సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణ నేరస్తుల ప్రవేశం పట్ల తమ ఆందోళన అసహనాన్ని వ్యక్తం చేశారు .రాజకీయ నాయకుల మీద దాఖలైన క్రిమినల్ కేసులు దశాబ్దాలుగ విచారణ కొనసాగడం వాయిదా పడడం తీర్పులు రాకపోవడం వల్ల తన విచారాన్ని వ్యక్తం చేశారు. రాజకీయ నేరస్తుల పై ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని కోర్టులకు మార్గదర్శకాలను జారీచేయడం జరిగింది. కేసులు నమోదై అభియోగాలు కోర్టులో ఆరోపణలు ఉన్న వారిపై విచారణ ఒక ఏడాది లోపు పరిష్కారం చేయాలని సూచించడం జరిగింది. కానీ రాజకీయ పార్టీలు కోర్టులకు విచారణకు కావలసిన సమాచారాన్ని సకాలము లో సమర్పించక పోవడం వల్ల రాజకీయ రంగంలో నేరస్తులను అడ్డుకోవడంలో రాజకీయ పార్టీలు అడ్డు తగిలే సంస్కృతి నెలకొనడం గమనార్హం.

పార్టీలు నేర చరితులను అభ్యర్థులుగా నిలబెట్టడానికి పోటీ పడడం దురదృష్టకరం.

రాజకీయాలలో నేర చరితుల సంఖ్య 2004లో24 మంది ఎం.పిలు 2009లో 30 మంది 2014లో 34 2019 లో 43 మంది ఎంపి లు తీవ్ర నేర ఆరోపణలు ఎదురుకొంటున్న వారు ఎంపి.లుగా ఎన్నికయ్యారు. పార్లమెంట్లో కనీసం 43 శాతం ఎం'పి లపె క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఎన్నికల కమిషన్ సుప్రీమ్ కోర్టు కు సమర్పించిన నివేదికలో వెల్లడైంది .

ఇటీవల అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ADR) నేషనల్ ఎలక్షన్ వాచ్ శాసన సభకు పోటీచేసే అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్ ఆధారంగా రూపొందించిన నివేదిక ప్రకారం దేశములో 28 రాష్ట్రాల అసెంబ్లీలకు 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో అసెంబ్లీలకు ఎన్నికైన శాసనసభ్యుల్లో44 శాతం మంది నేర చరితులు అని తేలింది.

మహిళలపై నేరాలకు పాల్పడిన శాసన సభ్యుల సంఖ్య 114 కాగా వీరిలో 14 మంది 376 సెక్షన్ కింద అత్యాచార నిందితులు కావడం గమనార్హం.

అధికార పక్షం, ప్రతి పక్ష పార్టీలు రాజకీయాలలో నేరచరితులు ప్రవేశాన్ని అడ్డుకోలేక పోతున్నాయి. గతంలో ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో రాజకీయ పార్టీలు నేరస్తులకు సీట్లు కేటాయించాయి. రెండో విడత జరిగిన పోలింగ్ లో పోటీ చేసిన వారిలో 25% మంది పై క్రిమినల్ కేసులు పెండింగ్లో ఉన్నాయని "అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్" పేర్కొంది 2018లో చట్టసభల సభ్యుల పై నమోదైన కేసుల సంఖ్య 4110 ఉండగా 2021 నాటికి 4984 సంఖ్య చేరింది .ఈ కేసులో దాదాపు మూడు దశాబ్దాల నుంచి పెండింగ్లో ఉన్న కేసులు అసంఖ్యాకంగా ఉన్నాయి. 2320 కేసులు ప్రస్తుత చట్టసభ సభ్యుల పై నమోదై ఉన్నాయి. 1675 కేసులు మాజీ ప్రజాప్రతినిధులపై ఉన్నాయి. 1991 కేసులు పై అభియోగాలు ఇంకా దాఖలు కాని స్థితిలో ఉన్నాయి. 264 కేసులు వివిధ హైకోర్టులో స్టే వుండ ం వల్ల విచారణ ముందుకు సాగడం లేదు. ఈ కోవకు చెందిన కేసులుసంఖ్య ఉత్తరప్రదేశ్ 13 39వున్నాయి. మొదటిస్థానంలోఉంది .రాజకీయ పార్టీలకు నేరస్తులకు మధ్య ఉన్న సంబంధం రోజు రోజుకు బలపడుతుంది అని గణాంకాలు చెబుతున్నాయి .చట్ట సభల సభ్యులపై నమోదైన కేసులను సత్వరమే విచారించాలన్న పిటిషన్ సుప్రీం కోర్టు ముందుకు వచ్చింది. జస్టిస్ రమణ నేతృత్వంలో ధర్మాసనం ఈ కేసు విచారణకు తీసుకుంది. దీని ప్రాధాన్యతను గుర్తించి అత్యవసర విచారణ జరుపాలని పేరుకొన్నది. సీనియర్ న్యాయవాది కోర్టు సహాయకులు హన్సారియ పిటిషన్ దాఖలు చేశారు.

నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కఠిన చర్యలు తీసుకోవాలి అన్న హన్సారియా సూచన హర్షణీయం. తక్షణ జాతీయ అవసరంగా ప్రభుత్వం గుర్తించాలి. ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సూచనను రాజకీయ పార్టీలు ఆమోదించాలి. స్వాగతించాలి. సీ.బీ.ఐ ఇతర దర్యాప్తు సంస్థలు దర్యాప్తు ప్రక్రియను వేగవంతం. చెయ్యాలి అవినీతి కుంభకోణాల మీద విచారణ చేసే సంస్థలు అధికార పక్షానికి అధికార పార్టీకి వత్తాసుగా మారిందన్న విమర్శలు వున్నాయి. దర్యాప్తులో అనవసరపు జాప్యం చోటు చేసుకుంటుందనే విమర్శలు లేకపోలేదు .

దశాబ్దాలు దాటిన దర్యాప్తు పూర్తి కాలేదు సి.బి.ఐ విచారణ తీరుపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేయడం విచారం. అవినీతి దర్యాప్తు సంస్థలు పాలక పక్షాలకు అధికార పార్టీ కి అధికారంలో వున్న పాలకులకు అనుకూలంగా ఉన్నంత కాలం

ప్రభుత్వాలు రాజ్యాంగ రక్షణ చట్టాలను అమలు చేసి సామాన్యులకు సంక్షేమ ఫలితాలు అందించలేవు. రాజ్యాంగం ప్రసాదించిన సాంఘిక ఆర్థిక సామాజిక పంపిణీ న్యాయం జరగడం లేదు కనీస అవసరాలు తీరక జీవనప్రమాణాలు మెరుగు పడే పరిస్థితులు లేవు.

చట్టసభల్లో పోటీచేసే అభ్యర్థుల యొక్క అఫిడవిట్లను ఆన్లైన్లో పెట్టాలి .అంతేకాకుండా అభ్యర్థులపై విచారణలో పెండింగ్లో ఉన్న కేసు వివరాలను ఆన్లైన్లో ఉంచాలని 2020లో అన్ని పార్టీలను సుప్రీ కోర్టు ఆదేశించినప్పటికీ వీటిని పార్టీలు పాటించడం లేదు. తమపై నమోదైన కేసు వివరాలను టాంపెరింగ్ చేస్తున్న సంఘటనలు. చోటుచేసుకోవడం విచారకరం . కొందరు ప్రజాప్రతినిధులు తమ పలుకుబడిని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ మీద నమోదైన కేసులను ఉపసంహారించుకుంటున్నారు. హైకోర్టు అనుమతి లేకుండా కేసులను ఉపసంహరించరాదు. అని న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలు అమలుకు నోచుకోలేదు . ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసులను వాటి పరిష్కారానికి తెలుసుకోవడానికి

పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని 2018 లో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది . ఇప్పటి వరకు కమిటీ ఏర్పాటుకాలేదు. అధికార పార్టీకి నేర రహిత రాజకీయ వ్యవస్థ నిర్మాణం పట్ల రాజ్యంగ చట్టాల అమలు పట్ల అవగాహన కలిగి చిత్తశుద్ధితో అమలు చేయాలన్న దృక్పథం కలిగి వుండాలి. చట్టసభల్లో (రాజకీయాలలో)నేరస్థులను అడ్డుకునే విషయములో ఎన్నికల కమిషన్ నిబంధనలు ఆదేశాలను సుప్రీమ్ కోర్టుసూచనలు అమలుచేసే విశ్వసనీయత పాలనలో చోటుచేసుకోవడం తక్షణ రాజకీయ అనివార్యంగా పరిణమించింది. రాజకీయ పార్టీలు తమ విధానాలను పునఃసమీక్ష చేసుకోవాలి.

రాజకీయ పార్టీల ఉదాసీనతతో చట్ట సభల్లో నేరస్తుల సంఖ్య పెరిగి ప్రజలకు చట్టబద్ధ పాలన సుపరిపాలన జవాబిదారితనం పారదర్శకత లోపించి ప్రగతి పురోగతి ఎండమావిగా తయారయ్యింది.

ప్రజాస్వామ్యం బలహీన పడి ప్రజలకు మెరుగైన పాలన కరువై నేర కార్యకలాపాలు పెరుగుతాయి. సామాజిక అసమానతలు చట్టాల ఉల్లంఘన ప్రజల ఆస్తులకు రక్షణ కొరవడుతుంది.ఆర్థిక సామాజిక జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడుతుంది.

పంచాయతీ నుండి అసెంబ్లీ, పార్లమెంట్ వరకు జరిగే ఎన్నికల్లో డబ్బుప్రభావం ప్రవాహమైంది. ఎన్నికల్లో గెలవడం దోచుకోవడం దాచుకోవడం ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించడం తక్కువ ధరకు ప్రభుత్వ భూములను విక్రయించడం రాజకీయ ప్రత్యర్థులపై కక్ష తీర్చుకోవడం నేటి రాజకీయాల లక్షణమైంది.

రాజకీయ పార్టీలు రాజకీయాలలో ఉత్తమ ప్రజా ప్రతినిధులను గుర్తించడానికి ఆన్‌లైన్లో ఓటర్ల అభిప్రాయాన్ని సేకరించాలి.

ఎన్నికల కమిషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల నేరవివరాలు పోలింగ్ బూత్ వద్ద ఏర్పాటు చెయ్యాలి. ఎనికైన అభ్యర్థి ప్రమాణ పత్రాన్ని పోలింగ్ బూత్ వద్ద ఏర్పాటు చెయ్యాలి. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు చేసే ఎన్నికల వ్యయం మీద వున్న నియంత్రణ చట్టాలను కఠినంగా అమలుచెయ్యాలి.

ఎన్నికలకు ముందు పదవీ కాలం ముగిసిన తర్వాత ప్రజాప్రతినిధులు తమ ఆస్తులు అప్పుల వివరాలు బహిరంగంగా ప్రకటించాలి.

స్థానిక సంస్థల నుండి రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు కనీస విద్యార్హతలు నిర్ణయించాలి.

విద్యార్హతల వల్ల రాజకీయాలు వృత్తి గా మారుతాయి .నిరుద్యోగ యువత రాజకీయాల్లోకి ప్రవేశించడం వల్ల నిరుద్యోగ సమస్య కొంత తగ్గుతుంది. విద్యావంతులు చట్ట సభలలో ప్రవేశించడం వల్ల మెరుగైన చట్టనిర్మానం జరిగి రాజ్యాంగ పీఠికలో పేరుకొన్న లక్ష్యాలు నెరవేరి నూతన పాలనా విధానాలతో నవ సమాజం ఆవిర్భవిస్తుంది. రాజకీయ పార్టీలు నైష్పత్తి క ప్రాతి నిధ్య పద్ధతిన అట్టడుగు వర్గాల కు టికెట్ల కేటాయించి

రాజకీయ సామాజిక సమతౌల్యతను పాటించాలి.రాజకీయపార్టీలు పార్టీ సభ్యులకు రాజ్యాంగం చట్టం మీద అవగాహన శిక్షణ చైతన్యం శిబిరాలు నిర్వహించాలి.

తల్లి తండ్రులు నడక నేర్పినట్లే చిన్న తరగతుల నుండే రాజ్యాంగం గురించి చెప్పడం నేటి తక్షణ అవసరంగా ప్రభుత్వం గుర్తించి ఆ దిశగా పాఠ్య ప్రణాళిక అధ్యయనం అభ్యసన ప్రక్రియను ప్రారంభించాలి. రాజకీయాలలో ఉత్తమ ప్రమాణాలు సాధించడానికి "ఆలిండియా పొలిటికల్ సర్వీస్ కమిషన్ "నెలకొల్పి ఈ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులకు చట్టసభల్లో పోటీ చేయటకు అర్హులుగా నిర్ణయించే(ఎలిజిబిలిటీటెస్ట్) చట్టాన్ని రూపొందించాలి. రాజకీయపార్టీలు ఉత్తములను ఉత్తమ ప్రతినిధులను ప్రజాభీష్టాన్ని ఆకాంక్షలను నెరవేర్చే ప్రతిభ సామర్థ్యం కలిగిన సంఘ సేవకులకు టిక్కెట్లు ఇవ్వాలి .మేదావులు శాస్త్రవేత్తలు న్యాయ నిపుణులు పాలనావేత్తలు ఆర్థిక వేత్తలు చట్టసభలో ప్రవేశించాలి .

జాతీయ చట్టాల నిర్మాణ ప్రక్రియలో క్రియా శీలపాత్ర పోషించి రాజ్యాంగ లక్ష్యాలైన సాంఘిక సామాజిక ఆర్థిక పంపిణీ న్యాయం నెరవేర్చే కార్యక్రమాల అమలు దిశగా ప్రజాప్రతినిధులు ప్రవర్తించాలి.

ప్రజా మేనిఫెస్టో రూపొందించి సమస్యల గుర్తింపు పరిష్కార మార్గాలతో అభివృధి వ్యూహాలను అమలు చేసే అంకిత భావం శక్తి సామర్థ్యాలు ఉన్న వారిని ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలి .నేర రహిత రాజకీయాలతో రాజకీయ పార్టీలు ముందుకు రావాలి. ఉత్తమ ప్రజా ప్రతినిధులతో ఉన్నత విలువలతో రాజకీయ రంగములో నెలకొన్న నేరమయ రాజకీయాలకు చరమ గీతం పాడాలి. భారత దేశ ప్రజాస్వామ్యాన్ని మనీ మాఫియా కోరల్లో నుండి విముక్తి చేయాలి నేర రహిత రాజకీయ భారత్ ఆవిర్భావానికి ముందుకు రావాలి. రాజకీయ పార్టీలు పౌర సమాజం విజ్ఞత గల ఓటర్లు , స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా సంస్థలు మహిళా సంఘాలు నేరమయ రాజకీయాలకు కళ్లెంవేసే దిశగా ఉద్యమిస్తాయని ఆశిద్దాం. భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వుంటే సరిపోదు .ఆదర్శవంతమైన దేశంగా పరిణామం చెంది ప్రపంచములో ఆదర్శప్రజాస్వామ్య వ్యవస్థగా వెలుగొందాలని ఆశిద్దాం.

–నేదునూరి కనకయ్య
9440245771

నేటి నిజం

సాహితీ కెరటాలు

website:www.netinijam.com   website: www.netinijam.com

2 హైదరాబాద్   ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433   గురువారం 21-9-2023



నానీ

మత దురహంకారం
ఒక దేశానిదైతే
బాధ మాత్రం
ప్రపంచానిది!

-డా. సి. భవానీదేవి
9866847000

ఘంటారావం

విజయం
ఊరేగిస్తుంది
ఓటమి
ఉరిమిచూస్తుంది.

అతని ఆనందం
ఎంత వరకు?
అర్ధాంగి
ఉన్నంతవరకు

రావణుని జ్ఞానానికి
పరమార్థమెక్కడిది?
పడగమీది మణికి
ప్రయోజనమెక్కడిది?.

మస్తకం పుస్తకానికి
జన్మనిస్తుంది
పుస్తకం మస్తకానికి
జీవమిస్తుంది.

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

నిత్యసత్యాలు

కుళ్ళు మనసుయెపుడు
కోరదుమార్పును
చెదును మదినిజేర్చి చేటుజేయు
ఈర్ష్య గుణము గల్గి
యాగయుంబలికాశ
పడియు జచ్చురీతి పరగనిజము!

చెడు తలంపునెపుడు చెంతకురానీకు
మంచితనముకల్గి మసలుకొనుము
మనసు చెడినమనిషి మన్నుదుకాలేదు
దుష్ట చేష్టలుగల దుర్మతుండె!

కల్మషంబులున్న ఖలుడౌను మనిషియే
దానవత్వ పనుల దయను లేక
చేయుచుండు నెపుడు చెదరకుండగతాను
దూరముండవలెను దుష్టునికల!

మేలుచేయువాడు మేదిని లోపల
స్వార్థ బుద్ధి లేక సాగి పోవు
పరుల బాధలన్ని పదిలంగతీర్చును
మాననీయుడౌను మంచి తోడ!

బొంకు మాటలన్ని పొందుగానున్నను
ఉన్న మంచి పేరు పూడి పోవు
ఆచి తూచి పలుకు యానందమిచ్చును
మంచిమాట లోని మర్మమిదియే!

నింద చేయరాదు నిష్ఠుర పదరాదు
పనికి మాలినట్టి పనులు వలదు
చేతనైన మంచి చేసిచూపించిన
సజ్జనుడవ చూడ సంఘమందు!

హింస చేయువాడు హీనాతి హీనుడు
మనసు బాధపెట్టు మందమతుడు
పరుల సంతసము పరగకోరు వాడు
హీన గుణము లేని హితుడు చూడ!

భ్రూణహత్యలన్ని ఘోరిగా చేయుచు
ఆడ శిశువుల నిల హనన పరచె
తల్లిదండ్రులారా! దానవు లౌవద్దు
సుతలు లేని జాతి శూన్యమగును!!

తరతరాలుసలు తప్పులన్నియుమర్చి
మమత సమతలన్ని మదిని నిల్పి
పావనికపు పనుల పరగనేయకయున్న
సంఘమందు కీర్తి సఫలమౌను..!!

-డాక్టర్ గన్నోజు శ్రీనివాసాచార్య
8555899493.

కథ: మన మంచితనం మనను కాపాడుతుంది

ఒక వ్యక్తి ప్రతిరోజూ అడవిలోకి వెళ్లి కూరాకులు కోసుకొచ్చి అమ్ముకుంటూ జీవనం గడుపుతున్నాడు. అలా అతను రోజూ అడవికి వెళ్లే దారిలో ఒక గుడిసె ముందు ఒక ముసలాయన పడుకొండల స్వామి విగ్రహం చిన్నది పెట్టుకుని తులసి ఆకులతో అర్చన చేసేవారు. అది చూసి చాలా ముచ్చటపడేవాడు. 'మనం కూడా ఇలా చేయాలి' అని అనుకున్నాడు కాని చేయలేకపోయేవాడు. అతను అడవిలో కూరాకులు కోస్తుంటే తులసి చెట్టు కనిపించింది. వెంటనే ఆ వ్యక్తి 'మనం ఎలాగూ పూజ చేయలేము, ఇవి కోసుకెళ్లి ఆ బ్రాహ్మణుడికి ఇద్దాం' అని అనుకున్నాడు. కోసిన కూరాకులతో పాటు తులసి దళాలను కట్ట కట్టి నెత్తిన పెట్టుకుని వచ్చాడు.

అతడికి తెలియని విషయం ఏంటంటే నల్ల నాగు ఒకటి అందులో ఉన్నది.ఇతను వెళ్లి గుడిసె ముందు నిలబడగానే, ఎవరో వచ్చి నిలబడ్డారని తల తిప్పి చూసిన బ్రాహ్మణుడితో అయ్యా తులసి తెచ్చాను పూజకు. నేను చేయ లేను అందుకే మీకు ఇస్తున్నాను" అని అన్నాడు.ఒక్క నిమిషం కళ్ళు మూసుకున్న ఆ బ్రాహ్మణుడికి తన దివ్యదృష్టితో తులసి దళాలను తెచ్చిన వ్యక్తి వెనుక రాహువు నిలబడి ఉండడం గమనించాడు.అతడితో "నాయనా నేను చెప్పేవరకు ఆ కట్టను నీ తలపై నుండి దింపకు! అని చెప్పి గుడిసె వెనుక వెళ్ళి ఒక మంత్రం జపించగానే రాహువు వచ్చాడు. రాహువుకు నమస్కరించి ఎందుకు అతడి వెనుక వచ్చావు అని అడిగా రాహువు ఆ బ్రాహ్మణుడికి నమస్కరించి "నేను ఈరోజు అతడికి హాని చేయాల్సి ఉంది అదే విధి రాత కాని అతను తన తలపైన తులసి దళాలను మోస్తున్నాడు అందుకే నా పని చేయలేకపోయాను అతను అది దించగానే నేను కాటేసి వెళ్ళిపోతాను." అని అన్నాడు.

ఈ విషయం వినగానే బ్రాహ్మణుడికి చాలా జాలేసింది. ఎప్పుడూ రానివాడు ఈరోజు పూజకు తులసి దళాన్ని తీసుకురావడంతో 'ఇతడిని ఈ గండం నుండి తప్పించాలంటే దీనికి పరిష్కారం ఉందా?' అని అడిగినప్పుడు రాహువుఅయ్యా మీరు ఇన్నిరోజులు పూజ చేసిన పుణ్యఫలాన్ని అతడికి దానం. ఇచ్చి నట్లయితే ఈ గండం నుండి తప్పించవచ్చు" అని రాహువు చెప్పగానే బ్రాహ్మణుడు వారు ఏమీ ఆలోచించకుండా "అతడికి దానం ఇస్తున్నాను" అని చెప్పడంతో రాహువు ఆశ్చర్యపోయి సంతోషంతో వెళ్ళిపోయాడట పాము మాయమైంది. ఒక్క తులసి దళం చేసే దాన ఇంత అద్భుతమా? ఒక దానం ఇవ్వడం వల్ల ఒక ప్రాణం నిలబడడమా?మనం సంపాదించుకున్న పుణ్య ఫలం ఇంత శక్తి గలదా దేవదా (గ్రహంలి) బ్రహ్మ రాసిన మార్చేంత శక్తిగల దా?బ్రాహ్మణుడు ఆ వ్యక్తి దగ్గరకు వచ్చి "ఇక నుండి రోజూ నాకు తులసి దళాలను తెచ్చి ఇవ్వాలి అని చెప్పాడు.

సంతోషించిన ఆ వ్యక్తి అలాగే అని ఒప్పుకున్నాడు. ఆస్తులే కూడబెట్టక్కరలేదు ఆపదను తప్పించుకో వడానికి కొంచం మంచి పనులు చేయండి దీని అర్థం.

-వి. శేషారావు
9440408080

ఊహల పొత్తిళ్ళల్లో కవిత్వ గుబాళింపులు

వోలేటి పార్వతీశం గొప్పవక్త. ప్రాచీన, పాశ్చాత్య, ఆధునిక సాహిత్యాంశం ఎరిగినవాడు.. అనర్గళంగా విశదీకరించగల ప్రతిభావంతుడు. గంటలకొద్దీ ప్రసంగించినా విసుగని పించదు. పదే పదే వినాలనిపించే వాగ్ధాటి ఆయన స్వంతం. సినారె తర్వాత నేను అంతగా అభిమానించే "ఉపన్యాస సధకారుడు" అతడు. సరస్వతీదేవి ఆయన నాలుక మీద నాట్యం చేస్తున్న అనుభూతి కలుగు తుంది.

పార్వతీశంది పండిత వంశం నుండి వచ్చిన నేపథ్యం. రెండు తరాల సాహిత్య సంపదకు వారసుడు. తండ్రి శశాంక సుప్రసిద్ధ గేయ రచయిత. శశాంక రాసిన గేయాలు ఎన్నో ఆకాశవాణి ద్వారా ప్రసారమైనప్పుడు విన్నట్లు గుర్తు. నేను సిటీ కాలేజీలో చదివే రోజుల్లో శశాంక ఎస్.బి. సైన్స్ కళాశాలలో Lecturer గా ఉద్యోగించే వారు. మంచి కవి. విద్యార్థి దశలో నేను ఆయన రాసిన కవితలు వివిధ పత్రికల్లో చదివేవాణ్ని. కవి సమ్మేళనాల్లో ఆయన కవితా పఠనం ఆస్వాదించే వాణ్ని.

శశాంక వదిలి వెళ్ళిన 'రాతబల్ల' యిప్పుడు పార్వతీశం స్వంతం. తనూ ఆ బల్ల మీదే తన సాహిత్య సృజన గావిస్తున్నాడు.

"గడచిపోయిన కాలంలోని
మంచీ చెడుల్ని
మరకలుగా అంటించుకుంది గానీ
ఆ రాత బల్ల
నా వారసత్వ సంపద" అంటున్నారు వోలేటి.

"బీరువాడు పుస్తకాల్లోని అక్షరాలు
తనలోకి ప్రవహిస్తాయో
ఆ బల్లమీద వ్రాసిన అక్షరాలే
పుస్తకాల్లో చేరతాయో
నాకు యిప్పటికీ తెగని ప్రశ్న"

"గతాన్ని గత వైభవాన్ని వర్ణించడం Nostalgia కాదు. గతాన్ని వర్తమానానికి అన్వయించి ప్రస్తుత పరిస్థితులను బేరీజు వేయడం" అంటాడు అగ్రేసర కవి శివారెడ్డి.

"ఆ రాత బల్ల వదనాగ్రంపైన
చేతులు మారాయి
చేతన కాదు..
ఇంతటి కానుక అందివ్వడానికి
ఇంట్లోనే ఎవరినో వెదికి పట్టుకోవాలి" సాహిత్య కుటుంబం కదా! ఆయన వెతుకులాట ఫలిస్తుందని ఆశిదాం!

వక్తృత్వం, గేయం, వ్యాసం, శ్రవ్య మరియు సంగీత రూపకల్పన వంటి ప్రక్రియల్లో నిష్ణాతుడైన పార్వతీశం ఈ మధ్య కాలంలో కవిత్వ సృజనవైపు దృష్టి సారించాడు. యిటీవలే 'పరిచయపత్రాలు' పేరిట తన తొలి కవితా సంపుటి వెలువరించిన వోలేటి మలి ప్రయత్నంగా తన 'ఊహల పొత్తిళ్ళ నుంచి" ఉద్భవించిన కవిత్వాన్ని గుండె లకు హత్తుకుని కవన ప్రియుల కర కమలాలకు అందిస్తున్నాడు. పలు ప్రక్రియల్లో అభినివేశం గల ఈ భావుకుడికి కవిత్వంలో రాణించడం అంత కష్టమేం కాదనిపిస్తుంది పుస్తక పఠనాంతరం. ఊహ కవిత్వానికి ఆలంబనం లేదా ప్రాణం. ఒక.. సంఘటన, సందర్భం, పరిచయం, జ్ఞాపకం, దృశ్యం, అనుభూతి ఏదైనా కావొచ్చు. వస్తువు విప్పతి చెంది కవిత్వం రూపొందాలి ఊహ. గొప్పగా ఊహించడం, కొత్తగా దర్శించడం, తనదైన ప్రత్యేక శైలితో వినూత్నంగా కవితను తీర్చిదిద్దడం మంచి కవిత్వానికి పునాదులు.

కవిత్వారంభ దశని వోలేటి ఎలా వర్ణిస్తున్నాడో గమనించండి.

"నా మనస్సనే చెట్టు కొమ్మలపైన
ఆలోచనలు పక్షుల్లా వచ్చి వాలుతుంటాయి.
నాది మౌనం
నా చుట్టూ అంతా మౌనభయం
ఆ పక్షుల కువ కువల్లోంచి
ఏదో వెతికి పట్టుకోవాలని..
పట్టు చిక్కినట్టే వుంటుంది
ఏమీ పట్టుపడదు
వాక్యాల కోసం పొరల్లో ప్రసవ వేదన
మధనపడి పడి
మట్టి పొరల్ని చీల్చుకుని
శిరసెత్తే మొలకలా
ఊబికుబికి, ఉరికురికి
పలుకుపైకి వస్తుంటే
ఆ శీర్షంపైన మకుటంలా భాసిస్తుంది
కాంతులీనే భావం
అంతే!
ఊహను వాస్తవంగా మలచిన
పొత్తిళ్ళలో పాపను
ముద్దిడుకునే పచ్చి బాలింతలా
నా కవన శిశువును
హృదయానికి హత్తుకుంటాను
ఆ ప్రభాత వేళ
నా పురిటి వాక్యాలు కావ్యంలోకి ప్రవేశిస్తాయి.
కావ్యంలోని భావగరిమ కాలంలోకి ప్రవహిస్తాయి".

యిదీ వోలేటివారి అనుభవం. ఏ కవికైనా కవిత రాయడం ఒక ప్రసవ వేదన లాంటిది. పొత్తిళ్ళలో వున్నంత వరకే కవిది. తరువాత రెక్కలొచ్చిన పిట్టలా ఎగిరిపోయి అందరిదీ అవుతుంది.

బాల్యంలో సైకిల్ తొక్కని వాళ్ళు వుండరు. సీటుమీద కాక, కడ్డీ తొక్కుడు తొక్కడం, మోకాలి చిప్పలు చీరుకు పోవడం అందరికీ అనుభవమే. అదే సీటుమీద కూర్చుని కదులుతుంటే ఆ ఆనందమే వేరు.

"సైకిల్ అంటే
రెండు చక్రాల వాహనం కాదు
నీ ఊరేగింపు కోసం
కదిలే సింహాసనం" అంటున్నాడు వోలేటి.

ఎవరికైనా అమ్మానాన్నలు వాళ్ళకి అపురూపంగానే కనిపిస్తారు. కానీ పార్వతీశం "అమ్మా నాన్నలు లోకానికి కూడా అందగాళ్ళు"గా వర్ణిస్తాడు. "వారి వదనాలు అరవిందాలు.. హృదయాలు మకరందాలు" అని మురిసిపోతాడు.

"నా జీవన కావ్యంలో
అమ్మానాన్నలు రెండు ముగింపులు
నేను మాత్రం కొనసాగింపు"
అనడం బాగుంది.

పైన 'సైకిల్' కవితను ఆస్వాదించాం. యిప్పుడు పావురం గురించి కవి ఏమంటున్నాడో గమనించండి.

"పరుచుకున్న రెక్కల్లో నించి
పొడుచుకొచ్చిన ఈక
నల్లని బలపంలా వుంది
పొద్దంతా దిక్కులొరిసి ఎగిరినా
పొద్దు వాలాకా నేలకు దిగాల్సిందేగా
నింగి దీపం కొండెక్కాకా
అది గూటికి చేరితే
మరోసారి వక్షావుతుంది''
యింతవరకు బాగానే వుంది. తర్వాత కవి ఏమంటున్నాడో చూడండి.

"నా మనసు చెట్టుమీద వాలితే మాత్రం
రేపటి ఉదయాన
కవిత్వమై లేస్తుంది'' మంచి ఊహ.. మరింత మంచి భావుకత. అందుకే వోలేటి కవిత్వంలో ఆ పరిణత.

మనిషి ఆశాజీవి. నిన్న, యివ్వాళ నిస్తేజంగా గడిచినా రేపటి బంగారు కలలు కనడం మానడు. బతుకుకి ఆశ ఊతం. పొద్దు పొడవగానే

"ఆశాజీవి బతుకు చిత్రంపైన
మరో కొత్త రోజు పూస్తుంది"
అంటాడు కవి.

కవి నిరాశావాది కాకూడదు. కవిత్వంలో ఆశావహ దృక్పథం ప్రస్ఫుటించాలి. వోలేటి కవిత్వంలో అంతర్లీనంగా ప్రవహించే ధార యిది.

ట్యోక్యో ఒలెంపిక్స్‌లో 'జావెలిన్ త్రో' క్రీడలో భారత దేశానికి స్వర్ణ పతకం సాధించి పెట్టిన మొట్ట మొదటి "ట్రాక్ అండ్ ఫీల్డ్ అథిలెట్" నీరజ్ చోప్రాపై రాసిన కవిత 'ఈటె'.యువత తప్పకుండా చదవాల్సిన కవిత. ప్రపంచ రికార్డు సృష్టించిన ఈ 26 ఏళ్ళ యువకుడు హర్యానా రాష్ట్రానికి చెందిన "సుబేదార్". యింత పిన్న వయస్సులోనే 'పద్మశ్రీ' పురస్కృతుడు మరియు 'ఖేల్‌రత్న', 'అర్జున' అవార్డుల గ్రహీత.

"విసరడానికి
చూపులో, తూపులో కానక్కర్లేదు
ఒక బిగించిన పిడికిలి చాలు
మడిచిన అరచేతి వీళ్ళ కొసలకు
పసిడి కలలుంటే చాలు
ఆ ఈటె మొన
నేలను తాకిన చోట
పసిడి కూడా ఒక పతకమై మొలిచింది" కవి పాఠకుడికి స్ఫూర్తిని వ్వాలి. కవిత్వం వ్యక్తిత్వ నిర్మాణానికి సోపాన మవ్వాలి. పార్వతీశం ఆ పనే చేస్తున్నాడు.

'వృద్ధాప్యమంటే వృద్ధి చెందడం' అన్నాడో మహాకవి. వయసు అయిపోవడమో, వయస్సును మీరిపోవడమో అసలే కాదంటాడు వోలేటి. బతుకు పుస్తకాలు దేదీప్యమానం జేసిన జ్ఞాన జ్యోతులు వృద్ధులు.

"వెన్ను వంగిన కాండాన్ని చూడటం చాలించు
మన్ను నుంచి చీల్చుకొచ్చిన
అనుభవ వృక్షాన్ని గమనించు"
అంటున్నాడు పార్వతీశం. వయః పరిపాకంలో అనుభవసారాన్ని రంగరిస్తే ఆ విలువైన జీవన సంపద తరతరాలకు మార్గదర్శమవుతుంది.

ఈ రోజుల్లో ఒట్టి కవి కనబడడు. ఒక కవిత రాసినా ప్రముఖ కవే. సన్మానాలు, సత్కారాలు, బిరుదులు, సన్మాన పత్రాలు. ఉక్కిరి బిక్కిరి చేస్తుంటాయి. ఇవన్నీ నిజమైన పొగడ్తలేనా? తాను అర్హుడ్నేనా? ఆత్మవిమర్శ చేసుకోవలంటాడు ఓలేటి.

'నానార్థాల మాటల్లోంచీ
తనకీ అన్వయించుకోగలిగిన
అర్థమేదో అతడికి కొత్తగా స్ఫురిస్తుంది" అంటు నర్మగర్భంగా చరకనంటిస్తాడు.

"అందం వుందీ అంటే అచలత్వం
ఉందీ అనుకోవడం చంచలత్వం
రెండు విరుద్ధ భావాలకు
ఒకే ప్రతీకలా నిలిస్తే ద్వైతం
ప్రశ్నగానే తప్ప
జవాబుగా ఎప్పటికీ అర్థంకానిది
అద్వైతం" కవి తన భావుకతతో తాత్త్వికతను ఉద్దీపనం చేసిన పంక్తులు కవితల్నిండా పరుచుకుని ఉన్నాయి.

ఈ సంపుటిలోని కవితలన్నీ 60 పంక్తులకుపైగా సుదీర్ఘంగా సాగదీసినవే. "కప్పి చెప్పేది కవిత్వం" అన్నారు పద్మభూషణుడు సినారె. విప్పి అర్థం చేసుకోవడం పాఠకుడి పని. గుప్పెడు అక్షరాల్లో గంపెడు భావాన్ని పూరించడమే కవి యొక్క కవితాశక్తికి నిదర్శనం. ఎంత సంక్షిప్తంగా వుంటే భావం అంతగా చిక్కబడి చక్కని రసానుభూతిని కలిగిస్తుంది.

తన పీఠికలో డా|| నందిని సిధారెడ్డి రాసిన వోలేటి కవిత్వ విశ్లేషణ చదివితీరాలి. పద ప్రయోగం విషయంలో కాత్యాయనీ విద్మహే సూచనలు వోలేటి వారి దృష్టిని ఆకర్షించాయని నా నమ్మకం.

రెండవ ప్రయత్నంలోనే మంచి కవిత్వాన్ని అందించిన వోలేటి పార్వతీశం తన కవన ప్రస్థానాన్ని మున్ముందు గొప్ప కవిత్వ దిశగా కొనసాగిస్తారని నా ఆశ.

ప్రతులకు: వోలేటి లక్ష్మీప్రసూన
ఫ్లాట్ నెం.502, బృందావన్ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం. 16,
గగన్ మహల్, దోమలగూడ,
హైదరాబాద్-500 029
సెల్:9908575206
9440031213

-రమణ వెలమకన్ని
సెల్:9866015040

మరణమే శరణం!

మనిషికి వయస్సు
ఓ సంఖ్య మాత్రమే.
పదవి విరమణతో కాదు
ప్రతి పనికి విరమణ.
రైలు ప్రయాణంలా
ప్రతి పదవికి ఓ నిర్ణీత కాలం.
పనే ప్రాణవాయువుగా
సాగాలి మనిషికి జీవన యానం.
చివరి శ్వాస దాకా
ఆగదు ఏ శరీరయాత్ర.

విరమణ ఎరుగదు
వయసుతో నిమిత్తం లేని ప్రతిభ.
చమురు ఉన్నంత కాలం
వెలిగే దీపంలా
ప్రదర్శనతోనే ప్రతిభకు ప్రకాశం
ఉపయోగంతోనే అవకాశం.
ప్రాణం లేని పనిముట్టుకైనా
వాడినంత కాలమే మన్నన.

వయసుకు తగ్గ శ్రమ
మనిషికి కావాలి నిత్యం.
ఉంటుందా విరమణ..
రెక్కాడకుంటే డొక్కమాడే
పొలం రైతుకు?
వేట లేకుంటే ఏ రోజూ
ఇల్లు గడవని విలుకాడికి?
కుండలు చేయకుంటే
కడుపు నిండని కుమ్మరికి?
ఉంటుందా బతుకుదెరువు..
వేటాడడం మానేసిన సింహానికి?
ఎగరడానికి బద్ధకించిన పక్షికి?
పని మానేసిన ఏ ప్రాణికైనా? .

సాగాలి సజీవంగా
సత్తువ ఉన్నంత కాలం.
కాలంతో పాటు కదం కదిపితేనే
జీవ రథానికి చైతన్యం.
చతికిలబడి విరమిస్తే
మరణమే శరణం!

-ఆచార్య కదారు వీరారెడ్డి
9392447007

నేను గుర్తించగలను

నాకప్పుడెప్పుడో
బాగా పరిచయమున్న
ముఖాలనునేనిప్పటికీ
గుర్తుపట్టగలుగుతున్నాను!.

కానీ! ఏ ఒక్కటీ
నన్ను గుర్తు పట్టే స్థితిలో లేదిప్పుడు
బహుశా! నేనింకా
గతంలోనే తచ్చాడుతున్నట్టున్నాను
కానీ అవి వర్తమానాన్ని దాటి
భవిత వైపు పరుగులు పెట్టే
పనిలో ఉన్నట్టున్నాయి!

నా కనులకైతే కప్పేసిన
పొరలేవీ లేవనుకుంటాను
బహుశా ఆ మొహాలన్నీ
తాము మూటగట్టుకున్న కీర్తిని
ఆచ్ఛాదనగా కప్పుకు
మారు వేషాలేసుకు
తిరుగుతున్నాయని నేననుకుంటాను!

లేదు,లేదు ఆ మొహాలలోని
కన్నులన్నీ నెత్తిన విస్తరించి
అవకాశాలను,ఆకాశాన్ని
ఆక్రమించే పనిలో ఉన్నట్టున్నాయి.!

అవును,అవును నా కన్నులు రెంటికి
నెత్తికెక్క గలిగే సరుకు లేక
నేలను తరచి చూస్తూ
అవకాశాల,ఆకాశాల
ధ్యాసే లేక
నేలను చూస్తూ నడిచేస్తున్నాయి !

-తిరుమల శ్రీ
8074397179

సునందామృతం

ఖల్వాట తాళ ఫల న్యాయము

ఖల్వాటుడు అంటే బట్టతల వ్యక్తి, ఇంద్ర లుప్తకుడు, ఖలతి, బభ్రువు అనే అర్థాలు ఉన్నాయి. తాళము అంటే తాటి చెట్టు.

ఓ రోజు బట్ట తల వ్యక్తి ఎండలో ప్రయాణం చేస్తూ ఉంటాడు. ఎండ వేడిమికి తట్టుకోలేక చుట్టు పక్కల ఏ చెట్లూ లేక పోవడంతో నీడ కోసం తాటి చెట్టు క్రింద నిలబడతాడు. తాటి చెట్టు ఎంత ఎత్తుగా ఉంటుందో, మనందరికీ తెలుసు. దాని నీడ కూడా చాలా తక్కువగా ఉంటుంది.

తప్పని సరై అక్కడ నిలబడిన అతడిపై తాటిపండు రాలి పడి తల పగలడాన్ని ఖల్వాట తాళ ఫల న్యాయము అంటారు.

అసలే బట్టతల అందులోనూ ఎండ వేడిమి.అది తట్టుకోలేక వెళ్ళిన అతనికి అక్కడా దురదృష్టం వెంటాడి తల పగిలింది.ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఈ న్యాయమును ఉదాహరణగా చెబుతుంటారు.

దీనినే ఖల్వాట బిల్వీయ న్యాయముతో కూడా పోలుస్తారు.

బిల్వ వృక్షము అంటే మారేడు చెట్టు. ఇక్కడ కూడా ఎండ వేడిమి నుంచి రక్షించుకోవడానికి మారేడు చెట్టు కిందకు వచ్చినప్పుడు అతడి తలపై మారేడు కాయ పడి గాయమవడం.

దీనినే తెలంగాణలో "మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు" అంటారు.

నక్క దాని ఆరోగ్యం బాగా లేక ముక్కుతూ మూల్గుతూ తాటి చెట్టు క్రిందకు వస్తుంది.కానీ అక్కడా దురదృష్టం వెంటాడుతూ తాటికాయ మీద పడుతుంది.

ఇలాంటి బాధాకరమైన పరిస్థితులు వెంట వెంటనే ఎదురైనప్పుడు ఈ ఖల్వాట తాళ ఫల న్యాయమునో, ఖల్వాట బిల్వీయ న్యాయమునో ఉదాహరణగా చెప్పుకోవడం చూస్తుంటాం.

-పురిమళ్ల సునంద
9441815722

పుస్తక సమీక్షలు

వస్తు వైవిధ్యంతో 'శాంతి స్వప్నం..'!



రక్తమంటే
దేహంలోని కణకణాన్ని, నాళ నాళాల్ని
పలకరిస్తూ ప్రవహించే పవిత్ర ప్రాణధార
అది వెలుపల వెల్లువైతే
మానవత్వ విధ్వంసక జ్వాలా వాహిని' అంటూ కవి డా|| వై. రామకృష్ణారావుగారు శాంతి స్వప్నాన్ని ఆకాంక్షిస్తూ.. ఒకే కొమ్మకు చిగురించిన ఆకుల నడిమి దూరాన్ని వైరమనుకుంటే ఎలా? అని ప్రశ్నించారు. సాలె పురుగు దారాలతో కలుపుతోంది చూడు.. స్నేహ పూల తీగ.. ద్వేషం ఉక్కుసంకెల.. దేన్ని విచ్ఛేదనం చేయాలో ఇంకా చెప్పాలా!? అంటూ గుర్తు చేస్తూ.. కవి డా|| వై. రామకృష్ణారావుగారు తమ "శాంతి స్వప్నం" కవితా సంపుటిని పాఠక లోకానికి అందించారు.

మనిషాంకురాలను పాదుకొలిపే విద్యకంటే.. మారణాయుధాలకు.. దేశాలు వెచ్చిస్తున్న వ్యయం ఎక్కువ ఉండటం పట్ల కవి తమ ఆవేదనను వ్యక్తపరిచారు. కన్నీటి అంచున చిరునవ్వు మొలిచిందంటే.. ఏ కన్ను ఎంత ప్రసవించిందో.. కన్నీటి కొలత తెలిసినప్పుడే గదా! అంటూ 'శాంతి స్వప్నం' కవితను తీర్చిదిద్దారు.

ప్రపంచంలోని ప్రతి సైనికుడూ
తుపాకీని జారవిడిచి. యుద్ధాన్ని వ్యతిరేకిస్తే
భువన భవనం పట్టనంత శాంతి వెల్లి విరుస్తుందని..
అదే మనందరి శాంతి స్వప్నం
అని తేల్చి చెప్పారు.

వస్తు వైవిధ్యంతో.. ఈ కవితా సంపుటిలో.. 66 కవితలున్నాయి.. ప్రతి కవితలో కవి రామకృష్ణారావు గారు విలక్షణమైన అభివ్యక్తితో.. తాను ఎంపిక చేసుకున్న వస్తువు వెలుగులో తమ ఆలోచనలను అక్షరాల్లో నిక్షిప్తం చేశారు.

'దృశ్యం' శీర్షికతో రాసిన కవితలో..
గతం గుమ్మానికి వ్రేలాడేవి
కొన్ని ఇనుప తెరలు
కొన్ని పారదర్శక యవనికలు..
వర్తమానం
అసంతృప్తి గాయాల భాండం
ఎంత నింపినా

ఈ "పాత్ర" హృదయం ఎంతో కొంత వెలితే, ఆ చిత్రం రంగు మాసిపోతుందనే దిగులే అంటూ కొనసాగించిన తీరు బాగుంది.

గతం ఓ మంచు గడ్డ.. ఘనంగా మిగిలిపోవడం.. ద్రవంగా జారిపోవడం.. జ్ఞాపకశక్తిని బట్టే, అనుభూతి సాంద్రతను బట్టే– అన్న వాస్తవాన్ని చక్కగా తెలియజేశారు.

'నాన్న ఊరెళ్లాడు' కవితలో నాన్నతో వున్న బంధాన్ని, అనుబంధాన్ని ఆవిష్కరించారు. చిన్ననాట, నాన్న ఊరెళ్లిప్పుడల్లా.. ఏమి తీసుకొస్తాడో.. అమ్మతో సమాధానం చెప్పించిన సంభాషణను.. ఆసక్తికరంగా కవితలో ప్రకటించారు. చివరలో.. నాన్న చనిపోయినప్పుడు...

"అమ్మా! నాన్న...?
నాన్న ఊరెళ్లిపోయాడు
ఏం తెస్తాడు?
పుట్టెడు దుఃఖాన్ని
కొండంత భారాన్ని
ఏం తీసుకెళ్లాడు?
నా నుదుట కుంకుమ బొట్టును
మెడలో తాళి బొట్టును!" అని అమ్మ సమాధానం చెప్పిన తీరు అందరినీ కదిలిస్తుంది.

పెద్దయ్యాక తెలిసొచ్చింది
నాన్న బ్రతుకు పోరాటంలో
క్షతగాత్రుడు
హతప్రాణుడు అని.. ముగించడం బాగుంది. నిజమే కదా! నాన్న గురించి చిన్నప్పుడు నాన్న పడ్డ కష్టాలను.. కుంటుంబ పోషణకు పడే శ్రమను.. పెద్ద య్యాక.. తాము నాన్నయ్యాకే తెలుస్తుంది!

చెరసాలలో రాసిందే అయినా
కవితకు
రెక్కలే గానీ సంకెళ్లుండవని..
పరిమిత వలయాలకు
అతీతంగా
త్రికాల విస్తృతమైన సందర్భాలుంటాయని వివరిస్తూ.. "పరిసరం" కవితను తీర్చిదిద్దారు.

ఎప్పటికీ
పాతానికీ, ప్రబోధానికీ
ప్రపంచమంతా పరిసరమేనని
తేల్చి చెప్పారు.

కళావైభవ దీప్తిని పిసాళించే
అనూన ప్రభ..
భాగ్యనగరాన వెలసిన గంధర్వ లోక సున్నిభ..
యాభై ఏళ్ల స్వర్ణకీర్తి శిఖరం
మన త్యాగరాజ గానసభ''
అంటూ "మన గాన సభ" కవితను రాశారు.

త్యాగరాజ గానసభ స్వర్ణోత్సవాల్లో హైదరాబాద్ గానసభపై కవి రామకృష్ణారావుగారు
ఆ వేదికపై కొలువుదీరే ప్రతి అతిథీ
శారదాంబకు ఆత్మీయ ప్రతినిధి అనీ..
ఈ రంగస్థలంపై అడుగుమోపిన వారందరూ
సంస్కృతీ పరిరక్షణ కళా దీక్షితులే!
అంటూ ఔచిత్యవంతమైన వ్యాఖ్యానంతో ముగించారు.

ప్రతికూలించిన రాత్రుల్లో
పరుచుకునే కాన్వాసుపై..
నక్షత్రాల ముగ్గులు చిత్రించుకున్నప్పుడే
మనిషి కూడా ప్రకృతిలో భాగస్వాముడౌతాడని తెలియజెబుతూ "ప్రతికూలం" కవితను తీర్చిదిద్దారు.

నిద్రరాని రాత్రుల్లోనే
నిబ్బరమైన కవిత్వాన్ని పండించాలని హితవు పలికారు.

"సుప్రభాతం" కవితలో..
మళ్లీ ఉదయం
కాలం మరో అవకాశమిచ్చిందంటూ ప్రారంభించిన తీరు బాగుంది. ఉషోదయాన.. పొందే అనుభూతులను అక్షరాల్లో బంధించారు. ఈ నాగరిక నగరం పక్షుల కోసం కలకనడం మానేసిందని వాపోయారు.

సుప్రభాత వేళ.. పక్షుల కిలకిలా రావాలను.. బారు తీరి సాగిపోతున్న వలస పక్షులను దృశ్యమానం చేసిన తీరు అభినందనీయంగా ఉంది.

ఎవరి పులకరింపు కోసమో.. ప్రహరీగోడపై ఒంటిపై నిలుచున్న పావురాన్ని ఉద్దేశించి..
ఓ పావురమా!
నీ తెల్లటి రెక్కల్ని అరువివ్వు..
ఆశయాల ప్రశాంత సీమల్లో
విహరించి వస్తాను...
రోజుకో సుప్రభాత గీతాన్ని
ఆలపిస్తానని చెప్పడం బాగుంది.
నిద్రాణశక్తిని, నిక్షిప్త సామర్థ్యాన్ని
జాగృతం చేసే
ప్రేరణను అన్వేషించుకోవాలని
సూచిస్తూ "ప్రబోదయాత్" కవితను రూపుదిద్దారు. క్రుంగు బాటుకు లొంగిపోతే మరణమేనని వివరించారు.

''నిలువు చుక్క'' కవితలో "శ్మశాన" పర్వాన్ని కవితాత్మకంగా చిత్రించారు. శ్మశానానికి విషాదముండదనీ "అది నిర్లిప్త వేదాంతి" అని వ్యాఖ్యానించారు.

కన్నీటితో కాగుతున్నా
చితి మంటలతో పొగ జారుతున్నా
శ్మశానంలో చెట్లకు కూడా వసంతం ఉంటుందనీ..
అక్కడ కూడా పూలు పూస్తాయని..
ఈ పూలు ఏరుకునేదెవరు? సింగారించుకునేదెవరు? అని ప్రశ్నించారు.

'కాటి'లో కామాలు, సెమికోలన్లు ఉండవనీ
ఏరుకుంటే దొరికేవన్నీ 'ఫుల్‌స్టాప్' లేనని గుర్తు చేశారు.

తాత్త్వికతతో రాసిన ఈ కవితలో ప్రతి పంక్తి గాఢంగా, నిగూఢంగా కావలసినన్ని జీవన సత్యాలను మోసుకు రావడం విశేషం!

"శబ్ద దృశ్యం" కవితలో శబ్దం.. దృశ్యం పదాలను చక్కగా ఆవిష్కరించారు.

టప్, టప్.. టప్
చెవులకు శబ్దమేనని
కానీ మనసుకు అది దృశ్యమనీ..
పతనమో, ప్రయాణమో
వలకరింపో, చిలకరింపో తెలియని
రాలుతున్న చినుకుల దృశ్యం
అనుభూతి గగనం కాన్వాస్‌పై
సజీవచిత్రం అని చెప్పడం బాగుంది.
ఎవరెలా ఉండాలో
అలాగే ఉండాలి
అదే "ప్రకృతి" అంటూ "అలానే ఉండనీ" కవితను తీర్చిదిద్దారు.
బీజమై, అంకురమై, మొక్కై
ముదిరిన మానై అన్ని దశల్లోనూ
చెట్టు ఎదిగేది నిటారుగానే
పరిణామమే చక్రీయం అంటూ మరో కవితను ఇందులో పొందుపరిచారు.

వేదఘోష, పరిమళించే
విశ్వవిజ్ఞాన కోశం- నా దేశం
ధర్మ విగ్రహుడైన శ్రీరామ చంద్రుడిని
ప్రతి గుండెలో ప్రతిష్ఠించిన
రామాయణ కావ్యావాసు- నా దేశం
అఖండ జ్ఞాన ప్రకాశం-నా దేశం
అమృత స్వరూపిణి-నా దేశం
అంటూ 'అమృత భారతి' కవితలో మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పారు.

ఇలా ఈ సంపుటిలోని కవితల్లో కవి రామకృష్ణారావుగారి ఉత్తమ వ్యక్తిత్వాన్ని.. గొప్ప సంస్కారాన్ని.. అన్నింటికి మించి ఆయన తాత్త్వికతను అడు గడుగునా చూస్తాం.. కవి తమ అనుభవాన్ని రంగరించి రాసిన కవితలన్నీ చక్కని సందేశాలు మోసుకొచ్చాయి.

ప్రతులకు:రచయిత, 201
సౌత్‌ఎండ్ పార్క్, రోడ్ నెం.10,
మాన్సూరాబాద్, ఎల్.బి.నగర్
హైదరాబాద్-500 068.
సెల్: 8985743964



- దాస్యం సేనాధిపతి
సెల్: 94405 25544

నీవు సల్లగుండాలె

(వచన కథా కావ్యం-34)

దుర్వాసుని మీద సుదర్శనం తిరగబడ్డట్లు
ప్రతిపక్షాలు పాశుపతాస్త్రమనుకున్న జంగయ్య
వాళ్ళకే కొరకరాని కొయ్యగా మారిండు !
ఇక లాభం లేదని,
దర్శనాన్ని ఆశ్రయించింది ఆ దుర్జన బృందం !!
అన్ని రకాల అనుభవాలు చవిచూసిన దర్శనం
తన అనుభవసారన్నంతా ఉమ్మిగా మార్చి,
వాళ్ళ ముఖాలు గలీజు చేసిండు.
సజ్జనునికి అవమానం గుణ పాఠం
దుర్మార్గునికి ప్రతీకార పీఠం !
అది ఉగ్రరూపం దాల్చి,
చిన్నారి భద్ర, మీదికి కోరలు సాచింది !
అమాయక భద్ర బతుకును ఆగం జెయ్యకుండా
పంతులు జంగయ్య మనుమరాలు
అడ్డుపుల్ల వేసింది!
విషయం తెలిసిన సరయు
ఉప్పెనలా మారింది
తనను కాపాడుతున్న గురువు...
తన కూతురును కాపాడిన అతని మనుమరాలు...
ఇద్దరికీ కన్నీటి అంజలి ఘటించింది!
మాలో మార్పునకు అసలు గురువు నీవే'

అన్న జంగన్న మాటలు
ఆమెను కరిగే మేఘంగా మార్చేసినాయి.
కళ్ళల్లో రేగుతున్న అగ్నిపర్వతాన్ని
ఆయన విజ్ఞత చల్లార్చింది!
ఎవరు చేయ వలసిన పని
వాళ్ళే చేయడం మంచిదన్న చాణక్యనీతి
పోలీస్ స్టేషన్ కి దారి చూపించింది !
పరిస్థితిని విన్న లేడీ డీఎస్పీ (భద్రస్నేహితురాలు)
జయను దగ్గరికి తీసుకొని,
తీయని ముద్దుకానుక ఇచ్చింది !
ఇటువంటి అధికారులు
పది కాలాల పాటు సల్ల గుండాలె' నని
ఆ దృశ్యం చూసిన వాళ్ళందరూ
మనసారా కోరుకున్నారు కాని,
డీఎస్పీ సల్లగుండే రకమేనా?

-దొరవేటి
సెల్:9866251679

పుస్తక సమీక్ష

ప్రాథమిక స్థాయి పిల్లల "తెలుగు బడి బాలవాచకం"...



అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించేవాడు" గురువు. తన విజ్ఞాన బండాగారం అంతా విద్యార్థులకు ధారాధత్తం చేస్తాడు. తన జ్ఞాన సంపాదన విద్యార్థులు సులభంగా ఆకలింపు చేసుకోవ దానికి రకరకాల ప్రయత్నాలు చేస్తూ, చిన్నారి పొన్నారి పిల్లల మానసిక స్థాయిని గుర్తించి, వారి స్థాయికి దిగి వచ్చి బోధిస్తాడు ఉపాధ్యాయుడు. ముఖ్యంగా మాతృభాషను విద్యార్థులు ఇష్టంగా, ఎలాంటి ఆయాసం లేకుండా నేర్పించడం ప్రాథమిక స్థాయి బోధించే ఉపాధ్యాయుడికి, ముఖ్యంగా భాషో పాధ్యాయుడికి వెన్నతో పెట్టిన విద్య. అందుకే రకరకాల సులభమైన బోధనా పద్ధతుల ద్వారా ఉపాధ్యాయుడు బోధనా కృషి చేస్తాడు. మాతృభాష అంటే మమకారం ఉండి, విద్యార్థులకు సులభంగా ప్రాథమిక స్థాయికి సంబంధించిన పరిజ్ఞానం అందించడానికి ఖాళీ సమయాన్ని వృధా చేయకుండా పిల్లల కోసం "తెలుగు బడి బాల వాచకాన్ని" అందించిన కరీంనగర్ కు చెందిన మాతృభాష ప్రేమికుడు వృత్తిరీత్యా భాషోపాధ్యాయుడు కూకట్ల తిరుపతి గారు.

కరోనా మహమ్మారి చేసిన ప్రళయం అంతా ఇంతా కాదు. ప్రపంచమంతా గడగడలాడింది. లాక్ డౌన్ తో పాఠశాలలు మూతపడడం, విద్యార్థులు చదువులకు దూరం అవడం, పిల్లలు ఇంటికే పరిమితమయ్యారు. ఏ విధంగానైనా విద్యార్థులకు పాఠాలు అందించాలని సంకల్పంతో తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడానికి ఆన్లైన్ పాఠాలు అందించాలని పూనుకున్నారు .తనకు ఈ సాంకేతిక పరిజ్ఞానమంతగా లేదు. కానీ తన పుత్రరత్నం సహకారంతో ఆన్లైన్ పాఠాల కోసం వీడియోలు చేసి ఎడిటింగ్ మిక్సింగ్ చేయడం నేర్చుకున్నారు. అంతేకాకుండా విద్యార్థుల కోసం ఒక యూట్యూబ్ ఛానల్ కూడా క్రియేట్ చేశారు.

మొదట పిల్లలు తెలుగు చదవడం రాయడం రావాలి సులభంగా నేర్చుకోవాలి. సులభ తరం నుండి కఠినం వైపుగా వారి అభ్యసన సాగాలి అనే ఉద్దేశంతో మాతృభాషా ఉపాధ్యాయుడు కూకట్ల తిరుపతి గారు చిరు ప్రయత్నంగా పాఠాలవారీగా విషయమంతా స్వీకరించారు .ప్రతిరోజు కొంత సమయం కేటాయించి తెలుగు పాఠాలతో కూడిన వీడియోలు రూపొందించడం జరిగింది. మాతృభాషలో పట్టుంటేనే పరభాషల ను సులభంగా నేర్చుకుంటారని చెబుతుంటారు పెద్దలు .అందుకే పిల్లలకు మాతృభాషను సులభంగా పరిచయం చేసి, స్పష్టంగా చదివినీచే లా చేస్తే ఎలాంటి తప్పులు లేకుండా రాయగలుగుతారు. అందుకే మొదటగా "తెలుగు భాష మూలల్లోకి వెళదాం, తెలుగును సులభంగా నేర్చుకుందామని "వీడియో పాఠాలను రూపొందించడం జరిగింది ఇందులో ద్విత్వాక్షర పదాలు గుణీనిత పదాలు ,సరళ పదాలు, రూపం మారే ఒత్తులు, సంయుక్తాక్షర పదాలు, అక్షర పదాలు మొదలైనవి రూపొందించడం జరిగింది. దాదాపుగా 50 వీడియో పాఠాలను పిల్లల కోసం సిద్ధం చేశారు. "మన ఊరు మనబడి వాట్సాప్" గ్రూప్ ను ఏర్పాటు చేసి అందులో ఈ వీడియో పాఠాలను, దానికి సంబంధించిన లింకులను రోజువారిగా పంపించారు .తల్లిదండ్రుల సహాయంతో విద్యార్థులు నేర్చుకునేలా కూకట్ల తిరుపతి గారు తల్లిదండ్రులను పురమాయించడం జరిగింది .వీటికి తగిన స్పందన వచ్చింది.

ఇంకా చెప్పాలంటే ఈ తెలుగు బడి బాలవాచకంలో ప్రతి పాఠానికి క్యూఆర్ కోడ్ రూపొందించడం జరిగింది. వాటిని స్కాన్ చేయగానే నేరుగా యూట్యూబ్లో ఉన్న పాఠంలోకి తీసుకెళ్తుంది. ఈ విధంగా తెలుగును సులభంగా చదవడం రాయడం ఆశించవచ్చు . పూర్వ ప్రాథమిక, మరియు ప్రాథమిక తరగతిలో పిల్లలు తెలుగు భాషను నేర్చుకునే వారికి సహాయపడేటట్లుగా ఈ పుస్తకాన్ని రూపొందించడం జరిగింది .అంతేకాకుండా ఈ పుస్తకంలో మన సంస్కృతి సంప్రదాయాలను, అదనంగా చేర్చడం జరిగింది .మన ఆటలు, మన పండుగలు, పొడుపు కథలు, జాతీయాలు, సామెతలు, తెలుగు వారాలు ,తిథులు, మాసాలు, రుతువులు, కాలాలు, తెలుగు సంవత్సరాలు యుగాలు, నక్షత్రాలు ,రాశులు కాలాలు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు తప్పనిసరిగా రావాలనే ఉద్దేశంతో చక్కటి ప్రయత్నం చేశారు కవి రచయిత కూకట్ల తిరుపతి గారు.

ఒక విధంగా చెప్పాలంటే చిన్నారి విద్యార్థుల చేతుల్లో ఉన్నటువంటి మరో "చిట్టి బాలశిక్షగా" రూపొందించారు తిరుపతి గారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తన విలువైన సమయాన్ని కేటాయించి విద్యార్థులు మాతృభాషలో ప్రావీణ్యం పొందడానికి చేసిన ప్రయత్నం నూటికి నూరుపాళ్ళు విజయం సాధించి తీరుతుంది అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. కూకట్ల తిరుపతి గారు రూపొందించిన "తెలుగు బడి బాలవాచకం ప్రతి పాఠశాలలో, గ్రంథాలయంలో, విద్యార్థుల చేతుల్లో ఉండాల్సిన పుస్తకం ఇది. ఈ పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 79. పుస్తకం ముఖ చిత్రం వర్ణమాలతో అందంగా తీర్చిదిద్దడం జరిగింది. పుస్తకం ధర 80 రూపాయలు.

బాలల భవిష్యత్తు కోసం మాతృభాషలో పరిపూర్ణమైన పట్టు సాధించడానికి కవి రచయిత గారి కలం నుండి మరెన్నో పుస్తకాలు జాలువారాలని కోరుకుందాం రచయితకు అభినందనలు శుభాకాంక్షలు.

-పుస్తక ప్రతులకు: కూకట్ల లక్ష్మి
ఇంటి నెంబర్ 8-3- 207/2/4/ఇ/1
రోడ్ నెంబర్ 7, వాసుదేవ కాలనీ ,కట్టరాంపూర్,
కరీంనగర్-505001

-యాదవరం చంద్రకాంత్ గౌడ్
9441762105

చరవాణి చట్రంలో

సెల్ పంజర సింగిడిలో..
బందీలవుతున్న బాల్యాలు
స్మార్ట్ చేతుల్లో చిక్క వేసిన..
హిత శత్రు ఉపకరణాలు
అంతర్జాల విషవలయాలలో చిక్కి..
చితికి పోతున్న చిన్నారులు
నెట్టింట్లో వీడియో గేమ్ క్రీడలు
అశ్లీల అసభ్య వెబ్సైట్లలో..
మునకేస్తున్న లేత చిగురుటాకులు !

స్మార్ట్‌ఫోన్‌కు బానిసైన..
సకల జన ప్రజలుందు
పాదరసమానం నీలి తెరలకు..
కళ్లప్పగిస్తున్న నవతరాలు
నట్టింట్లో పోటెత్తుతున్న..
హింసాత్మక దృశ్య దర్శనాలు
భ్రష్టుపడుతున్న కౌమార బాల్యాలు !

బుజ్జగించి బువ్వ తినిపిస్తూ....
ఉసురు తీస్తున్న చరవాణులు
అంతర్జాల మాయ మత్తులో..
చాప కింద నీరులా..
ఆత్మహత్యల్లి పురికొల్పే..
సామాజిక మాధ్యమ నిషాలు
ఛిత్రవుతున్న చిన్ని మనసులు
ఛిద్రమవుతున్న లేత భవితలు !

కరువైన నైతిక విలువల పునాదులు
పట్టింపే లేని ప్రభుత్వ పోకడలు
తీరికలేని తల్లిదండ్రుల విపరీతాలు
సాంకేతిక వర్ధించిన అశ్లీల లీలలు
మానసిక ఆరోగ్యాలకే
పెనుప్రమాదాలు
బాలభారత సమగ్ర వికాసానికి..
ద్వారాలు
తెరుచుకునే దెన్నడు !

-మధుపాల్
9949700037

నా కవిత

నేను వ్రాయాలనుకున్న అక్షరాలకు,
నేను చెప్పాలనుకున్న భావాలకు,
నా మనసులో పొందు
పరుచుకుని ఉన్న ఆలోచనలకు
సాక్షాత్కరించిన
రూపమే నా కవిత.

జరిగిపోయిన కాలపు గురుతులకు,
జరుగుచున్న పరిణామాలకు
జరగబోవు
ఊహాకందని సంఘటనలకు,
నిలువెత్తు ప్రతిరూపమే నా కవిత.

నాలోని భావాలకు
అక్షర రూపాన్ని ఇచ్చింది నా కవిత
నాలోని వేదనలను
అందరికీ వినిపించింది నా కవిత..
నాలోని భాధలను
నిలువెత్తు చూపించింది నా కవిత..
నాలోని ఆనందాలను అందరితో
పంచుకునేలా చేసింది నా కవిత.

కవి అన్న బిరుదుతో నాకు
సత్కారం పలికింది నా కవిత
సాహిత్య లోకంలో నాకు
గుర్తింపును ఇచ్చింది నా కవిత.

అన్నీ ఇచ్చిన నా కవితకు
ఏమివ్వగలను..?
అభినందన చందనాలు తప్ప..!
కృతజ్ఞతతో వందనాలు
తెలుపుట తప్ప..!

-ఎస్.రాజేష్,
9849335757

శ్రీమతి పాతూరి అన్నపూర్ణగారి విరచిత కవితా సంపుటి "నడిచొచ్చిన దారంతా"..



"నడచి వచ్చిన దారంతా గులాబీల బాట కాదు"
"వగచి చేరిన ఊరంతా మల్లెపూల తోటా కాదు"

అనంటూ మన ముందు కవితా కుసుమాలను పరిచిన శ్రీమతి పాతూరి అన్నపూర్ణ గారి విరచిత కవితా సంపుటి "నడిచొచ్చిన దారంతా"... పై ఒక చిరు సమీక్ష

విద్యుత్ శక్తి అవసరత ఆవశ్యకత మనకందరికీ పరిచయమే నిత్యజీవిత అత్యవసర విషయమే. అయితే విద్యుచ్ఛక్తి కరెంటు తీగలలో ప్రవహిస్తేనే దానికి ఒక అర్థము పరమార్థము ఉండి మానవ కోటికి చీకటి నుండి వెలుగులోకి ప్రస్థానం చూపిస్తూ కాంతి కారకాన్ని ప్రసరిస్తూ దారి చూపిస్తుంది. విద్యుత్ ను బాహ్యరూపంలో చూడటం ఎంత అసాధ్యమో మరెంత సమస్యాకారకమో ఊహకందని ఉత్పాతమో వర్ణనాతీతం.

శ్రీమతి పాతూరి అన్నపూర్ణ గారి విద్యుత్ ప్రవాహాన్ని పోలిన ఈ కవిత్వం భావ గర్భితంగా ఉండి తీగలలాంటి నరాల ద్వారా మెదడులోను శరీరభాగాల్లోనూ ప్రసరించి మన అంతర్గోళాలలో చింతనా ప్రవాహాన్ని ఉద్దీపనం చేస్తుంది. అంతర్లోచనాలలో చీకటి కోణాలపై స్పర్శిస్తూ దేదీప్యం చేస్తుంది. ఏ భాషలోనైనా ఉత్తమ సాహిత్యం అనేది మానవ జీవన వైరుధ్యాలను సమాజ స్థితిగతులను, సమస్యా స్ఫోరకాలను మానసిక భావోద్వేగాలను భౌతిక భావోద్రేకాలను తగ్గించి క్రమేణా తొలగించి మనో స్వాంతనను కలగజేయటం ప్రాథమిక లక్షణంగా, చిట్టచివరి లక్ష్యంగా భావించవచ్చు. ఈ పుస్తకం చదువుతుంటే ప్రతీ పాఠకుడు ఈ భావాల్లోకి పరకాయ ప్రవేశం చేసి తమ తమ సొంత భావాలనే ఏరి కూరి కవిత్వీకరించి ఎలా రాశారో అని ఆశ్చర్య చకితుడు కావటం ఖాయం.

అన్నపూర్ణ గారు మూడు దశాబ్దాలు పాటు నివురు పట్టని నిప్పు కణికలా వెలుగుతూ బోధనా వృత్తిలో తన అసమాన శక్తి సామర్థ్యాలను తిమిరంలో తిరుగులాడే విద్యార్థులకు చేరవేసి దాదాపు అంతే సమయాన్ని సాహిత్య కార్యక్రమాలకు ధారబోసి సామాజిక చేతనా ప్రవంతిలో భాగస్వామ్యమై చోదనా శక్తిగా నిరంతరం తనను తాను నిస్వార్థ తపనతో జ్వలన చలన చైతన్యశీలిగా తూర్పు దిక్కున నెల్లూరు తీర ప్రాంతానికి సాహిత్యాన్ని ఉదయింపజేసే సూర్యభానునిగా నిత్య నూతనంగా ఆవిష్కరించుకుంటూ భాసిల్లుతున్నారు. ఏడు స్వీయ కవితా సంపుటాలను, ఒక కథా సంకలనాన్ని అనేక కవితా సంకలనాలను ప్రచురింపజేసిన కార్యశీలి అన్నపూర్ణ గారు. నెల్లూరు ప్రాంతంలో ఇంత విస్తృతంగా సాహిత్య కార్యక్రమాలు జరుగుతున్నాయంటే తను ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి "నెరసం" అని పిలవబడే నెల్లూరు రచయితల సంఘం పాత్ర ఎంత ప్రసిద్ధమైనదో సాహిత్య రంగంలో ప్రవేశం ఉన్న ప్రతి ఒక్కరికి చిరపరిచితమే. తన మాతృమూర్తి పాతూరి మాణిక్యాంబ గారి పేరు మీద ఒక పురస్కారాన్ని స్థాపించి దానికి విశేష గుర్తింపును గౌరవాన్ని తీసుకువచ్చిన ఉత్కృష్ట తనయ శ్రీమతి అన్నపూర్ణ.

ఇక ప్రాథమిక విశ్లేషణలో ఇది
మనసు కవిత్వం
మనిషి కవిత్వం
మృదువైన మనసుగల మంచి మనిషి కవిత్వం.
మగువ మనసులో రేగిన అనుభవాల తరంగాలు
ఉప్పెనలా అంబరాన్ని తాకిన ఉన్నతమైన కవిత్వం
గుండె పొరలలో నిక్షిప్తమైన నిద్రాణ నిగూఢ నిశ్శబ్ద
నిర్వికల్ప భావసంద్రం లావాలా పొంగిన కవిత్వం సహజంగా మన ఆలోచనలనే సన్నజాజి తీగలు హృదయంలో ఎన్ని మెలికలు పడినా వాటిని సరిజేసి అందంగా మార్చి వాటి సౌందర్య సుగంధ సౌరభాలు మనం ప్రపంచానికి ఆస్వాదయోగ్యం చేస్తుంటాం. అటువంటి అపురూప కవిత్వం ఇది.

నిజం చెప్పాలంటే ఈ కవితా సంపుటి లోని కవితలలో ఒక్కో దాని గురించి రెండు పేజీల సమీక్ష వ్యాసం రాయొచ్చు. సమయం కావలసినంత ఉండి ఉంటే కవయిత్రి భావ సముద్రాన్ని తోడి మాటల మల్లెల చెరువు లాంటి మరో పుస్తకాన్ని సమీక్ష రూపంలో దాచాలని ఉంది. ప్రతి కవిత ఒక ప్రత్యేక విషయాన్ని ప్రస్తావిస్తూ పాఠకునికి దిశా నిర్దేశం చేస్తూ మనోల్లాసం కలిగిస్తూ మదిని వెలిగిస్తూ పరిమళ సుగంధాన్ని వెదజల్లుతూ హృదయాన్ని ఉద్దీపనం చేస్తుంది.

లోతైన భావ సంఘర్షణతో హృదయ సముద్రాన్ని చిలికితే ఉద్భవించిన అపురూప అమృతభాండం ఈ కవితా సంపుటి.

ఇక అన్నపూర్ణ గారి కవిత్వంలో ప్రవేశిస్తే మొట్టమొదటిగా సంపుటిలో శిఖరప్రాయమైన కవిత "నడిచొచ్చిన దారంతా" లో ఎన్ని పూల పరిమళాలు పరుచుకున్నాయో ఎన్ని ముళ్లదారుల్లో తగిలిన గాయాలను తన మృదుపాదాలు మోసాయో ఒకసారి పరికిద్దాం.

"మనిషి నడవాలంటే రెండు పాదాలు జతకట్టాలి
అనుకున్న చోటుకి వెళ్లాలంటే మనసు పయనం అవ్వాలి
ఎన్ని ముళ్ళదారుల్లో నడిచానో అన్ని పూల దారుల్లోనూ నడిచాను
బాధను అనుభవిస్తేనే కదా
సుఖం విలువ తెలిసేది
చుట్టూ ఉన్న చీకట్లను చెరిపేసుకుంటూ వేగంగా నడిచాను
కాదుకాదు పరిగెత్తాను
వెలుగు దారిని కలిసాను
వెలుతురుని గట్టిగా పట్టుకున్నాను
సాధన మొదలైంది
కలలు ఆకృతిని పొందుతున్నాయి
ఇప్పుడు అన్ని కొత్త ఉదయాలే
పూల పరిమళాలే"

కవయిత్రి ముళ్ళ దారు లను దాటుకుంటూ చీకటిలో నుండి వెలుగులోనికి పరిగెత్తి గులాబీ రేకులు పరిచిన దారిని చేరుకున్నాను ఆ బాటను విడవకుండా పయనిస్తున్నాను అంటూ మీరు కూడా ఆటంకాలను వైఫల్యాలను అధిగ మించి జీవన సఫల తీరాలను చేరుకో వాలని పాఠకులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

మరో చక్కని కవిత "మాట్లాడుకుందాం" లో హృదయ స్పందనలన్నీ గొంతు దగ్గర ఆగిపోతే హృదయభారం ఎక్కువవుతుంది అని అంటూ మాటల వారధిపై మనసులు కలుసుకోవాలి అని ముక్తాయింపు ఇస్తారు. ఇక కవితలోకి అలా వెళ్లొద్దాం పదండి

"చిలక్కొయ్యకు తగిలించిన చొక్కా
నెలల తరబడి అక్కడే వేలాడుతున్నట్టు
మనిషి జీవితం యాంత్రికమైపోయింది
యూనిఫాం వేసుకుని బడికెళ్ళి విద్యార్థిలా
అదే దిన చర్యని మూసుకుంటూ బతికేయటం
మనుషుల మధ్య బంధాలేవి
మాటల పలకరింపు లేవి
వెనక్కి వెళ్లిన కాలాన్ని తడిమి చూసుకుంటే
మాటలు నేర్చుకున్న సమయాలు కనపడతాయి"

యాంత్రికత చొచ్చుకుపోయిన నేటి మనిషి మనసును, కొరవడుతున్న మానవ సంబంధాలను దిగజారుతున్న బాంధవ్యాల విలువలను కాపాడుకోవాలని ఈ కవిత ద్వారా కవయత్రి మనకు హితబోధ చేస్తున్నారు

బహుశా కవిత్వం రాసిన ప్రతి ఒక్కరూ జీవితానికి వారి వారి సొంత భావాన్ని భాష్యాన్ని అర్థాన్ని తప్పక ఇచ్చి ఉంటారు. కానీ అన్నపూర్ణ గారు మనిషి జీవితానికి చిలక్కొయ్యకు తగిలించిన చొక్కాగా ఒక కొత్త ఉపమానాన్ని ఉపయోగించి చక్కని ప్రయోగం చేశారు.

కొత్తపదాల ప్రయోగం చమత్కారంగా ఉండి కవిత్వ విజయంలో సఫలం అవుతుంది అనేది చర్విత చరణం. పదాలు ప్రతీకలను, భావచిత్రాలను తెలిపేవయితే కవితకు గంభీరత్వాన్ని సాధించిపెడతాయి. అందులో పూర్తిగా సఫలీకృతులయ్యారు కవయిత్రి.

కవిత్వంలో భావం ప్రధానం. భావాన్ని అనుభూతింప చేయనిది కవిత్వంకాదు. ఈ భావం భాష ఇచ్చే భావంకన్నా విభిన్నమైంది. అంటే కవితాత్మకమైంది. దేనిగురించి కవిత్వం చెబుతున్నామో, దానికి సంబంధించిన భావం సమగ్రంగా కవికి కావాలి. ఆ భావాన్ని ధారణ చేయాలి. అనుభవించాలి. భౌతికంగా కాదు మానసికంగా తను ఆ భావాన్ని పూర్తిగా నిమిడికృకృతం చేసుకోవాలి. ఆ లక్షణాలన్నీ పుష్కలంగా కలిగిన కవిత "లోపలి వర్షం". ఇందులో కవయిత్రి ఇలా భావవ్యక్తీకరణ చేస్తారు

ఈ సంసార సాగర ఈదులాటలో
పది చేతుల బహు రూపనై పరుగులు పెడుతూ
నారో నేనే సంఘర్షిస్తుంటే
శరీరం మనసు వేరువేరుగా విడిపోతున్నాయి

అని అంటూ మదిలో దాగిన మేఘాల సంఘర్షణతో పుడుతున్న రాపిడి తద్వారా జలజల రాలుతున్న వర్ష బీభత్సం వరదలా పొంగుతుంది అని చెప్తున్నారు. మీరే శ్రద్ధగా ఆ కోయల స్వరాన్ని ఆలకించండి

ఎక్కడో కోయిల స్వరం మదిని మీటింది
కొమ్మపై సుతారంగా ఊగుతున్న పూబాల తల ఊపింది కలలు దాచుకున్న కళ్ళు
ఒక్కొక్క పుటను చదవడం మొదలుపెట్టాయి
ఎన్ని ఊసులు దాగి ఉన్నాయి
ఎంత ఘర్షణ రగులుతున్నది
నిద్ర పట్టని రాత్రులలో నిక్షిప్తమైన భావాల ఊట
కవితా జలపాతమై ఉరికింది
నదిలోని వరదలా ప్రవహించింది
లోపలి వర్షం కురవడం మొదలైంది

ఈ సంపుటిలో మకుటాయమానమైన కవిత "కలిసి నడవాలంటే". స్త్రీ పురుష సంబంధాలను వివాహ బాంధవ్య విలువలను కలిసి పంచుకునే సున్నిత భావనలను ఇందులో అద్భుతంగా వివరిస్తారు కవయిత్రి.

"కనురెప్పల వెనక దృశ్యాలన్నీ
కలవరపెడుతూ కలత చెందిస్తూ
కన్నీళ్లల్లో తడిసిపోయే తలగడలు
కొన్నాళ్లకు అవే ఎండమావులవుతాయి
రాను రాను రహదారులన్నీ మూసుకున్నాక
గతం నుండి భవిష్యత్తుకు ఆలోచనలు
శరీరం మరో శరీరంతో కలిసినప్పుడు
మనసు మృదంగమైపోయి
నాడులన్నీ దేవాలయం మోగితే
ఆ స్పర్శని జీవితం విడవలేదు"

ఇంకా దీనికి కొనసాగింపుగా మరి కొన్ని పదాలు మృదువుగా అలా దొర్లుతాయి చూడండి..

రెండు తనువుల కలయిక
నేనున్నాను అనే ధైర్యం ఇచ్చేందుకే
అనుబంధం గట్టిపడితేనే
నాలుగు పాదాలు దగ్గరవుతాయి

ఎంత గొప్ప పరిణిత కవిత్వం ఇది. భావబలం జీవజలం సమ్మిశ్రిత గుడిపాటి చలం కలం ప్రభావం నుండి జాలువారిన స్త్రీ స్వేచ్ఛా సాధికారికత, పురుషులతో సమానత మొదలగు అంశాలు ఈ కవిత్వ సంపుటంలో ఉండి ప్రగతి సూత్రాలు సుదతి వేదనలు ప్రళయ భావనలు ప్రణయ వీచికలు సమ్మిశ్రితం ఈ సుందర సుకుమార కవిత్వం. సామాజిక చైతన్యము సమస్యలపై పోరాటము సదాశయ సంపన్నము సమానత్వ సమున్నత ఆశయసాధనము అనేవి సొగసైన ఈ కవితా సంపుటి సౌధము కింద వేసిన నాలుగు స్తంభాలు.

జీవితమంటే పుష్పశోభితాలు సువర్ణతాపడాలూ మాధుర్య ఫలభరితాలూ పచ్చని తోరణాలు పంచ రంగుల వరదాలు సరదాలు మాత్రమే కాదు కన్నీళ్లు కష్టాలూ కడగండ్లు కంటకాలు కందకాలు పగిలిన ఎదఅద్దం ముక్కలు మిగిలిన కన్నీటి చారికలు. యదార్థాల పదార్థ ప్రవేశికలు, అపార్థాల అలజడి ఆందోళనలు అన్నీ ఉంటాయని తెలిపిన కవన రాజపత్రిక కవయిత్రి మానస పుత్రిక ఈ సంపుటి..

ఈ పుస్తకం చదివిన తర్వాత ...

ఎండిన గుండెపై పూలచెట్టు కింద గాలికి
మంచు బిందువులు జల్లున రాలినట్టుంది
కాలిన ఎద గాయాలపై సున్నితంగా
నవనీతం రాసినట్టుంది
ఊరి బయట ఒంటరి కోటను కుదిపి కుదిపి
వదిలిపెట్టిన వాయుగుండం వీధిమలుపులో ఎదురయినట్టుంది
మదికొమ్మని ఊపి ఊపి నిండుగా కాసిన
ఉసిరికాయలను ఊరగాయ కోసం రాల్చినట్టుంది
బకెట్లో మండుతున్న ఆలోచనల ద్రావకాన్ని
ఎవరో బయట ఇసుకలో పారబోసినట్టుంది
బిర్ర బిగిసిన మనసుని సిమెంట్ బస్తాల్లా
దులిపి దులిపి ఖాళీ చేసినట్టుంది.

ప్రతులకు:
-డా॥ పాతూరి అన్నపూర్ణ
9490230939

-డాక్టర్ జెల్ది విద్యాధర్,
94904 69606

పుస్తక సమీక్షలు

రాకుమారగారి అమర సందేశం

తెలంగాణ పద్య కవుల్లో 'రాకుమార'గారి స్థానం విశిష్టమైంది. వెలుగురేఖలు మొదలుకొని తెలుగు వెలుగు వరకు జీవం పోసిన తెలుగు కవి. ఇపుడు అమరవాణి పద్య కావ్యాన్ని సుమారు అయిదు పద్య కావ్యాలకు జీవం పోసిన తెలుగు కవి, ఇపుడు అమర వాణి పద్యకావ్యాన్ని సమాజానికి అందించారు. అన్నీ ఒక ఉత్తయితే, 'అమరవాణి'ది మరో ఎత్తు. సంస్కృత శ్లోకాలు తీసుకుని, వాటిని పద్యాల్లో వ్రాసారు రాకుమార.



తెలుగు సాహిత్యం చాలా విస్తృతమైంది. ఆధ్యాత్మిక రంగంతో పాటు సామాజిక రంగంలో కూడా బలమైన అడుగులు వేసి, తనదైన శక్తిని ప్రదర్శిస్తావుంది ఈనాటి పద్యం. సంస్కృత శ్లోకాలు అనగానే ఆధ్యాత్మికతకి మారుపేరుగా కనిపిస్తాయి. అయితే ఇందుకు భిన్నంగా ఈ గ్రంథంలోని శ్లోకాలు సామాజిక చైతన్యానికి ప్రతీకగా ఉండటం విశేషం.

కవి రాకుమారగారికి సన్నిహితులు శ్రీ కొంపెల్లి రామకృష్ణ మూర్తి. వీరు 'గీర్వాణ వాణి' పేర వ్రాసిన సంస్కృత శ్లోకాలు నేటి సమాజానికి దర్పణం. 'గీర్వాణ వాణి' నుండి ఎంచుకున్న 112 శ్లోకాలను పద్యాలుగా వ్రాసి, 'అమరవాణి'గా అందించారు కవి. వర్తమానం కవులందరినీ ఎలా ప్రభావితం చేసిందో అనడానికి సంస్కృత శ్లోకాలొక ఉదాహరణ. పద్యాన్ని తన కరవాలంగా మలుచుకున్న వేమనలాగే ఈ కవి 'ఆటవెలది' పద్యాన్ని ఎంచుకోవడం విశేషం.

పెద్దలు చెప్పిన సూక్తుల్ని ఒక్కొక్కరూ ఒక్కోరకంగా చెప్పడం జరిగింది. ఈ కవి ఏ విధంగా చెప్పారో చూద్దాం.

"కొండపైకి శిలను గొనిపోవ కష్టంబు
ఇలకును దొరలింప సులభతరము
శ్రమకు తగిన ఫలము సాధనమున దక్కు
రసపిపాస హృదయ రాకుమార"

ఈ పద్యాలలో కవి హృదయం రసపిపాస కల్గినదని చెప్పే విధంగా మకుటం అమర్చబడింది. ఒక విధంగా 'అమరవాణి' శతక వాఙ్మయంలో చేరుతుందని చెప్పాలి. కొండపైకి శిలను తీసుకు వెళ్ళడమనేది కష్టసాధ్యమైన పని. అదే కొండ మీది నుండి శిలను క్రిందికి దొర్లించడం సులభ సాధ్యం. ఏది ఏమైనా శ్రమకి తగిన ఫలితం లభిస్తుందంటారు కవి.

మాట మంచిదైతే ఊరు మంచిదవుతుందని పెద్దలు అనుభవ పూర్వకంగా చెప్పిన మాట. ప్రారంభంలోనే కవి 'మాట' గురించి యిలా చెప్పారు.

"మాట వలన ధనము మమతానుబంధమల్
మాట వలన జైలు మరణ మొనరు
నోరు మంచిదైన ఊరు మంచిది గాదె"

మాట యొుక్క ప్రాధాన్యం గురించి ఈ పద్యంలో చెప్పారు కవి. మాట వలన ధనము లభిస్తుంది. మమతానుబంధాలు ఏర్పడతాయి. అలాగే అదే మాట జైలుకి పంపిస్తుంది. మరణానికి దారి తీస్తుంది. నోరు అంటే మాట మంచిదైతే ఊరందరినీ దరిచేరు స్తుంది.

ప్రతి పద్యంలోను ఒక నీతిని యిమిడ్చి, ఈ సమాజానికి ఏ విధంగా అవసరమో, ఈ పద్యాల ద్వారా కవి చెప్పడం జరిగింది. మంచి వారుంటేనే ఈ సమాజం ప్రకాశిస్తుంది. అందు కోసం మనుషులు ఏ విధంగా వుండాలో తన అక్షరాల్లో చూపారు కవి.

"సత్య భాషణుండు సాధువర్తనుడును
సర్వజీవుల యెడ సహృదయుండు
కోపమెరుగనట్టి కోవిదుడతడేను"

సత్యం పలకమంటాడు. సాధువర్తనుడై మెలగమంటాడు. అన్ని జీవుల పట్ల దయా గుణము గల్గి సమభావముతో ఉండమంటాడు. కోపం విడిచి సంచరించమంటాడు. పండితుడికి వుండే లక్షణాలు కూడా యివే.

మరొక పద్యంలో కరుణరసం గురించి చెప్పారు కవి.

"క్షణమున నశించు గంభీరకాయము
కట్టెలందుకాలి మట్టి కరచు
కరుణగల గుణములు కల్పాంతము వసించు"

శరీరములో జీవమున్నంత వరకే చలనము. ఎప్పుడైతే జీవి, శరీరాన్ని విడుస్తుందో, ఆ శరీరం ఎంతటి గొప్పదైనా సరే, కట్టెలపై కాలి, బూడిద కావలసిందే. కాని, కరుణతో ఏర్పర్చుకున్న గుణ సంపద తనువు కట్టెలందు కాలినా, ఈ జగత్తు వున్నంత వరకు నిలిచే వుంటుంది.

ఈ విధంగా కవి రాకుమార నిత్యజీవన సత్యాలను అందరికీ అర్థమయ్యే సులభశైలిలో ఆటవెలది పద్యాలలో కూర్చి, పాఠక లోకానికి అందించారు. ప్రతి పద్యం ఆశక్తి దాయకంగాను, నీతిని బోధించే విధంగాను చెప్పారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి ఉపయోగపడే నీతి వాక్యాలు గుభాళిస్తాయి. అందరూ చదవతగిన చక్కటి శతక పద్య కావ్యం యిది. కవికి అభినందనలు.

ప్రతులకు: రాకుమార
ఇ.నెం.21-2-171/18/6/3/2,
దుర్గానగర్, ఆర్కే గార్డెన్ ఎదురుగా,
అక్షయ హోమ్స్
గోదావరిఖని-505 209
సెల్: 95501 84758



-ఎస్.ఆర్.పృథ్వీ
సెల్:9989223045

అందరం విలువల పేజీని చదవాలి

ముసలి తనం ముసురుకొచ్చింది
కాలు కీళ్లు అరిగి కర్ణాటక రాగాన్ని అందుకొని
ఎత్తుకొని పారుతున్నాడు
నడుములోని నరాలన్నీ లాగుతూ సదా
ప్రసవ వేదనను తలపిస్తున్నాయి
కంటి పొరలు మందమై అమావాస్య చీకటిని
అలుముకున్నాయి.
మెతుకులు కతుకుటకు కోరలు రాలిపోయి
పంటి చిగుళ్లన్నీ చిరాకు పడుతున్నాయి.

రెక్కల కింద ఎదిగిన కూనలు
డాలర్ల రెక్కలు కట్టుకొని విదేశాల్లో వాలాయి
ఇప్పుడు ఇల్లంతా నిశ్శబ్దమైన ఆకాశం
గోడల మూలలకు సాలె గూళ్ళు
ఊయలలై ఊగుతున్నాయి
ఎలుకల కలుగులు ,దోమల మోతలు
ఈగల కోలాటాలతో ఇల్లంతా కంపుకు కేరాఫ్
అడ్రస్ గా మారింది
కట్టుకున్నది ముందే చాపచుట్టేసి వెళ్లిపోయింది.
ఇప్పుడు మాటల ముల్లెలను పంచుకొనేవారు లేరు
కంచంలో మెతుకులను ఒంపేవారు లేరు.

ఎగిరిపోయిన పక్షుల పలకరింపులు పలచనై
ఎడారిలో ఎప్పుడో రాలే చినుకులైనాయి
ఆశల సంచులన్నీ తెగిపోయి బతుకంతా
ఎండిన ఏటి గట్టు అయింది
మానవ సంబంధాలన్నీ మారిపోయి
ఆర్థిక సంబంధాలే మిగులుతున్నాయి
చివరి క్షణాలన్నీ మధుర క్షణాలు కాకుండా
కాలమంతా కఠిన శిలపై కదులుతుంటే
గుండె చెరువై భారంగా జారుతుంది.

గతమంతా ఘనమైన కష్టాల వాగే
వర్తమానమంతా వట్టిపోయిన విత్తనమే
కడుపులో కాసిన కాయలు కాలనాగులైతే
తీగకు నరకం నలుదిక్కుల కనిపిస్తుంది
సూర్యునికైనా మబ్బులు అడ్డొస్తే
తలదించుకోక తప్పదు కదా మరీ
మనిషి తన ఊపిరి దీపం ఆరిపోయే
వరకు అలుపెరగని ఆరాటం ఎందుకో మరీ
ఆస్తులకై కత్తుల కోలాటం ఎందుకో మరీ
ఇప్పుడు అందరం మానవ చరిత్ర లో
విలువల పేజీని చదవాలి.

-తాటిపాముల రమేశ్ (తార)
7981566031

స్నేహం

తీయని భావన స్నేహం
మనసులో ఒక కొత్త భావన స్నేహం
వీడని బంధం స్నేహం
వర్ణన లేని ప్రయాణం స్నేహం
జ్ఞాపకాల పరువం స్నేహం
ప్రేమానురాగాల మారుపేరు స్నేహం
ఇద్దరి మధ్య అపార సంబంధం స్నేహం
స్నేహం ఒక్క కొత్త అనుభవం
స్నేహం అందరి బలం
స్నేహం గమ్యం లేని ప్రయాణం
కష్ట సుఖాల్లో తోడుండేది స్నేహం
అద్భుతాలను సృష్టించేది స్నేహం
దేనినైనా జయించగలిగేది స్నేహం
ఎంతకైనా తెగించేది స్నేహం
వెన్నెలలోని హాయిదనం నీ స్నేహం
పువ్వు లోని స్వచ్ఛతనం నీ స్నేహం
నాకు అందిన గొప్ప వరం స్నేహం

-వి రేష్మిత అఖిల్ శ్రీ
10 వ తరగతి,
అరవింద మోడల్ స్కూల్
మంగళగిరి.

హైకూలు

అమ్మ నాన్నలకు
శతకోటి దండాలు
అన్నివేళలా..

వృద్ధాప్యం వృథ
శిశిరంలో పండిన
రాలే ఆకులు.

కిన్నెరసాని
అలల సవ్వడిలో
ఎంకి స్వరాలు.

అంటు జాడ్యంలా
దూరంగా ఉండమంది
కరోనా కులం.

ఎండా వానలు
దోబూచులాటలో
ఇంద్ర ధనుస్సు.

పువ్వు పువ్వుపై
తుమ్మెద ఆలింగనం
మధు సేకర్ణ.

అందం చెక్కిన
తెలుగు అక్షరాలు
అన్నీ శిల్పాలే.

తలపిన్నైంది
ఆకాశ కన్యకు
నెలపొడుపు.

చకోర పక్షి
బొబ్బట్టు కొరికిందా
బాల చంద్రుడ్ని.

బస్సు ప్రయాణం
అంతరంగంలో నువ్వు
టిక్కెట్ లేకుండా.

- బొబ్బిలి జోసెఫ్
సెల్: 9989261991

రైతు లాంటి మనిషుంటే చాలు..!

ఎవరి ఆదేశాలు జారీ కాకుండానే
అనంతమైన విషయాల్ని
కలవరిస్తూనే
కనులు తెరిచాను ఉల్లాసంగా
అనుకున్నవన్ని జరగవెప్పుడు
అంతర్మథనం ఆగదెప్పుడు..!

ఆలోచనలు వికసించినట్లుగా
దారుల నిండా మహాఉత్తేజంగా
పనుల్లో నిమగ్నమైపోతున్నారు వాళ్ళు
సూచనలు అవసరం లేదు
ఆజ్ఞలు పాటించనక్కర్లేదు
ఇంత నేల ముక్క ఉంటే చాలు
విత్తనాలు చల్లుతారు పోషిస్తారు..!

మబ్బులు పట్టే ఆకాశమే కావాలి
కనికరించే కన్నీళ్లు కాదు
పలకరించే వర్షపు జల్లులె కావాలి
పురుగు పట్టిన కలుపు పెరిగిన
తట్టుకోలేక పోతారు వాళ్ళు..!

తరతరాల వృత్తి ధర్మం
రాజ్యమిచ్చే భరోసా కోసం
వేచి చూడని వాళ్ళు
మనకింత ఆహారాన్ని ప్రసాదిస్తున్నారు
నవ్వుల్నెప్పుడూ తాకట్టు పెట్టని వాళ్ళ
ఊపిరినైనా ఆగిపోకుండా చూద్దాం..!

ఒక తండ్రిని ఒక తల్లిని ఒక బిడ్డని
ఒక ఊరిని ఒక వాడని ఒక వారధిని
ఒక చెరిగిపోని అస్తిత్వాన్ని కాపాడుదాం
రైతు లాంటి మనిషుంటే చాలు
ఏదున్నా లేకున్నా
జీవనం సాగుతుంటుంది..!

-గోపగాని రవీందర్
9440979882

డాక్యుమెంటరీ చిత్రం టైటిల్ రిలీజ్

పురస్కార గ్రహీతలతో అతిథులు.

"తెలుగు సినిమా వెలుగురథం" డాక్యుమెంటరీ చిత్రం టైటిల్ శనివారం చేశారు. ప్రముఖ సినీ సాంస్కృతిక కార్యక్రమాల అంతర్జాతీయ నిర్వాహకులు డా॥కె.ధర్మారావు నిర్మాతగా శతాధిక చిత్ర నిర్మాత రామసత్యనారాయణ దర్శకత్వ పర్యవేక్షణలో ఈ చిత్రం రూపొందుతోంది. కాగా టైటిల్‌ను తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కె.ఎల్ దామోదర్‌ప్రసాద్ ఆవిష్కరించారు. తెలుగు సినిమా గడించిన అంతర్జాతీయ కీర్తిని విశదీకరిస్తూ డాక్యుమెంటరీ రూపొందుతుందని ధర్మారావు తెలిపారు. నిర్మాత ప్రసన్నకుమార్, గోపాలకృష్ణ, వడ్డేపల్లి కృష్ణ, గౌతమ్, వంశీ రామరాజు పాల్గొన్నారు.

పుస్తక సమీక్ష

సుమనోహరభావాల వల్లరి స్వప్నమంజరి



మహిళా కవయిత్రులలో , వాట్సాప్ సమూహాల ద్వారా పరిచయమైన సాహిత్య ప్రతిభాశీలి శ్రీమతి స్వప్న. హంస నడకలలో ఎంత సొగసు ఉంటుందో కవయిత్రి వ్రాసే కవితలలో గీతాలలో, గజళ్లలో అంత సొగసు ఉంటుంది. క్రొంగొత్త భావాలతో ఏ గతిలో వ్రాసినా ప్రతీ గజల్ లోనూ చక్కని గజలియత్ ఉంటుంది. స్వప్నమంజరిలోని గజళ్ళన్నీ ఎలక్ట్రానిక్ మాధ్యమాలలో రసజ్ఞులు మెచ్చినవే , ఎన్నో ప్రశంసలను పొందినవే ,చాలా బహుమతులను గెలుచుకున్నవే. ఏ అంశాన్ని తీసుకున్నా తనదైన శైలిలో గజళ్ళు వ్రాసి సాహిత్య ప్రియులను అలరించడం ఈ కవయిత్రికి కలంతో పెట్టిన విద్య. స్త్రీవాదాన్ని సమర్థించే చాలామంది కవయిత్రులు పురుషజాతినే నిందానింపంగా చిత్రిస్తుంటారు. కానీ అభ్యుదయ భావాలున్న ఈమె వ్రాసిన గజళ్ళలో ఆత్మాభిమానంతో, వ్యక్తిత్వంతో, క్రమశిక్షణతో, విజయంవైపు ఎలా పయనించాలో గొప్పగా చెప్పడం కనబడుతుంది. పురుషులను కించపరచకుండానే స్త్రీశక్తిని ఎంతో ఉన్నతంగా , క్షేమంతంగా చూపడంలో ఈ కవయిత్రి అందె వేసిన చేయి. తీసుకున్న కాఫియాలు , రదీఫ్ లు , చక్కని పదబంధాలు ప్రతీ గజల్ నూ ఎంతో రసాత్మకంగా మార్చాయంటే అతిశయోక్తి కాదు. కుటుంబంలోని ప్రేమానుభూతులను అలవోకగా అక్షరీకరించడం ఈమె ప్రత్యేకత.

కొన్ని గజళ్ళలో శేర్ల కొన్ని శేర్లను మాత్రమే వెచ్చుకోవడమంటే పుస్తకంలోని మిగిలినవాటిని అల్పం చేసినట్లే. పరిమితుల దృష్ట్యా అన్నిటినీ సమీక్షించడం వల్ల సాధ్యం కాకపోయినా నాకెంతో నచ్చిన కొన్ని భావాలను మీకు పరిచయించే ప్రయత్నంచేస్తాను.

"భవరా బదా నాదాన్ హై" అనే హిందీ పాట ఒకటుంది. నిజానికి తుమ్మెదకి అమాయకత్వం తప్ప మరేమీ లేదు. తప్పంతా ఆకర్షించే పూలదే అంటూ.. మొదటి గజల్లోని ఈ శేర్ చూస్తే పూలను చూసిన తుమ్మెదలైపోయాయి నా చూపులు.

"పూబాలల సుకుమారం ఎలా నీకు వచ్చింది

తుమ్మెదవై నినుమలిచే మనసెంతో అదిగా మారదు"

పూలలోని సుకుమారత్వాన్ని నింపుకున్న వదనం చూసే చూపులు తుమ్మెదై వాలిపోవడం సాధారణమే. తనువును చూసి అంతే కోమలమైన మనసుంటుందని తలచి తుమ్మెదలాంటి మనసునిస్తే చాలని కోరుకోవడం అపురూపమైన భావమే.

"అబలత్వం" అనేది స్త్రీల గురించి తెలియకుండా వాళ్ళ శక్తిసామర్థ్యాలను అంచనా వేయకుండా అనుకునే మాట. పురాణాలు, ఇతిహాసాలు తిరగేస్తే శక్తి ప్రతిరూపాలైన స్త్రీలు ఎంతోమంది కనిపిస్తారు. ఒక "సబల" వ్యక్తిత్వాన్ని (స్వప్న వ్యక్తిత్వాన్ని) ప్రతిబింబించేలా వ్రాసిన ఈ గజల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. సకలకళా రూపిణిగా నిచలనం నిలదీసే ధైర్యంతో మారే పిల్లలకు విద్యాదానం చేస్తున్న పాత్రలో తనను మనకు పరిచయం చేయించారు కవయిత్రి.

"హద్దుల గీసిన ఆజ్ఞల కంచెను దాటానెపుడో అంటూ.... మొదలు పెట్టిన గజల్ అద్భుతమైన శేర్తో.... "న్యాయం కోసం" నిలబడతానని చెప్పానెపుడో.. అంటూ శక్తిమంతంగా ముగించారు.

వేదనను ,విరహాన్ని, దుఃఖాన్ని వ్రాతలలో చూపాలంటే వాటిని అనుభవించి ఉండాలి లేకుంటే ఆ భావాలను అనుభూతించైనా ఉండాలి.అప్పుడు మాత్రమే పాఠకుడి కళ్ళు తడిసే కవిత్వం వ్రాయగలరు.

"నిను చూడని వేళలోన బ్రతుకంతటా దుర్భరమా

ప్రతిఘడియ కదలలేని రాతిరిగా మారుతోంది"

వావ్ ! చూడని సమయంలోని బాధను అనుభవించాక"విరహము కూడా సుఖమే కాదా" అని పాట వ్రాసిన కవిని నిలదీయాలనిపిస్తోంది. ఈ శేర్ చదవగానే క్షణాలు యుగాలనే భావాన్ని విరహిణినైన నన్ను ప్రతీక్షణం వేధిస్తోందని ఈ శేరులో విలక్షణంగా చెప్పారు కవయిత్రి.

"నా దాసుడనంటూనే దొంగాటలు ఆడుతావు

అలవోకగ కనులు కప్పి క్రీడించుట నీకు తెలుసు"

ఈ శేర్ చూడగానే జయదేవుని అష్టపదులలోని రాధిక విరహం ,అష్టభార్యలతోని సత్యభామ సాధింపు కనిపిస్తాయి. అన్నట్లు ఈ కవయిత్రి పతిదేవుని పేరు కూడా కృష్ణదేనం డోయ్ . నీకే దాసుడనని భ్రమలో పడేసి గోపికల వెనుక పరిగెత్తుతాడని కవయిత్రి మనసులోని మాట కూడా అనేసినట్లుగా అనిపిస్తుంది.

ఏది పడితే దానిని తీసుకొని గజల్ ఛందస్సు పాటించి వ్రాసేవి ... గజళ్ళనిపించుకోవు. సామాజిక సమస్యనైనా ప్రకృతిలోని విషయాలనైనా స్పృశించేటప్పుడు శేర్లలో గజలియత్ చూపడం ఎంతో కష్టమైన పని. ఈ గజలోని శేర్లన్నీ ఎన్నో సమస్యలను చూపించడమే కాకుండా తానే పరిష్కారమవుతానంటూ వ్రాసిన ఈ గజల్ లో గజలియత్ ని సాధించడంలో సఫలీకృతురాలైంది కవయిత్రి.

"ఎడారిలో జలధార, అక్షరమై జనవాణిని ,పల్లవించి బ్రతకాలని"...

ఇలా అన్నీ మనసుకి హత్తుకునే శేర్లే , అందరినీ జాగృతం చేసే భావాలే.

చిన్న కాఫియాలతో గజళ్ళు వ్రాయడం అంత సులువైన పని కాదు. సరైన భావాలతో వ్రాయగలిగితే చదువరి ఒకటికి పదిసార్లు చదివే గజల్ అవుతుంది. విరహానికి ప్రతిబింబంలా కనిపించే కనిపించే ఈ గజల్ లోని కాఫియాలను కూర్చిన తీరు అద్భుతం.

"నీ చెలిమికి దూరమైన నా కంటికి కునుకు లేదు

అందమైన నీ తలపులు నన్ను చేరని క్షణము లేదు"

ఎత్తుగడలోనే తెలుస్తోంది గజల్ ఎంత బాగుంటుందో ? ప్రేమకు దూరమైన కంటికి,నిదురకి బద్ధవైరం ఉంటుంది. ప్రియుడు చెంత లేకున్నా, తీయని తలపులు పలకరిస్తూనే ఉంటాయి. లేదు , కాదు ఉండదు. ఇలాంటి రదీఫ్ లు ప్రయోగించినపుడు భావం ధనాత్మకంగా ఉంటే యింత బాగుంటుందన్నమాట.

"ఎదలో మొలచిన వలపుల మూలం" అంటూ వ్రాసిన గజల్లోని భావాలు తాకిన మనసున, ఎదురు చూసే మనసును పెనవేసుకోవాలని పరుగులు తీయకుండా ఉంటుందా ? పాఠం చెబుతూ సాగేకాలం గురువని తెలుసా? అంటూ చక్కని మక్తాతో ముక్తాయింపునిచ్చారు.

వేదనకి పరాకాష్టలాంటి మరొక్క ఆణిముత్యం.... 61వ గజల్లో వేదన పెంచుతున్న భారాలను మోయలేకపోవడం , రాగాలను నేర్వలేకపోవడం, తీరాలను చేరలేకపోవడం", ఇలా ఏ శేర్లోని కాఫీయా,(అంత్యప్రాస + కాఫీయాల గజల్) అంత్యపదం చూసినా ప్రతిదీ చక్కగా అమరినట్లు కనిపిస్తుంది.

ప్రతి మగాడి విజయం వెనుకా ఒక స్త్రీ ఉన్నట్లుగా ప్రతి మహిళ విజయం వెనుక కూడా పురుషుడి ప్రోత్సాహం ఉంటుంది . శ్రీమతి స్వప్నకు... కృష్ణ గారి తోడు అలాంటిదే. తన జీవితభాగస్వామికి ఈ కావ్యాన్ని అంకితమిచ్చిన ప్రత్యేకంగా కవయిత్రిని అభినందిస్తున్నాను.

ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వానికి నిలువెత్తు రూపం శ్రీమతి స్వప్న . ఏ ప్రక్రియలో వ్రాసినా ప్రతీ భావంలో పరిపక్వత చూపుతూ నవ్యభావాల వైపు అడుగులు వేస్తున్న కవయిత్రి సాహిత్య శిఖరాలను అవలీలగా అధిరోహించగలరని మనస్ఫూర్తిగా నమ్ముతాను.మున్ముందు మరిన్ని గజళ్ళతో రసజ్ఞులను అలరిస్తారని మనసారా కోరుకుంటున్నాను.

"కృష్ణుడికి స్వప్న తీయని స్వప్నమైనా, స్వప్నకు మాత్రం కృష్ణుడు తనలోని స్వప్నమే"

రసాత్మకమైన భావాల **"స్వప్నమంజరి"**తో మన ముందుకొస్తున్న శ్రీమతి స్వప్నకృష్ణకు శుభాభినందనలతో...శుభాశీస్సులతో...

ప్రతులకు: ఇ.నెం.
8-5-231/4
లక్ష్మీ నగర్, కరీంనగర్-
505001
చరవాణి: 9440536669

-ఆర్.వి.ఎస్.ఎస్ .శ్రీనివాస్
-9425012468

ఒక చిన్నమాట

కథ

రైలెక్కినప్పటి నించీ సుదర్శన్ ఆలోచనలు ఎటో వెళ్లిపోయాయి.

ఊళ్ళో అమ్మకానికి పెట్టిన ఇంటికి మంచి బేరం వచ్చింది. అందుకే ఆఫీసుకి నాలుగు రోజులు సెలవు పెట్టి ఊరికి బయల్దేరాడు తప్పనిసరిగా.

అంతేగానీ లేకపోతే అసలు సొంత ఊరెళ్ళడం అంతగా ఇష్టం ఉండదు. ఏవుందక్కడ మన్నూ మశానం అంటూ ఉంటాడు.

అదే మహా విచిత్రంగా అనిపిస్తుంది వాళ్ల నాన్న చలపతికి.

ఐను మరి పట్నంలో ఉద్యోగం వెలగబెడుతున్నంత మాత్రాన పుట్టి పెరిగిన ఊరు సొంత ఊరు అమ్మా నాన్నలకోసం రావడానిక్కూడా చేదు తిన్నట్టుగా పెడతాడు మొహం తన కొడుకు.

డిగ్రీకి పొరుగూరు కూడా పనికిరాదన్నాడు. మావయ్యా వాళ్ళున్న ఊళ్ళోనే ఆ పట్నంలోనే చదువు తానని మొండికేసి తను అనుకున్నది సాధించాడు.

ముంబైలో ఉద్యోగంలో చేరినప్పటినుంచీ మరీనూ. కోతికి కొబ్బరి కాయ దొరికినట్టుగా ఉంది.

సుదర్శన్ స్నేహితుడు ఈశ్వర్రావుకి పెద్ద పెద్ద పట్నాల్లో ఉద్యోగం చేయడం, అక్కడ ఉండడం ఇష్టం లేదు. విపరీతంగా పెరిగిపోయిన ట్రాఫిక్ తలనొప్పి భరించడం కష్టమైపోతోందని ఒక కారణమైతే, ముఖ్యమైన కారణం ఇంకొకటి ఉంది. ఆదరణకి దూరంగా ఈ ఊరొదిలి వేరే ఎక్కడికో వెళ్ళి ఉపాధ్యాయ వృత్తిలో చేరాలన్న కోరిక లేదు.

ఈ ఊళ్ళోనే ఉండి ఉద్యోగం చేసుకుంటూ వారానికోసారి ఆదరణ ఆశ్రమానికి వెళ్ళి పిల్లలకి చదువు నేర్పడం, మంచి విషయాలు బోధించడం, చేతనైన సేవ చేయ్యడం తన బాధ్యత, తన ధర్మం అన్న మంచి మనసుతో ఎక్కువ జీతంతో వేరే ఊళ్ళో అవకాశాలు వచ్చినా వెళ్ళలేదు.

మనిషికి ధనం ఒక్కటే ముఖ్యం కాదు మానవత్వపు విలువలు పాటించడం కూడా ముఖ్యం అనుకునే వాళ్ళల్లో ఈశ్వర్రావు ఒకడు.

అందుకే మరీ పెద్ద పెద్ద పట్నాల్లో ఉద్యోగ అవకాశాలు వద్దనుకుని విజయవాడలో మంచి కాలేజ్లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిపోయాడు.

ఊళ్ళో దిగంగానే చకచకా పనులు కానిచ్చేశాడు సుదర్శన్. తను చేయ దల్చుకున్నవన్నీ ముందుగానే ముంబైనించి ఫోన్లమీదా, ఇంటర్నెట్ ద్వారానూ చేసేసి ఉండడం వల్ల నిమిషాల్లో అయినట్టు అయిపోయాయి పనులన్నీ.

ఎక్కడికక్కడ ఏజంట్లు ఉన్న ఈ రోజుల్లో అందులోనూ పది రూపాయిలు ఖర్చుపెట్టే చోటు ఇరవైరూపాయిలు ఖర్చుపెట్టే చోటు ఇరవైరూపాయిలు ఖర్చు చెయ్యడానికి వెనకాడని వాళ్ళకి నిమిషాల్లోనే అయిపోతాయి మరి పన్లన్నీ.

ముందు అమ్మా నాన్నలని తీసికెళ్ళి ఊరు చివర ఎక్కడో ఉన్న ప్రశాంత నిలయం పేరుగల వృద్ధాశ్రమంలో చేర్చి ఆ తర్వాత కొనుక్కున్న వాళ్ళకి ఇల్లు అప్పగించేశాడు సుదర్శన్.

'అమ్మయ్య!" అనుకుంటూ తన బాధ్యత తీరిపోయిందని సంతోషిస్తూ తిరిగి ముంబై వెళ్ళిపోయాడు.

ఆశ్రమానికి కట్టవలసిన డబ్బు ప్రతినెలా ఖచ్చితంగా వాళ్ళకి పంపిస్తాడు.

అమ్మానాన్నలతో వారానికి ఒకసారి ఫోన్లో మాట్లాడటం చేసేవాడు మొదట్లో. రాను రాను అది కొంచెం తగ్గింది. ఆశ్రమంలో వాళ్ళు అన్నీ బాగానే చూసుకుంటున్నారు హాయిగానే ఉన్నారు వాళ్ళక్కడ అనే ధీమా. అస్తమానం వారానికి ఒకసారి మాట్లాడటానికి ఏం ఉంటాయి కబుర్లు అనే నిర్లక్ష్యం.

జీతం దండిగా వస్తోంది. స్నేహితులెక్కువైపోయారు. అలవాట్లు కూడా కాస్త అటూ ఇటూగా మొదలయ్యాయి. ఉన్నప్పుడే హాయిగా అనుభవించాలన్న ధోరణి రేపన్నది లేదేమో అన్నట్టుగా.

ప్రేమలో పడటం, రిజిష్టర్ పెళ్ళి చేసుకోవటం కూడా జరిగిపోయింది. వేరే భాష అమ్మాయి.

పోన్లే వాడికి నచ్చిన పిల్లని చేసుకున్నాడు. వాడు సుఖంగా ఉండడం కంటే పనికి మాత్రం కావల్సి నదేముంది అనుకుని మనసులోనే కొడుకుని కోడల్ని దీవించి తృప్తి పడ్డారు తల్లీ తండ్రి.

ఈ రోజుల్లో ఎక్కడికక్కడ సర్దుకుపోకపోతే ఈ మాత్రం కూడా జీవితాలు సాగవు అన్నది నిజం.

అసలు పెళ్ళే చేసుకోనని చాలా రోజులు మొండిపట్టు పట్టి కూర్చున్న వాడు ఏ కళనున్నాడో గానీ చేసుకున్నాడు అంతే చాలు. ఒక తోడంటూ ఏర్పర్చుకున్నాడు అని సంతోషించడంలో ఆశ్చర్యం ఏముంది!

ఆ రోజు ఎయిర్ పోర్టులో తన ఆఫీసుకి సంబంధించిన అతిథికి వీడ్కోలు చెప్పి వెనక్కి తిరిగేసరికి తర్వాతి ఫ్లయిట్ కోసం లోపలికి వస్తున్న ఈశ్వర్రావు కనిపించాడు సుదర్శన్కి.

ఇద్దరూ ఒకేసారి ఒకరినొకరు చూశారు.

అడుగులు ఇద్దరివీ ఆగాయి పలకరింపులు చిరునవ్వులు.

కొంచెం పక్కగా వచ్చి నిలబడ్డారు ఇద్దరూ.

తను ఎయిర్ పోర్టుకి వచ్చిన కారణం చెప్పాడు సుదర్శన్.

"అలాగా! నేనేమో మా 'ఆదరణ' అనాధాశ్రమంలో పని చేస్తున్న రాఘవరావు గారికి తోడుగా వచ్చాను. ఆయన చేసే సేవలు అమోఘం. అందుకే యు.ఎస్లోని ఒక తెలుగు సంస్థ వారు ఆయన్ని సాదరంగా ఆహ్వానించారు సన్మానం చెయ్యడానికి. రానూ పోనూ టిక్కెట్టు పంపించారు. తెల్లవారుఝామున ఆయన విమానం వెళ్ళాక నేను బయట హోటల్కి వెళ్ళి ఇదుగో ఇప్పుడే వస్తున్నాను. హైదరాబాద్లో దిగి అక్కడినించి బస్సులో వెళ్ళిపోతాను" అంటూ తన సంగతీ సమాచారం వివరంగా చెప్పాడు ఈశ్వర్రావు.

"అదేమిటి హైదరాబాద్ నించే బయల్దేరే ఎయిర్ లైన్స్ కాదా ఆయన వెళ్ళినది" అడగకుండా ఉండలేకపోయాడు సుదర్శన్.

రాఘవరావుగారికి ముఖ్యమైన పని ఒకటుంది ఈ ఊళ్ళో యు.ఎస్. వెళ్ళే ముందు అది చూసుకుని వెళ్ళాలని ఇక్కడినించి టిక్కెట్ బుక్ చేయమన్నారు వాళ్ళని. మొన్న వచ్చాం మేమిక్కడికి."

'అలాగా!' అన్నట్టుగా తల ఊపాడు సుదర్శన్.

ఆ వెంటనే స్నేహితుడి చెయ్యి పుచ్చుకుని నవ్వుతూ "నీకు ఒకటి చెప్పాలి నేను" అన్నాడు ఈశ్వర్రావు.

ఏమిటన్నట్టుగా అతని మొహంలోకి చూస్తూ చెప్పమన్నాడు.

"కన్న తల్లితండ్రులెవరో తెలియని అనాధగా 'ఆదరణ' అనే అనాధాశ్రమంలో పెరిగిన నేను సంతానం లేక సంపాదన కూడా లేక అనాధల్లా బతుకుతున్న ఒక వృద్ధదంపతులని చేరదీశాను. నేను అనాధని కాను. నాకిప్పుడు తల్లీ తండ్రి ఉన్నారు. ఆ దంపతులు సంతతి లేనివాళ్ళు కాదు. నేనున్నాను వారి కొడుకుని."

తల దించుకున్నాడు సుదర్శన్. అతని భుజమ్మీద చెయ్యి వేశాడు ఈశ్వర్రావు.

"నువ్వు మరీ అంతగా బాధపడకు సుదర్శన్. మీ అమ్మా నాన్నలని నీ దగ్గిర ముంబై లాంటి చోట పెట్టుకోడానికి వీలు పడకపోవడం నీ కారణాలు నీకు ఉండచ్చు. పైగా అక్కడ ఉండడానికి ఆ భాష అక్కడి మనుషులు అన్నీ కొత్తగా ఉండి ఇబ్బంది పడుతూ ఈ వయసులో మీ అమ్మా నాన్న అంత పెద్ద సిటీలో ఉండడానికి ఇష్టపడకపో వచ్చు. వాళ్ళ కారణాలు వాళ్ళకీ ఉండచ్చు. కానీ ఆశ్రమానికి నెలనెలా డబ్బు పంపించడంతో నీ బాధ్యత అయిపోతుందని అనుకుంటున్నావు చూడు అది మాత్రం పొరపాటు. అప్పుడప్పుడు తప్పనిసరిగా నీ భార్యని తీసుకుని వచ్చి అమ్మానాన్నగార్లతో నాలుగు రోజులు గడపడం ఊళ్ళో ఉన్న బంధుమిత్రుల ఇళ్ళకి ఒకసారీ, ఏ గుడికో గోపురానికో ఒకసారీ కాస్త మార్పుగా వాళ్ళని తీసుకుని వెళ్ళడం చేస్తుంటే వాళ్ళకి చెప్పలేనంత ఆనందంగా ఉంటుంది. మీరు మళ్ళీ వచ్చే రోజువరకూ ఎదురుచూస్తూ ఊపిరి పోసుకుంటారు వాళు. ఇలా చెప్పానని ఏమీ అనుకోవద్దు ఇవన్నీ నీకూ తెలుసనుకో."

ఆత్మీయంగా చూస్తూ చిరునవ్వు నవ్వాడు ఈశ్వర్రావు. చటుక్కున స్నేహితుడి చేతులు రెండూ పుచ్చుకుని కళ్ళకద్దుకున్నాడు సుదర్శన్.



-తమిరిశ జానకి
9441187182

మందారం సాహిత్య సమాఖ్య
నిజామాబాద్

కథల పోటీ

కీ॥శే॥దారం శ్రీధర్ రావు స్మారక జాతీయ స్థాయి కథల పోటీ 2023

సాహిత్య, సామాజిక కార్యక్రమాల్లో భాగంగా 2023లో నిర్వహిస్తున్న(కేవలం తెలుగు భాషలోమాత్రమే)కథలను ఆహ్వానిస్తున్నాం.

నియమ నిబంధనలు

1.కథలు తెలుగు సంస్కృతికి సంబంధమైనవై ఉంటు నైతిక విలువలతో బాటు సమాజానికి సందేశమిచ్చేవై ఉండాలి.
2.కథ నిడివి చేతి రాతలో ఏ4 సైజు పేపర్లలో 5 పుటలు,అదే డి.టి.పి అయితే ఏ4 సైజు పేపర్లలో 4 పుటలు(పేజీకి ఒక వైపు మాత్రమే) రాయాలి.
3. హామీ పత్రం తప్పని సరి. తాను రాసిన కథ తన స్వీయ రచనలు అని, మరే భాష నుండి తర్జుమా గాని,సేకరణ గాని చేయలేదని, ఈ కథ ఇంతవరకు ఏ పత్రికలో గాని,మరే ఇతర ప్రింట్ మీడియాలో గాని, రాలేదని, తెలుపుతూ ప్రస్తుతం మొదటి సారి మాత్రమే పంపుతున్నానని, ఒక ప్రత్యేక కాగితంపై రాసి సంతకం చేయవలయును.
4.కథ రాసిన ప్రతులపై శీర్షిక పేరు తప్ప మరింకేమీ రాయకూడదు.
5.న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన మూడు(3) కథల్లో
మొదటి బహుమతికి 4 వేల రూపాయలు,
రెండో బహుమతికి మూడు3 వేల రూపాయలు,
మూడో బహుమతికి 2 వేల రూపాయల చొప్పున,
అలాగే 5 గురికి ప్రోత్సాహక బహుమతులు:
ఒక్కొక్కరికి 5వందల రూపాయల చొప్పున బహుకరించి, సన్మానించబడును.అలాగే పోటీకి ఎంట్రీ పంపిన రచయిత లందరూ సన్మానాన్ని అందుకుంటారు.
6.కథలు కేవలం తపాళ(పోస్టు)ద్వారా లేదా స్వయంగా మాత్రమే స్వీకరించ బడును.
7.కథలు చేర వలసిన ఆఖరు **తేది:10.10.2023.**
ఆ తర్వాత వచ్చే వాటిని పరిశీలించబడవు.

కథలు పంప వలసిన చిరునామా:
కన్వీనర్:**దారం గంగాధర్,** ప్రశాంత నిలయం, 5.11.12,
ఎల్లమ్మ గుట్ట వీధి, సోనీ ఫంక్షన్ హాల్ రోడ్డు,
నిజామాబాదు -503001.తెలంగాణ రాష్ట్రం.
సెల్:98483 84777,98484 84777,984 86777.

పుస్తక సమీక్ష

నవ్యత, నాణ్యత ఈ కథల ప్రత్యేకత

'కథ' అన్నది రచయిత్రి ఒక అనిర్వచనీయ భావోద్వేగానికి గురియైతే పెల్లుబికిన ఆలోచనా తరంగాలు. ఆకల్పనలో రచయిత్ర/త్రి తనలోనే లోకమంతా చూడగలగలటం. ఒక్కోసారి అవి ఎంత సహజంగా ఉంటాయంటే- డా॥ ముక్తేవి భారతి ఈ కథా సంపుటికి వ్రాసిన ముందుమాటలో చెప్పినట్లు **'అవన్నీ మన కథలే అనిపిస్తుంది'** ఎందుకంటే కథలు ఎక్కడ్నుంచో పుట్టవు. మన మధ్య నుంచే పుడతాయి. **'మన జీవితాలే'** అనిపిస్తాయి.

కవితా. కథా, దురీణ శ్రీమతి కళా గోపాల్ (అసలు పేరు శ్రీమతి సి. హెచ్. గోపికళ) పుట్టింటి, ఒకనాటి కరీంనగర్ జిల్లా, మెట్టింటి నిజామాబాద్ జిల్లాల ప్రతినిధి. తన చుట్టూ అల్లిన మానవ సంబంధాల కలబోతే ఈ **"కొత్త ఊపిరి"** కథా సంపుటి అంటారు. గతం కాళ్ళక్రింద చిక్కుకుపోయిన చిక్కుదారాన్ని నెమ్మదిగా చిక్కుతీసి సరిచేసినట్లు- వర్తమాన పరిస్థితుల్ని వడబోసి అందించానంటున్నారు. తనకు అర్థమైనదంతా తన అనుభవం తాలూకు ప్రతి ఫలనమే అంటున్నారు.

సంపుటిలోని 27 కథల్ని చదువుతూంటే రచయిత్రి పైన చెప్పినంతా అక్షరాలా నిజమేననిపించుతుంది. ఉదామరణగా మొదటి కథ **"పలుకవే**

తెలుగు బాల" తీసుకుందాం. రాఘవయ్య సావిత్రమ్మల కొడుకు సారధి. అమెరికాలో స్థిరపడ్డాడు. కోడలు కీర్తి. మనవరాలు రెండేళ్ళ ద్యుతి. కొడుకు పిలుపుతో రాఘవయ్య సావిత్రమ్మలు అమెరికా చేరుతారు. సారధి, కీర్తి, ఇద్దరూ ఉద్యోగస్తులే. వీకెండ్స్ తప్ప కొడుకూ, కోడలుకు సమయం ఉండదు. రాఘవయ్య పావిత్రిలు మనవరాలికి చక్కగా తెలుగు పదాలు పద్యాలు, మాటలు చెబుతుంటారు. ఇది గమనించిన కీర్తి ఒంటి కాలునలేస్తుంది. తన కూతురు భవిష్యత్తు ఆగమాగం అయిందని మొదట బాధపడ్డా, మాతృభాష గొప్పతనాన్ని అర్థం చేసుకున్నదై అత్తామామలను ప్రశంసిస్తుంది.

మాతృ సంస్కృతి, పాశ్చాత్య సంస్కృతి, ఈ రెంటిలో దేని గొప్పతనం దానిదేనని గ్రహిస్తుంది. కథ సుఖాంతం అవుతుంది.

లక్షల సంఖ్యలో ఏటా అమెరికా తరలిపోతున్న వారిలో తెలుగు వారు కూడా ఉన్నారు. వారు తమ మాతృభాషను మృతభాష చేయవద్దు అని వారసత్వ సంపద ఎనాటికైనా గొప్పదేనని నిర్ణయించి కీర్తి కళ్ళు తెరిపిస్తారు రాఘవయ్య దంపతులు.

మరో కథ **"కొత్త ఊపిరి"**లో నీలిమ టీనేజీ యువతి. ఈ మధ్య చోటు చేసుకుంటున్న అమానవీయ, విపరీత పోకడలకు బలియై కులాంతర, మతాంతర వివాహం చేసుకుని కూతురిని కంటుంది. భర్త ప్రభు దుర్వ్యసనాల పుట్ట, అజాగ్రత్తవల్ల మరణిస్తాడు. బ్రతికి ఉన్నంత సేపూ నీలిమను హింసిస్తుంటాడు.

భర్త మరణంతో నీలిమ, తన కూతురు రాజీతో తల్లి హైందవికి దగ్గరవుతుంది. **"సంక్షోభ సమయంలో యువతకు దిశా నిర్ధేశం చేసేది వాళ్ళ తలిదండ్రులే"** అన్న సందేశం ఇస్తూ రచయిత్రి నీలిమ జీవితాన్ని చక్కదిద్దేది తల్లి హైందవేనన్న సూచనతో కథ ముగుస్తుంది. అభ్యుదయ భావాలతో అటు కూతురు ఇటు మనవరాలి భవిష్యత్తుకు కొత్త ఊపిరిలూదుతున్న హైందవిని ఉన్నతంగా చిత్రిస్తూ కథ ముగిస్తుంది.

జీవితం అనంతం. ఏ కొద్ది కుదుపుకో అతలాకుతలం అయిపోగూడదు. అన్న ఆశావహ సందేశం ఇస్తుంది ఈ కథ.

కథలన్నింటా గొప్ప వర్ణన. ఒక్కో చోట సన్నివేశాలకు సహజత్వం చేకూరేలా తెలంగాణ యాస, ఊర్దూ పదాలుతో నాలుగు కాలాలపాటు నిలిచిపోయే కథలు వ్రాసారు కళా గోపాల్గారు. బిచ్చగాడు (జీనా యహా) చాకలి అంకవ్వ (బాంచెన్) గుడిలో అడుక్కునే 'లచ్చుమమ్మ' వీరందరూ సజీవంగా కథ చదువుతున్నంత సేపు మనలో కదలాడటం రచయిత్రి గొప్పకల్పన. కథాంత వాక్యాలు (ఉదా॥ అద్దె ఇల్లు కొత్త ఊపిరి. అనామిక కథలు) కథ ముగించినా మనసులో మరి కాసేపు కదలాడి ఉద్విగ్నుల్ని చేస్తాయి.

ప్రతులకు:బి. కళాగోపాల్
ఇ.నెం. 3-3-387/సి
గాయత్రీనగర్
నిజామాబాద్-503 001
సెల్: 9441631029

- కూర చిదంబరం
సెల్:8639338675

ఆహ్వానం

'అమ్మయాది' పెండెం ఫౌండేషన్

(సాహిత్య, సామాజిక, విద్య, కళా సేవాసంస్థ)

12వ వార్షికోత్సవం

ప్రముఖ సాహితీవేత్త, అగ్రేసర వక్త
తెలంగాణ రచయితల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు
డా॥ నాళేశ్వరం శంకరం గారికి
' **అమ్మయాది** ' జీవన సాఫల్య పురస్కారం
మరియు
కవులకు, ఉపాధ్యాయులకు
పురస్కార ప్రదానం

వేదిక: **రైతు వేదిక ప్రాంగణం, బ్రాహ్మణపల్లి**
మం॥ గుండాల, జి॥ యాదాద్రి భువనగిరి
తేది: 24-09-2023 (ఆదివారం), ఉదయం 10.30 గం॥లకు

ఆహ్వానించువారు
పెండెం సత్యనారాయణ - లక్ష్మి దంపతులు
వ్యవస్థాపకులు, ' **అమ్మయాది** ' పెండెం ఫౌండేషన్
బ్రాహ్మణపల్లి, మం॥ గుండాల
సెల్: 8247312054, 9704419008
మరియు
పెండెం రామచందర్, పెండెం పరంధాములు
పెండెం సుధర్మ, మశ్చేందర్ - స్వరూప

ఈ కార్యక్రమంలో...

సభాధ్యక్షులు	: శ్రీ పెండెం సత్యనారాయణ గారు అధ్యక్షులు, అమ్మయాది పెండెం ఫౌండేషన్
ముఖ్య అతిథి	: డా॥ నందిని సిధారెడ్డి గారు ప్రముఖ సాహితీవేత్త తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు
గౌరవ అతిథి	: డా॥ అందెశ్రీ గారు లోకకవి ప్రముఖ సాహితీవేత్త
ఆత్మీయ అతిథులు	: శ్రీ ఎం.డి. ఖలీల్ గారు జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, యాదాద్రి భువనగిరి శ్రీమతి బందారు సంధ్యా శ్రీనివాస్ గారు సర్పంచ్, బ్రాహ్మణపల్లి శ్రీమతి పాయిలి కవితా శ్రీనివాస్ గారు ఎం.పి.టి.సి. సభ్యులు, బ్రాహ్మణపల్లి - సుద్దాల
కార్యక్రమ సమన్వయం	: డా॥ పోరెడ్డి రంగయ్య గారు అధ్యక్షులు, తేజ సాహిత్య సేవా సంస్థ

పురస్కార గ్రహీతలు

జీవన సాఫల్య పురస్కార స్వీకర్త
డా॥ నాళేశ్వరం శంకరం

పాఠశాల నిర్వహణ - విద్యారంగం పురస్కార స్వీకర్త
శ్రీ బండిరాజుల శంకర్ గారు
వ్యవహర్త & ప్రధానాచార్య
శ్రీరామకృష్ణ విద్యాలయం, ఆలేరు

సాహిత్య పురస్కార స్వీకర్త
శ్రీ పెసరు లింగారెడ్డి గారు
కవి, రచయిత, వీరారెడ్డిపల్లి, తుర్కపల్లి మండలం

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార స్వీకర్త
శ్రీమతి పాశికంటి వెంకటరమణ గారు
ఉపాధ్యాయురాలు, చేర్యాల, సిద్దిపేట జిల్లా

సాహిత్య, సామాజిక సేవా పురస్కార స్వీకర్త
శ్రీ తౌర్ర ఉప్పలయ్య గారు
ఉపాధ్యాయులు, ఆత్మకూరు (యం)

జీవన సాఫల్య పురస్కార స్వీకర్త - 2022

శ్రీరామోజు హరగోపాల్ గారు

డా॥ సుద్దాల అశోక్ తేజ గారు
2014

డా॥ కూరెళ్ళ విఠలాచార్య గారు
2015

డా॥ తిరునగరి గారు
2016

డా॥ లింగంపల్లి రామచంద్ర గారు
2017

ఆచార్య మసన చెన్నప్ప గారు
2018

శ్రీ బైస దేవదాసు గారు
2019

అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక వికారాబాద్ వారం వారం నిర్వహిస్తున్న వాట్సప్ కవిసమ్మేళనంలో భాగంగా ఈ వారం...'వందే విఘ్న వినాయకం!' శీర్షిక కోసం వచ్చిన కవితల్లో మేలైనవి కొన్ని... -దోరవేటి, అనంత వ్యవస్థాపకులు

ఆది గణేశుడు

ఏనుగురూపంలో కన్పించే దేవుడు
ఆటంకాలు తొలగించే విఘ్నేశ్వరుడు
కళలకు,శాస్త్రలకు,బుద్ధికి,జ్ఞానానికి ఆరాధ్యుడు
ప్రథమ పూజలందుకునే గణపతి దేవుడు
సకలలోకాల్లో పూజలందుకుంటాడు
శుభకార్యాలకు శివ స్వరూపుడు
పార్వతిపరమేశ్వరుల కుమారుడు
సిద్ధివినాయకుడు
శిరచ్ఛేదన మొందినా
స్థిర గజాననుడిగా కొలువైనవాడు గణేశుడు
తల్లిదండ్రులను భక్తితో కొలిచేవాడు
ఎలుకవాహనుడు సిద్ధివినాయకుడు
భాద్రపదశుద్ధ చవితిరోజు కొలువైనాడు
నవరాత్రి పూజలందుకునే బొజ్జగణపతి
విఘ్నాలను తొలగించే ఆది దేవుడు
విద్యాబుద్ధులనందించే అధిపతి
సకలలోకాల రక్షకుడు,
వక్రతుండ మహాకాయా
ఏకదంతా నీరాజనమయ్యా
గణపతిదేవా
ఘనమైన నీరాజనమయ్యా!!!

-పసుల లాలయ్య
అనంతపురం, బొమ్రాస్ పేట

జై జై జై గణేశా

శ్రీ గణేశ! వందనం
పార్వతిసుత వందనం
విఘ్నరాయ వినాయక
వక్రతుండ వందనం!.

జై! జై! జై! గణేశా
జయములివ్వు గణేశా
మా ప్రార్థన మన్నించి
మముగావుము గణేశా!.

దేవలోక మందున
మనుజలోకమందున
తొలిపూజ మీకందురు
సకలలోక మందున!

విద్య, బుద్ధు లందున
వినయగుణ లందున
విజేయుడై వెలిసినావు
విజయచరిత లందున!.

కష్టనష్టములు బాపగ
కార్యాలను నడిపించగ
నీవె దిక్కు ఓ దేవా
కడకు జయం జేకూర్చగ!

-వడిచర్ల సత్యం
7989511543

ఆకాంక్ష

శ్రీ విఘ్నేశ్వర పార్వతీ తనయ నిన్ సేవింతు నెల్లప్పు డే
యే విఘ్నంబులు నాదు కార్యముల కే యేవేళ కల్పించకన్
కావంగన్ తమరే కదా సతతమున్ కారుణ్య సంధాయకా
గావింతున్ మునుముందు నీదు వ్రతమున్ కాంక్షించి రాపోలునై !

-రాపోలు వెంకటేశం
వికారాబాద్

సన్నుతింతు

ఏకదంత నిన్ను నేమారక గొలుతు
వక్రతుండ మాకు వరములొసగు
గణములకధిపతివి కరిరాజముఖుడవు
సన్నుతింతు నయ్య సంతసాన

-పి. చంద్రశేఖర్, చేవెళ్ల

విజయోస్తు !!!

విజయోస్తు నొసగుము విద్యార్థి యత్నాలు
పరమార్థ విజయాలు విరియునట్లు
విజయాల నొసగుము విశ్వశాంతుల దీప్తి
కరినాత్మ చిత్తాల క్రాంతులీన
విజయాస్తు నొసగుము నిజకాంక్ష సాఫల్య
నాయకత్వపు దీక్ష నాటుకొనగ
విజయోస్తు నొసగుము ప్రజల నుత్తేజపు
జాతీయ యువజన శక్తివెలయ.

కల్మషాలు లేని గణమైన పాలన
భారతీయమైన భాగ్యదర్శి
వందనాలు చేయు సింధూర తిలకాల
ధర్మరతుల నీడ సర్వమలర!

-ఆకుల మల్లికార్జున్

శ్రీ వినాయకా...!!

భాద్రపదా మాసమున వత్తువులే వినాయకా!
శుద్ధ చవితి దినమందున పర్వములే వినాయకా!!

ఏకదంత లంబోదర విఘ్నరాయ విఘ్నేశా!
నవరాత్రుల యందు రోజు మిపూజలే వినాయకా!!

శివపార్వతి ముద్దు తనయ ప్రమథగణపు అధిపతివయ!
ఊరూరా వాడవాడ మిభజనలే వినాయకా!!

సర్వేశా లోక పూజ్య సర్వకార్య జయమునొసగు!
మాపాలిటి ఇలవేల్పువు మీరేలే వినాయకా!!

భక్తితోడ చారి పిలిచె అభయమొసగ రావయ్యా!
శక్తిమీర మిమ్మెప్పుడు కొలుతుములే వినాయకా!!

-మణికర్ణిక,
వి. ఎన్. చారి
వికారాబాద్

వందే వినాయకమ్:-

కం: పరమేశ్వరి పరమేశుల
మురిపాల వరాల పుత్ర ! ముద్దుగణపతీ!
సురనుత వందిత మ్రొక్కెద
కరిముఖ విఘ్నాలు బాపు కరుణా సింధూ!
కం: పూజలు జేతురు ముందుగ
జాజులు మారేడు గరిక జమ్మియు తులసిన్
జే జేలని విఘ్నపతిని
భూజనులందరు గొలుతురు పుణ్యప్రీతిన్
కం: శ్రీ గణనాయక వేడెద
రాగల కష్టాలు బాపు రయముగ నిపుడున్!
రోగములను తొలగించుచు
భోగములనొసంగు మయ్య బొజ్జగణపతీ!
కం:లోకములో నీపూజలు
ప్రాకటముగ ముందుజేయ ఫలవంతమ్మొ!
లోకేశ్వరి ప్రియనందన
శ్రీ కర కరుణాల వాల శ్రీ గణనాథా!
కం:నవరాత్రులు కదు భక్తిని
భువిలో జనులంత నీకు పూజలు జేసీ,
చివరకు నాడుచు పాడుచు
సవినయముగ వేతురయ్య సరసులలోనన్!

-మహ్మద్ షరీఫ్

మేలొనరించు !

చల్లని స్వామివి నీవని
మల్లెలు, మొల్లలను దెచ్చి మరి పూజించన్
పల్లియ లోగిళ్ళు పిలిచె
మెల్లగ రావయ్య సుముఖ మేలొనరించన్!

-మల్లునెల్లి లాల్ రెడ్డి

జై వినాయక !

పార్వతి తనయా విఘ్ననాయక
పత్రపూజిత!సిద్ధి వినాయక
భాద్రపద మాసమున..
ప్రథమ పూజలందుకో దేవా...
విజయాలకు అధిపతి
సకల కార్య ఆదిస్తుతి.
నీవే మాకు మహా ప్రీతి..
ఓం ఉద్దండ గణపతి- మీరే మా జ్యోతి
పసుపు ముద్దగా బంకమన్నుగా
పూజలందుకొను ప్రణవ రూపుడా...
గల్లి గల్లి నా నీ ప్రతిమలు
మది నిండుగా నీకు ప్రణతులు..
ఉండ్రాళ్ళు కుడుములు బొజ్జనిండుగా
విఘ్నాలను తొలిగించి
విద్య ఆరోగ్యైశ్వర్యాలను ప్రసాదించు
అనింద్య సారథి...

-అనురాధ సురేష్

నిజమే నీవు దేవుడవే...

ఏ పురాణేతిహాసాల్లో లేని
తంతుకు మేము వారసులం...
నీ పేరు చెప్పుకుని చందాలు.
వీధికో విగ్రహం.
పాడెని పవ్వళింప జేసిన
నిన్నటి స్థలంలోనే
ఈ రోజు నీకు పందళం...
వాహన చోదకుల అష్టకష్టాలు
పడితే ఏం?...
ఏడాదికోసారి కదా..!
భజనల పేరుతో, మాయదారి
మైసమ్మ డి.జేలు. మారుమ్రోగి
చెవులకు తూట్లు పొడిచే సంగీతం.
అర్ధ రాత్రి దాకా వినోదకేళీ.
మిన్నంటే కేకల స్వైర విహారం.
అమ్మాయిల హంస నడకలకు
నీదే వేదిక, వెకిలి చేష్టల వేడుక.
ఇక చివరి రోజు పరాకాష్ట..
"మధ్యే మధ్యే పానీయం.."
తైతక్కలు, ధూమ్ ధాంలు
జబర్దస్తులు...
అయ్యా గణపయ్యా, ఆగం
గాకుండా ఆగ్రహం లేకుండా
ఇంకా నీవు మమ్మల్ని భరిస్తున్నావంటే...
కొందరి అన్నదానం మహిమ.
ఇంకొందరి నిఖార్సైన
నిశ్శబ్దపు భజన.

-జోషీ శ్రీనివాస రావు
అత్తాపూర్, భాగ్యనగరి.
9396988055

వందే విఘ్న వినాయకమ్

సీసము
మొదటి పూజగొనుచు మొక్కులు దీర్చుచున్
వెలుగు వెలుగువాడు విఘ్నరాజు !
ఏనుగుతొండము నెలుకవాహనముతో
వేంచేయుచిన్నగా విఘ్నహారి !
సుందరరూపుడై శూర్పకర్ణునిగాను
పాపముల హరించు పద్మపాణి!
గణములకధిపతై గణపతిదేవుడై
బొజ్జతోనడయాడు గుజ్జువేల్పు !.

తే.గీ
వనుచు పిన్నలుపెద్దలు మనసుపెట్టి
తొమ్మిది దినముల్ పూజల నమ్మి కొలిచి !
తుదకు గంగయొడినిజేర్చి ముదముగాను
వీడుకోలు పలికెదరు వేడ్కగాను !.

సీసము
జ్ఞానసంపదగల్గి జ్ఞానమున్ బంచుచున్
విజ్ఞానియైవెల్గు వేదవేద్య !
భారతమును వ్రాసి భవితవ్యమును జూపి
రచయిత వైనట్టి రత్నగర్భ !
తల్లిదండ్రులయెడ తరగని భక్తిని
చాటిచెప్పినయట్టి మేటితనయ !
సిద్ధిబుద్ధిల గూడి సిరులను బంచుచున్ !
బొద్దుగా కనిపించు మోదక ప్రియ !

తే.గీ
చవితి పండుగరోజని స్వామి గాను !
ఊరు వాడలన్నిటిలోన తీరు గాను !
నిలిచి పూజలన్ గొనుచున్న యెలుక రౌత !
చేతులెత్తి చేసెద మీకు జోతలయ్య !

-కొనింటి రమేశ్, అంగడి చిట్టంపల్లి

గ...ణ...పతి

మొదటి పూజ వినాయకునికే చేస్తిమి
రోజూ మాట్లాడుకునే భాషలో కాదు
ఈ పదకొండు రోజులు
వినాయకునితో మాట్లాడే భాష
సర్వేజనాః సుఖినో భవంతుగా మారాలంటూ
నిష్ప్రతిఫలతో మా వీధిలో ఒక్కొక్కరు
నోటి నిండా గణనాథుని పాటలైనారు!

గ.. అంటే జ్ఞానార్థ వాచకం
ణ.. అంటే నిర్వాణ వాచకం
పతి.. అంటే ఈశుడు
మొత్తంగా పరబ్రహ్మ అవతారమంటూ
మా నాయినమ్మ చెప్పిన చిన్న కథ
పెద్ద వినాయకుని చూడాగానే యాదికొచ్చె!

కల్లాపి సల్లి ముగ్గులేసిన రోజు
ఒక కొత్త పండగైతది
తెల్లపాల నురుగులతో కొమ్మ రెమ్మలపై
గరకపోస కొసల్లపై
ముత్యాల బొజ్జ గణపయ్య
కండ్లకు సరిపోదు!.

తలంటు కొబ్బరినీళ్ళ తానం చేశాక
ఉండ్రాళ్ళ పాశం
మా గణపయ్యకే ఇష్టమంటాను

పిల్లలు,పెద్దలు చెప్పులిడిసి
గణనాథుని దగ్గర బింగిల్లు తియ్యడమే
పండగకు గుండెసప్పుడైతుంది!.

వినాయకుని పండగంటే
ఇల్లు,వీధీ,ఊరు,వాడ,పట్నమంతా
సంబరమైతది!

-చిగురాల్ పల్లి ప్రసాద్
అనంత కార్యదర్శి (పరిగి)

వందే మహేశాత్మజం!

శార్దూలం॥
వందే విఘ్నవినాయకం కరిముఖం వందే కవీనాంకవిం
వందే చామర కర్ణ లంబ జఠరం వందే కుమారాగ్రజం
వందే దేవ గణాధిపా సురనుతం వందే భవానీసుతం
వందే వామనరూప శాంతవదనం
వందే మహేశాత్మజం

-భవానీ జగదీశ్వర్ రెడ్డి, తుక్కుగూడ



భూసురపల్లి దీర్ఘ కవిత

దగ్దగోళం

తన కవిత్వంతో సాహిత్య అర్ణ వానికీ భూపాల రాగపు సరిగమల అర్ఘమిచ్చి, నాట రాగంతో మొదలై, సురటి తో అ గ ని సంగీత ఝరి భూసురపల్లి వారీ కలం నుండి జాలు వారిన అక్షరాలు, పాఠకులకు, భూభాగం మీద ధగ్ధ మవు తున్న మానవత్వం ,చందమామ భూ భాగం లాంటి ఎత్తు పల్లాలను , కన్నులముందర సాక్షాత్క రింప చేస్తాయి.

ఏరుకొచ్చిన సమిధలు అగ్నిలో దగ్ధమై వెలుగు పంచినట్లు "దగ్ధగోళం" లోని కవితాక్షరాలు వెంటాడుతాయి.

"ఘట" నాదపు జతులన్నీ కలిసిన పద విన్యాసాలు, గోళం చుట్టి పరిభ్ర మిస్తున్న ఆలోచనలు, ప్రపంచంలోనీ లావణ్య సౌందర్యం అంతటి నీ ఒక చోట కొలువు చేయించారు భూసురపల్లి వెంకటేశ్వర్లు .

ఆయన మొదట సంగీతజ్ఞ. తవిల్ వాద్యగాడు, ఘట వాద్య నిపుణ. తరువాత కవి.

మనసు తెలుపు, ఆంగికం తెలుపు, ఆహార్యం తెలుపు. అన్ని కలిసి న స్వచ్ఛతకు రూపు ఆయన.

శివా ఒడ్డి గారు అన్నట్టు, "ఒక మోహావేశం, ప్రేమ త త్వం కలగలిసిన ఒక అద్భుత నాద" సందేశం అతడు.

కాళ్ళ కట్ట బిగించి, నులక మంచం బిగిని సడలింపు లేకుండా అ ల్లి న కవిత్వం వారిది అంటారు సీతారాం గారు.

ఇంకా ఏమంటే ....

స్వార్థం వేళ్ళూను కున్న ఈ వ్యవస్త ను తలుచు కొ ని, వ్యక్తి గా వ్యక్తం చేసిన క న్నీటి అక్షరాలే ఈ దీర్ఘ కవిత " దగ్ధ గోళం".

పాప భూయిష్ట మైన లోకం లో జరిగే అన్యాయం అక్రమం, అవినీతి, బంధు ప్రీతి, ఒకటేమిటి, సమస్తం ఇక్కడ ధగ్ధ మయ్యేందుకయ్యే సమిధ లు ఈ కాంక్రీటు అరణ్యంలో వెదుక్కుంటారు భూసురపల్లి వారు.

"జీవితంలో తారస పడ్డ ఎదురు దెబ్బలు ,
స్వార్థపు సమీకరణాలు, విశ్వ గమనంలో
ఎదురైన కాల స్వరూపానికి దృశ్య రూపమిస్తారు" భూసురపలి.

పంచాగ్నులు, త్రేతాగ్నుల్లో , మధ్యన మాడి పోయినవి, ప్రజ్వలించినవీ, ధరణి యావత్తు చివరి క్షేత్రమై నవ్వు కుంటుంది.

ఆయన అధ్యయన శీలత్వం ,"హడ్సన్ అడుగు
పొరల్లో, హుయాంగ్ హూ ఉరకల్లో , నైలు నదీ
ప్ర వాహ ధారలల్లో" కొన్ని సర్రియజపు దృశ్యాలు గోచరిస్తాయి.

రకరకాల ఆలోచన లు , మనస్సుని మధిస్తున్న తరుణంలో వెలువడ్డ భూసురపల్లివారి
అక్షరాలు కలవర పెట్టి వెంటాడతాయి.

"చూసినదల్లా స్వాధీనం చేసుకోడానికి విజ్ఞాన శాస్త్రం పదునైన ఆలోచనతో ఎంత నిశితంగా పరిసోధిస్తుందో, ఒక గ్రంథం వ్రాసేటపుడు రచయిత అంత నిశితంగాను తనకు తానులో పల మధనపడి, ఆలోచనల సాహిత్య మధనంతో ఒక గ్రంథం, ఓ పుస్తకం ఒక సంపుటి పురుడు పోసుకుంటుంది. అలాటి గ్రంథం మే "ధగ్ధగోళం."

ఎక్కడో విన్నట్లు వున్న అక్షర సమూహం ఒకటి ఎలుగెత్తి ఇక్కడ కుహూ,కుహూ, ధ్వ ని.

"మనిషి సర్వాన్ని జయించిన /స్వాప్నిక వికటాట్ట హసం చేస్తూ/ మరీచి కాశ్వా లపై స్వారిచేస్తూ/
ఆశల వెంట పరుగు తీస్తున్నాడు/
జీవన చదరంగంలో /కనపడని శత్రువుల మధ్య పోయాడు.
మిత్ర లాభం మరచిపోయి న పావురం / వలలో చిక్కింది/ గెలుపు నందు కోవడం సాధ్య మవుతుందా?

జరిగే ప్ర స్తుత పరిస్థితి కి అన్వయించు కోవచ్చు .

ఎక్కడయినా అన్వయిం చు కనే అక్షరాలు ఎన్నొ కన్నుల ముందర "కథాకళి" చేస్తూ నర్తిస్తాయి.

"నిస్తేజంగా కాల గణణ చేస్తూ,
"మనిషి ఎండిన పత్తి పింజలా ఎగిరిపోతున్నాడు."

ఈ వాక్యం వ్రాసే యడం అంత సులభం గాదు. రచయిత సూష్మ దృష్టి యిక్కడ గమనార్హం.

ఏ పొలం గట్టుపైనో ఎర్రటి మండు టెండలో వడగాలి వీస్తున్న పుడు నడుస్తున్నప్పుడు, వేడిగాలికి పగిలిన పత్తికాయ నుండి

వెలువడ్డ ప త్తి పింజ ను చూసి నప్పటి అనుభవం ఈ వాక్యాల కు "నాంది" కాదా!

అంతటి ప్రస్తావనే ఇంకోటి.
"ప్రతి పొద్దు పొడుపూ/రాలి న పూలను ఏరు కుంటూ/ లెక్క తేల్చు కుంటుంది"

పోయిన సువాసనలను నెలా కొలవాలో తెలియడం లేదు, పొద్దు పొద్దున్నే బుట్టలు, సంచీలు పట్టు కునీ, రాలిన పూలో, కొమ్మనే వున్న పూల ను లెక్కెట్టు కుంటూ పరుగి డే జనం రోడ్డు మొక్కకి ఒక్క రోజన్నా చెంబెడు నీళ్ళు పోస్తారా!ఇంక సువాసనలు ఏమి కొలుస్తారు.

పుస్తకంనిండా ఇలాంటి వాక్యాలు ఎన్నో వెంటాడతాయి.

మనిషిని చూసి సున్నితాన్ని అంచనా వేయడం కాదు. ఎంత విషాదం వుందో, ఎంతటి ఆవేదన వున్నదో యిక్కడ

"కొందరు /ఊరవతల బతకాల/ అంట రానితనాన్ని /హక్కుగా మోయాలి" మనిషి తన అవసరం కోసం చేసిన తప్పి దాలన్నింటిని " ధగ్ధ గోళం"లో కుంభా కార,పుటా కార దర్పణంలో చూపుతారు రచయిత భూసురపల్లి.

అలల వెలుగులో అద్భుతమైన **చిత్రాలు లిఖించిన నదులు/ మనిషి వేసిన కాటుతో / మూలాలుతో సహ ఎండి పోతున్నాయి/ యింకో చోట ఇలా అంటారు రచయిత. గా లి గాంధర్వ మై / ప్రాణాన్ని పరవ శింప జేసేది/**

ఆపాత మ ధుర నాద సుధార్ణవంలో/ మనసు ఆనంద తాండవం చేసేది ,పాల్ రాబ్సన్,వాన్ బిథొ విన్, సంగీతంలో

స్వర సంధానం చేసి, విశ్వేశ్వ రుడి శిఖ లోంచి జారే / గంగా తరంగ పొంగులలో / బిస్మిల్లాఖాన్ రాగ ధార /ప్రాణ ధాతువై ప్ర వహించినా/ నన్ను నేను మరచిపోయి / నాదయిన మరో మాధుర్యలోకంలో జీవించే వాణ్ణి /

ఈ పదాలను ఒక్క సంగీతజ్ఞత వున్న వారే వ్రాయగలరు.

కరోనా విజృంభిన వేళ. మనుషులు శవాల గుట్టలై, దగ్ధమ యిన వేళ రచయిత పడిన వేదన ప్రస్ఫుటం కన్నులకు కడుతుంది. పేవ్ మెంట్ మీద విగత జీవులై/ పేదరి కాన్ని కప్పుకున్న వారిని, చూపించి, శ్రీ శ్రీ, "భిక్షు వర్షీయషి" ని కన్నులకు కట్టించి కన్నీరు పెట్టిస్తారు భూసురపల్లి.

దీర్ఘ కవిత నిండా ఈ అక్షర చిత్రాలే గోచరిస్తాయి.

యుద్ధం భయం మనిషిలో భయం, మారణాయుధాల భయం, వైరస్‌ల భయం, ఇలా రాసుకుంటూపోతే ఏన్నో అక్షర చిత్రాలతో దీర్ఘ కవిత ఒక్కసారిగా వణికిస్తుంది.

ప్రతి పేజీకి ఏదో మనసును కలచి వేసి హృదయాన్ని మెలితిప్పే సంఘటనలు. అన్ని వుటంకిస్తు వుంటే, మళ్ళీ ఇంకో పుస్తక మంత.

యింత అద్భుతమైన దీర్ఘ కవిత వ్రాసిన డాక్టర్ భూసురపల్లి వేంకటేశ్వర్లు ధన్యులు.

"దగ్ద గోళం" నా చేత వుంచిన వచన కావ్యాం ఇంకా వెంటాడుతున్న అక్షరాలు నా హృదయ కుహరంలో వెలుగులు చిమ్ముతున్నాయి.

వారి నుండి "అద్భుతమైన రచనలు వెలువడతాయి" అనటం అతిశయోక్తికాదు. వారికి అభినందనలు.

ప్రతులకు:
శ్రీ మతి భూసురపల్లి
విజయ లక్ష్మీ
302 విజయ శ్రీ రెసిడె న్సి ,
6/3 ఎస్.వి.యన్ కాలనీ
గుంటూరు -522006
సెల్:8374473342.

-యు.వి.రత్నం
9390411069

కలాలే కరవాలాలైతే...!

కలం శక్తి నేనెరుగనిదా...!
తరగతి లీడర్‌గా
నల్లబల్లపై నేను పేరు రాస్తేనే కదా
నాతో కయ్యం పెట్టుకున్న దోస్తులందరి వీపుల్లో
విమానపు మోత మోగింది!
రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్నప్పుడు
నా ఒక్క ఉత్తరమే కదా
నాన్న కాళ్ళకు చక్రాలు తొడిగింది!
అందుకే
ఇప్పుడు కూడా నేను.
నా గుండెల్లో
ఆనందపు జడి పెల్లుబుకినా...
ఆవేదన పూరిత తడి పెరిగినా...
నా భావాలన్నింటినీ
కలములో సిరాగ నింపి
అక్షర సైనికులకు జీవమందిస్తాను!
అమాయకుల ఆక్రందనలకు
వెలుగు రేఖలు సోకాలన్నా...
దురాత్ముల దురాగతాలను
చీల్చి చెండాడాలన్నా...
కలమే కరవాలమై
కరాళ నృత్యం సాగించాలి!
కలమునే ఆయుధంగా చేసుకున్న
ఎన్ని విప్లవాలు
విజయ ఢంకాను మోగించలేదు!
ఎన్ని పోరాటాలు
అద్భుత ఫలాలనందుకోలేదు!
కలమే ఖడ్గమైతే
రక్తం చిందని
శాంతియుత యుద్ధాలే అన్నీ!
సామరస్య పూరిత జీవితమే
అంతటా...!!

-వెగ్గలం ఉషఃశ్రీ
9440370066

లంబోదరుడా..!

శ్రావణ భాద్రపద వరాల వర్షాలు
పుడమి తల్లి పురుడు పోసుకోవడాలు
పచ్చని చీర కట్టి ప్రకృతి సౌందర్యాలు
సకల జీవులకు ఆహ్లాదకర శుభవేళలు
ఆది దేవుడికే అఖండ పూజలు
బొజ్జ గణపయ్యకు ముక్కోటి దండాలు
మంటపాల్లో భజనల వీనుల విందులు
ఉండ్రాళ్ల స్వామికే నైవేద్య వినతులు
గణేష నామంతో ఆకాశ మెరుపులు
ఊరంత కదిలే గణపతి మంటపాలకు!

శ్రద్ధగా వినమంటున్న భారీ చెవులు
మాటల్ని పొదుపుగా
వాడమనే చిన్న నోరు
విజ్ఞాన ఖజానా నింపమనే పెద్ద శిరస్సు
సూక్ష్మంగా గ్రహించమనే చిట్టి చిట్టి కళ్ళు
పరహిత సేవలు చేయమనె చతుర్భుజాలు
విశ్వ రహస్యాలు నేర్చుకోమనె పెద్ద ఉదరం
ఆపన్న హస్తమందించమనే పొడుగు తొండం
పాశాంకుశాలకు పదును పెట్టాలంటూ..
సుముఖ బొజ్జ గణపయ్య నిత్య బోధనలు
హోరెత్తాలి గణపతి బప్పా
మోరియా హోరులు!

- మధుపాళీ
9949700037

మాయలపై మండిపడిన బోయి భీమన్న కవిత్వం

-అమరావతి సాహితీమిత్రులు సభలో ప్రముఖ సినీ రచయిత యర్రగుంట్ల పాణిరావు

మాయలపై మండిపడిన కవిత్వం బోయి భీమన్న రాసారని ప్రముఖ సినీ రచయిత, విమర్శకులు యర్రగుంట్ల పాణి రావు తెలియజేశారు. ఆదివార్రం ఉదయం గుంటూరు బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో అమరావతి సాహితీమిత్రులు నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో అయన బోయి భీమన్న కవిత్వం గురించి ప్రసంగించారు. సమాజంలోని అసమానతలపై కలం ఝుళిపించారని, మానవత్వం ప్రధాన భూమికగా కవితలు రాసారని పేర్కొన్నారు. "గుడిసెలు కాలిపోతున్నాయి" కవితా సంపుటిలో కవిత్వం ప్రజలలో చైతన్యం పెంచి ప్రగతి మార్గంలో పయనించేలా దోహదం చేస్తుందని వివరించారు. "పాలేరు" నాటకం పాత్ర పోషణ, సందేశం చాల గొప్పగా నిర్వహించారని తెలిపారు. జాషువా గబ్బిలం పాత్ర తీసుకున్నట్లు బోయి భీమన్న పిల్లి పాత్రను ఆదర్శనీయంగా చిత్రించారని, వ్యంగ్యం అయన కవిత్వానికి ప్రాణం అని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన డా. రావి రంగారావు సినీ రచయిత, బుల్లి తెర నటులు బత్తిన అగస్తీశ్వరరావు రాసిన "అతిలోక వీరుడు- జగదేకసుందరి 2 " సినీ నవలను ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త డా. మైలవరపు లలితకుమారి నవలను సమీక్షిస్తూ నవలను సినిమాగా తీస్తే అత్యంత జనాదరణ పొంది తీరుతుందని తెలిపారు. "ఈ మాసం కవి"గా చందలూరి నారాయణరావు (అద్దంకి) తాను రాసిన అనేక కవితలను వినిపించి సభను రంజింప జేశారు. సంస్థ కన్వీనరు పింగళి భాగ్యలక్ష్మి చందలూరి రాసిన "మనిషి గుర్తుల్ని బతికించుకుందాం" కవితల సంపుటిని సమీక్షించారు. బలభద్రపాత్రుని ఉదయశంకర్ "కథానిక తీరుతెన్నులు" గురించి చేసిన సోదాహరణ ప్రసంగం సభను బాగా ఆకట్టుకుంది. తరువాత భాగ్యలక్ష్మి నిర్వహించిన కవితా పఠనం కార్యక్రమంలో షేక్ కాసింబి, గడల శివప్రసాద్, గోలి హనుమచ్ఛాస్త్రి, మేళ్లచెరువు మాధవి, లంకా మాధవి, బండికల్లు జమదగ్ని, దత్త ప్రసాద్, మోరుమూరి శేషాచారి (పొన్నూరు), కనగాల జయకుమార్, మన్నం వెంకట గురువు, చల్లా సత్యవతి (పిడుగురాళ్ళ), ఈవూరి వెంకట రెడ్డి (నరసరాపేట), మొదలైన కవులు పాల్గొన్నారు. కవి సమ్మేళన కవితల్ని ప్రముఖ సాహితీవేత్త డా. సుఖవాసి మల్లికార్జున రాయు శాస్త్రి సమీక్షించారు "ఈ మాసం కవి" చందలూరిని, సినీ నవల రచయిత బత్తినను సంస్థ పక్షాన డా. రావి రంగారావు, పింగళి భాగ్యలక్ష్మి, యర్రగుంట్ల పాణిరావు ఘనంగా సత్కరించారు.

అక్షరయాన్

తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్
పురస్కార మహోత్సవ ఆహ్వానం

అధ్యక్షులు: తంగెడ కిషన్ రావు గారు
ఉపాధ్యక్షులు, పి.ఎస్. తెలుగు విశ్వవిద్యాలయం
ముఖ్య అతిథి: చిట్ల పార్థసారథి గారు
ఐఏఎస్(రి), తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్
విశిష్ట అతిథి: ఎస్.కె. జయచంద్ర గారు
ఐపిఎస్, మాజీ డిజిపి
గౌరవ అతిథి: బి. సుమతి గారు
డి ఐ జి, ఉమెన్స్ సేఫ్టీవింగ్ తెలంగాణ
ఆత్మీయ అతిథి: డా. మామిడి హరికృష్ణ గారు
డైరెక్టర్, భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ ప్రభుత్వం
కార్యక్రమ నిర్వహణ: అయినంపూడి శ్రీలక్ష్మి గారు
అక్షరయాన్ వ్యవస్థాపకురాలు

తేదీ: 23.09.2023 @1గం.
వేదిక: ఎన్టీఆర్ కళామందిరం
పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం
నాంపల్లి హైదరాబాద్

సుధా శేఖర్
అధ్యక్షులు, అక్షరయాన్ TWWF

అక్షరయాన్

తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ పురస్కారాలు
(2022 - 2023)

తరిగొండ వెంగమాంబ పురస్కారం (₹5116/-)
పురస్కార ప్రదాత: చిట్ల ప్రమీల గారి పేరుమీదుగా చిట్ల పార్థసారథి ఐఏఎస్(రి) గారు
డా.ముక్తేవి భారతి (2022)
అన్నంగి వేంకట శేషలక్ష్మి (2023)

బండారు అచ్చమాంబ పురస్కారం (₹5116/-)
పురస్కార ప్రదాత: బైస కళావతి గారి పేరుమీదుగా బైస దేవదాసు గారు
వి. ప్రతిమ (2022)
డా.తాళ్లపల్లియాకమ్మ(2023)

కుప్పాంబిక పురస్కారం (₹5116/-)
పురస్కార ప్రదాత: పొన్నం సత్తెమ్మ గారి పేరుమీదుగా పొన్నం రవిచంద్ర గారు
చుక్కాయపల్లి శ్రీదేవి (2022)
దేవనపల్లి వీణావాణి (2023)

రంగాజమ్మ పురస్కారం (₹5116/-)
పురస్కార ప్రదాత: అయినంపూడి సరోజిని పేరుమీదుగా అయినంపూడి శ్రీలక్ష్మి గారు
డా.ఆలూరి విజయలక్ష్మి (2022)
డా.వసుంధరారెడ్డి (2023)

అక్షరయాన్
యువరచయిత్రి పురస్కారం(₹2501/-)
పురస్కార ప్రదాత: మామిడి స్వరాజ్యం పేరుమీదుగా డా. మామిడి హరికృష్ణ గారు
రేణుక ఈదొల్ల (2022)
రాచూరి శ్రీచందన (2023)

అక్షరయాన్ బాలికాపురస్కారం (₹2501/-)
పురస్కార ప్రదాత: బతుకమ్మ ఫౌండేషన్ ద్వారా డా. బండారు సుజాతాశేఖర్
వైష్ణవి తడపాకల్, నిజామాబాద్ (2022)
అంజనా సాత్విక్, విశాఖ పట్నం (2023)
పురస్కార ప్రదాత: అక్షరయాన్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ (2116/-)
సాయి నవీన, భద్రాద్రి కొత్తగూడెం

అక్షరయాన్ బాలుర పురస్కారం (₹2501/-)
పురస్కార ప్రదాత : శ్రీ ఫౌండేషన్ ద్వారా బండారు జయశ్రీ గారు
రేవంత్ గౌడ్, సిద్ధిపేట (2022)
లక్ష్మీ గణేష్, పెద్దపల్లి (2023)

'భాష' అంశంపై అక్షరయాన్
నిర్వహించిన కవితలపోటీ విజేతలు
బహుమతి ప్రదాత: అన్నంగి వేంకట శేషలక్ష్మి గారు

మొదటి బహుమతి: తక్కళ్ళపల్లి స్వాతి, హన్మకొండ (2001/-)
ద్వితీయ బహుమతి: స్వాతికాంత్ బోడిగాం,ఆదిలాబాద్(1501/-)
తృతీయ బహుమతి: వాడపల్లి రాధ, హైదరాబాద్ (1001/-)

విరజానంద వైదిక విద్యాలయానికి
అక్షరయాన్ అందిస్తున్న విరాళం ₹5000/-

కథ — తండ్రి బహుమతి

వెంకన్న తన ముగ్గురు కొడుకులను పిలిచి కొంత డబ్బును ఇచ్చి " ఒరేయ్! మీ ముగ్గురు నేను ఇచ్చిన డబ్బుతో మన వంశానికి మంచి పేరు తెచ్చే పని ఏదైనా చేయండి . తద్వారా మీరు ఆర్థికంగా కూడా లాభం పొందాలి. అలా మీరు చేసిన మంచి పని నలుగురు మెచ్చే లాగున ఉండాలి. ఎవరైతే నలుగురు మెచ్చే లాగా మంచి పని చేస్తారో వారికి నేను ఒక బహుమతి ఇవ్వాలని అనుకుంటున్నాను. మీకు ఆ బహుమతి ఏమిటో తర్వాత చెబుతాను. మీకు ఒక సంవత్సరం వరకు గడువు ఇస్తాను. ఈ సంవత్సరంలోగా మీరు ఏదైనా మంచి పని చేసి నాకు చెప్పండి " అని అన్నాడు . అందుకు కుమారులు ' సరే నాన్నగారు 'అని తండ్రి ఇచ్చిన డబ్బులు తీసుకొని వెళ్ళిపోయారు.

ఇలా ఒక సంవత్సరం గడిచింది. వెంకన్న తన కుమారులను పిలిచి తాను ఇచ్చిన డబ్బులు ఏం చేశారని ప్రశ్నించాడు . మొదటివాడు తాను వ్యాపారంలో ఆ డబ్బును మొత్తం పెట్టుబడిగా పెట్టి నష్టపోయానని చెప్పాడు. ఇక రెండవవాడు తన ఇంటికి కావలసిన ఖరీదైన వస్తువులను కొన్నానని చెప్పాడు. మూడో వాడు తాను తన డబ్బును కొంత వ్యవసాయంలో పెట్టుబడిగా పెట్టానని, మిగిలిన మొత్తాన్ని దానధర్మాలకు వినియోగించానని చెప్పాడు. అప్పుడు వెంకన్న వారితో "ఒరేయ్ ! నా బహుమతిని మూడవ వాడికి ఇస్తాను రా!" అని అన్నాడు.

అప్పుడు మొదటివాడు "నాన్నగారూ! నేను వ్యాపారంలో మొత్తం నష్టపోయాను. నాకు సాయం చేయకుండా ఆ డబ్బు ను వ్యవసాయానికి, దానధర్మాలకు అనవసరంగా ఖర్చు చేసిన మన చిన్నవాడికి ఇవ్వడం ఏమిటి ?"అని అన్నాడు . తర్వాత రెండోవాడు కూడా అదే మాట అనడంతో పాటు " నాన్నగారూ! మీరు ఇచ్చిన డబ్బుతో నేను కొన్న వస్తువుల ధర కూడా చాలా పెరిగింది . నన్ను నలుగురు మెచ్చుకుంటున్నారు కూడా! నేను మీ డబ్బులు సద్వినియోగం చేసినట్లే కదా ! మళ్లీ వీటిని అమ్ముకుంటే నా డబ్బు నాకు వస్తుంది కదా"అని అన్నాడు. అప్పుడు వెంకన్న నవ్వుతూ "ఒరేయ్ ! నీ ముందర వారు మెచ్చుకోవడం కాదు. చాటున కూడా వారు నిన్ను ప్రశంసించాలి. నీ వస్తువుల ధర కొంచెం పెరిగినా వాటికి ఆ ధరను ఇచ్చి ఎవరూ తీసుకోరు. అవి పాత వస్తువులు అవుతాయి కదరా !"అని అన్నాడు .

ఇక మూడవవాడు "నాన్నగారూ!మీరు ఇచ్చిన డబ్బు వ్యవసాయంలో ఖర్చు పెట్టాను. దాన ధర్మాలు చేసాను. ఆ ప్రకృతి కరుణించి వర్షాలు బాగా కురవడం వల్ల నాకు పంట లాభం వచ్చింది. మీ డబ్బు రెండింతలు అయింది" అని అన్నాడు. . అప్పుడు తండ్రి "చూశారా !వాడు వ్యవసాయం చేసి పదిమంది కడుపులు నింపడమే కాకుండా నలుగురికి సాయం చేసి మన వంశ కీర్తిని నలువైపులా వ్యాపింప చేస్తున్నాడు. వీడిని,వీడు చేసిన పనులను ఊళ్లో అందరూ మెచ్చుకుంటున్నారు. వీడికి రేపు ఎంతోమంది సాయపడతారు. ఆ దానధర్మాలువెలకట్టలేని ధనం. అందుకే ఆ ప్రకృతి కూడా వాడికి సాయం చేసింది" అని తన బహుమతిని డబ్బు రూపంలో చిన్నవాడికి ఇచ్చాడు. అతడు ఆ డబ్బును తాను ఒక్కడే తీసుకోకుండా తన సోదరులకు కూడా పంచి తన గొప్పతనాన్ని చాటుకున్నాడు.

-సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
9908554535

అల్జీమర్స్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం కావచ్చు

– డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

నాడీమండల సంబంధ రుగ్మత (న్యూరొలాజికల్ డిజార్డర్) మూలంగా మెదడు సంకోచం, మెదడు కణాలు నశించడంతో జ్ఞాపకశక్తిని కోల్పోవడం, ప్రవర్తనలో తేడాలు, ఆలోచనలో విపరీత ధోరిణిలు, సామాజిక నైపుణ్యాల్లో వ్యత్యాసాలతో స్వతంత్రంగా జీవనం గడపలేని ప్రమాదకర అల్జీమర్స్ (డెమెన్షియా) రుగ్మత కలుగుతుంది.

ప్రపంచవ్యాప్తంగా 50 మిలియన్ల ప్రజలు డెమెన్షియాతో బాధపడుతున్నారని, ఇందులో 70 శాతం వరకు అల్జిమర్స్ రోగులు ఉండవచ్చని అంచనా వేశారు.

ఒక్క అమెరికాలోనే 5.8 మిలియన్ల అల్జిమర్స్ వ్యాధిగ్రస్థులు ఉన్నారని, వీరిలో 80 శాతం 75 ఏండ్లు దాటిన వృద్ధులే ఉన్నారని తేలింది. 85 ఏండ్లు దాటిన వృద్ధుల్లో 33 శాతం మందికి అల్జీమర్స్ వ్యాధి కనిపిస్తుంది.

సరైన శాశ్వత చికిత్స లేకపోయినా, వైద్యంతో కొంత ఆలస్యంగానైనా ఉపశమనం లభించి, తమ పనులను తామే చేసు కోవడానికి వెసులుబాటు కలుగుతుంది.

అల్జీమర్స్ వ్యాధి ముదిరితే మెదడు కుచించుకొని పోవడం, డీహైడ్రేషన్, ఇన్‌ఫెక్షన్ కలిగిగి చివరకు మరణం కూడా జరుగవచ్చు.

వ్యాధి లక్షణాలు:

తాజా సంఘటనలు కూడా మరిచిపోవడం, జ్ఞాపక శక్తిని క్రమంగా కోల్పోవడం, విపరీత ప్రవర్తనలు, స్వతంత్రంగా పనులు చేసుకోలేకపోవడం, దినచర్యను మరిచి పోవడం, మాట్లాడడం/వ్రాయడంలో సమస్యలు, ఇంట్లో వస్తువుల్ని వెతకలేకపోవడం, మనుషుల్ని గుర్తించలేకపోవడం, నిర్ణయాలు తీసుకునే స్థితిని కోల్పోవడం, మానసిక అస్థిరత్వం, సమూహాలకు దూరంగా జరగడం, నిద్ర అలవాటు మారడం, చికాకు పడడం, ఆవేశ పడడం, మానసిక ఒత్తిడిలో ఉండడం, మెదడు క్రియాశీలత క్షిణించడం, మతిమెరుపు ముదరడం లాంటివి అల్జీమర్స్ వ్యాధి లక్షణాలుగా పేర్కొనబడ్డాయి. అతి ప్రమాదకర అల్జిమర్స్ వ్యాధి వయోవృద్ధుల్లో అధికంగా కలుగుతుంది.

ట్రాఫిక్ రణగొణ ధ్వనుల వల్ల కూడా ఈ వ్యాధి కలుగవచ్చు. జ్ఞాపకశక్తి కోల్పోవడం, తీవ్ర చిత్తవైకల్యం, దిన చర్య నిర్వహణలో ఇతరుల సహాయం అవసరం కావడం లాంటి లక్షణాలు అల్జీమర్స్ వ్యాధికి లక్షణాలు అవుతాయి.

అవగాహనతో ఉపశమనం:

ఇలాంటి ప్రమాదకర వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన, వ్యాధి లక్షణాలు, వైద్య సదుపాయాలు, వ్యాధిగ్రస్థుల పట్ల సహానుభూతి ప్రదర్శనలు లాంటి అంశాలను ప్రజలకు వివరించే ఉద్దేశంతో ప్రతి ఏట 21 సెప్టెంబర్‌న 'ప్రపంచ అల్జిమర్స్ దినం' పాటించుట ఆనవాయితీగా మారింది.

మనిషి ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించినప్పటికీ మానసికంగా జ్ఞాపకశక్తిని కోల్పోవడం కనబడుతుంది.

'బ్లడ్–టు–బ్రెయిన్ పాత్‌వే' కారణంగా అల్జీమర్స్ వ్యాధి కలుగుతుందని ఇటీవల కనుగొన్నారు. కొన్ని ప్రత్యేక పోషకాహార పదార్థాలు (కూరగాయలు, చిక్కుడు, చేపలు, ఆలివ్ ఆయిల్, హోల్ గ్రేయిన్స్ సాంటివి) తీసుకోవడం వల్ల మెదడు క్షీణత తగ్గుతూ, అల్జీమర్స్ వ్యాధి కొంత వరకు నిరోధించబడుతుంది. కోవిడ్–19 వ్యాధితో అల్జీమర్స్ వ్యాధి పెరిగిందని కూడా తేలింది.

సాధారణ ప్రజానీకం అల్జిమర్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి, వ్యాధిగ్రస్థులను సహానుభూతితో చూసుకోవడం, రోగ లక్షణాలను/ చికిత్స మార్గాలను తెలుసుకోవడం, రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం లాంటి జ్ఞానంతో డెమెన్షియాను దూరం చేద్దాం, వృద్ధులను పూలలో పెట్టి చూసుకుందాం.

(21 సెప్టెంబర్ 'ప్రపంచ అల్జీమర్స్ దినం' సందర్భంగా)

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్- ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, సెప్టెంబర్ 21:(కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త దుర్గం త్రిమూర్తి ఇటీవల మరణించగా, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాదబీమా ద్వారా మంజూరైన రూ. 2లక్షల విలువ గల చెక్కును రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బుధవారం కార్యకర్త తండ్రి నర్సయ్యకు ఎమ్మెల్యే దాసరి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా పార్టీ కాపాడుకుంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు నిరంతరం పార్టీ అండగా నిలుస్తుందన్నారు. త్రిమూర్తి గతంలో మరణించగా, పార్టీ సభ్యత్వం ఉన్న దృష్ట్యా రూ. 2లక్షల బీమా వర్తించడంతో ఆపద సమయంలో వారి కుటుంబానికి చెక్కును అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ మండిగ రేణుక రాజనర్సు, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్ విజయ భాస్కర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాడ కొండాల్ రెడ్డి, సర్పంచ్ గోపు విజేందర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రేమలత కమలాకర్ రెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు కప్పల ప్రవీణ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు పెద్ది సమ్మయ్య, న్యాతరి పోచాలు, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నరేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడుగుల మహేందర్, రాజకొమురయ్య, మడ్లపెల్లి శ్రీనివాస్, చిలుముల లక్ష్మణ్, ఇరుగురాల తిరుపతి, కవ్వంపెల్లి అనిల్, అనిల్ కుమార్, బాసంపెల్లి వినోద్, సిద్ది తిరుపతి, పున్నం మధు, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య, కిట్టు, బన్నీ, విజయ్, సందీప్ రెడ్డి, చంద్రయ్య, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన బీసీలకు 50శాతం రిజర్వేషన్స్ కల్పించాలి

నిజామాబాద్, సెప్టెంబర్ 21: జనాభా ప్రాతిపదికన బీసీలకు 50శాతం రిజర్వేషన్స్ కల్పించాలని బీసీవీఎస్ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశపెట్టడం సంతోషకరమైన విషయమైనప్పటికీ మహిళా బిల్లును మహిళా బిల్లుగానే చూడాలి.. లేదంటే కులాల వారీగా జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ ప్రతి ఒక్కరికీ జనాభా ప్రకారం సమానంగా రిజర్వేషన్ కల్పిస్తూ భారతదేశంలోనే అత్యధికంగా ఉన్నటువంటి బీసీలకు 50శాతం రిజర్వేషన్స్ కల్పించాలని ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ అన్నారు.

బీసీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బుధవారం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని స్థానిక ఉమెన్స్ కాలేజ్ నుండి కంటేశ్వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నవతె ప్రతాప్ మాట్లాడుతూ బీసీలకు 50శాతం రిజర్వేషన్స్ కల్పించాలని, లేదంటే పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నవాతే ప్రతాప్ కార్యదర్శి వైశాచి సంతోష్, నగర అధ్యక్షులు, కార్యదర్శి వెంకట్, యాదవ్ ప్రసాద్, జిల్లా నాయకులు పరమేష్, చిన్న, సతీష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

డా॥ వడ్డేపల్లి కృష్ణ, గుదిబండి వెంకటరెడ్డిలకు అక్కినేని పురస్కారాల ప్రదానం

ఈనెల 17న రవీంద్రభారతిలో అక్కినేని శతజయంతి సభలో డా॥వడ్డేపల్లి కృష్ణకు 'సినీరత్న' పురస్కారం ప్రదానం చేస్తున్న అక్కినేని తనయ నాగ సుశీల, మురళీమోహన్, తానా అధ్యక్షులు మురళి వెన్నం, తానా పూర్వ అధ్యక్షులు తోటకూర ప్రసాద్, కొండబోలు రవి, ఆకునూరి శారద.

గత ఐదు దశాబ్దాలుగా సాంస్కృతిక సేవ చేస్తున్న జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుదిబండి వెంకటరెడ్డిని అక్కినేని అంతర్జాతీయ ప్రత్యేక పురస్కారంతో సత్కరిస్తున్న అతిథులు.

డా॥ఏనుగు నరసింహారెడ్డికి ఉదారి నాగదాసు స్మారక పురస్కారం

ప్రముఖ తత్వ కవి ఉదారి నాగదాసు స్మారక సాహితీ పురస్కారంను 2023 సం వత్సరానికి గాను ప్రముఖ కవి, విమర్శకులు, డా॥ ఏనుగు నరసింహారెడ్డి గారికీ న్యాయ ముర్తులు ప్రకటించినట్లు అవార్డు కన్వీనర్ డా॥ ఉదారీ నారాయణ తెలియజేశారు. ఈ పురస్కారాన్ని ఈనెల 24న ఆదిలాబాదులో జరిగే పురస్కార ప్రదానోత్సవంలో నగదు బహుమతి అందజేయడంతో పాటు ప్రశంసా పత్రం, శాలువాతో సత్కారం వుంటుందని తెలియజేశారు .

పీచర సునీతారావు సాహిత్య పురస్కారాలకు ఆహ్వానం

స్వర్గీయ శ్రీమతి పీచర సునీతారావు పేరుతో ఈ సంవత్సరం, యథాక్రమంగా తృతీయ వార్షిక పురస్కారాలు ప్రదానం చేయడం కోసం, పీచర సునీతారావు ఫౌండేషన్, కవిత్వం, కథలు, విమర్శ అనే మూడు సాహిత్య విభాగాల నుండి సంపుటులను ఆహ్వానిస్తున్నది. మార్చ్ 2020 నుండి మార్చ్ 2023 వరకు వెలువడిన రచనలే పంపించాలి. ఈ మూడేళ్లకు ముందుగాని తరువాతగాని వచ్చిన రచనలు పరిశీలించబడవు. కవిత్వం, కథ, విమర్శతో ఎన్నికైన ప్రతి సంపుటానికి 15000 రూ. నగదు, మరియు సత్కారం ఉంటుంది. రచనలు ప్రతి విభాగంలో మూడు కాపీలు పంపించాలి.

రచనలు మాకు చేరవలసిన చివరి తేది: **15 అక్టోబర్ 2023.** రచనలు ఈ చిరునామాకు పంపించాలి.

పీచర సునీతారావు ఫౌండేషన్, కేర్‌ఆఫ్/ విజయేందర్ రావు, ఫ్లాట్ నెం. 505 బ్లాక్ డి, భీమాఫ్రైడ్ అపార్ట్‌మెంట్స్, నియర్ సుచిత్ర సర్కిల్, జీడిమెట్ల, హైదరాబాద్–67. తెలంగాణ సెల్: 9866043441, 9848698699

-పీచర విజయేందర్ రావు, ఫౌండేషన్ చైర్మన్
-కాంచనపల్లి గోవర్ధన్‌రాజు, అవార్డ్ కమిటీ కన్వీనర్



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 954వ రోజు 'మల్లెపూలు' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. 'మల్లెపూలు' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా...

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంశ కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

మరుమల్లెలు

పూలలో మారాణి
హాయిలో రేరాణి
తొలిరేయి పూబోణి
మల్లె నామధారిణి.
మాఘ మాసాన వసంతం
మల్లెపూలు పూసే కాలం
మనువుకు మంచి ముహూర్తం
పలుకు తొలిరేయికి స్వాగతం
మల్లె పూల పట్టె మంచం .
రేకమల్లెలు
గుండుమల్లెలు
సిరిమల్లెలు
పేరేదైనా సుగంధాలు
మగువ మనసు దోచే మనో నాయికలు
మగని మురిపించే మల్లెపూల కురులు
ఆ మరునికైనా రేకెత్తించు రిమ్మతెగులు
ముగ్ధ సిగన మల్లెల మాలలు
ఆ ఇంతి మాటలు
చక్కెర మూటలు
ఆ పూబంతి నవ్వులు
రంగుల హరివిల్లులు
ఆ కాంత కనుబొమ్మలు
మరుదెత్తిన విల్లులు
ఆ సుదతి సైగలు
సంధించిన సుమ శరాలు
ఆ చేమంతి చూపులు
విసిరిన వలపు బాణాలు
చేయునవి మగని మదికి
మధుర గాయాలు
మదిన మిగిల్చు
మాయని మధుర స్మృతులు.
వస్తే మమతల మల్లెల మాసం
తీస్తుంది కోయిల కమ్మని రాగం
పడతికి పండగే ప్రతి దినం
పరవశం కొత్తజంట జీవితం
అల్లుకుపోవు ఆలుమగల బంధం
మోహం పెంచే మల్లెలమాసం కోసం
రావలసిందే మళ్ళీ మాఘమాసం.

-జె.వి.కుమార్ చేపూరి

గ్రీష్మ పరిమళం

ఊహలన్నీ మోసుకుంటూ
ఊసులన్నీ మూటకట్టుకుని
ఉడికించే యవ్వనాలలో
పరిమళించే మనసు మనోహరం.
మాటలలోనో మననంలోనో
భావనలోనో బ్రతుకుబాటలలోనో
ప్రతివారికి సుపరిచితమే
పరమ సుందర పరిమళాలు.
పల్లవిగా ఎత్తుకుని
పాటగా మలుచుకుంటే
సెలయేటి గలగలలే
కొండా కోనలలో
అల్లన తిరిగే
సిత్రమైన పక్షుల
పలుకుల కువకువలే
పలికించగా.
ఆనందాలకు చిరునామాగా
అలకలకు చిరు కానుకగా
సురుచిర మృష్టాన్నమే
ప్రేయసీ ప్రియుల అవ్యక్తాలకు.
మరో లోకమై వర్ధిల్లదా
మనసు పల్లవించే వేళలలో
మమతా కాంతులు ప్రసరించే
గాలులలో
తీయని అనుబంధపు సవ్వడిగా.

– నగునూరి రాజన్న

చిరు సొగసులు

మల్లెలు కావవి
మనసు పంచుకునే రాగ రంజితాలు
మత్తు గొలుపుతూ
హాయినిచ్చే పరిమళాలు
రారమ్మంటూ పిలిచే రసరాణులు
వాడి వేడి నిట్టూర్పులలో నలిగే
మల్లెలు
ఇంతుల కొప్పులకే
అందం తెచ్చే సరాగాలు
శ్వేతవర్ణపు అందంతో ఆకర్షించే
విరులు
వేణియ నాద వినోదంలా
తపనల వేడిని పుట్టించే మల్లెలు
దేవుని మెడలో
అలంకరించిన
వాడిపోని పరిమళ పుష్పాలు
మాఘమాస మమతలన్నీ
మరులుగొలుపునులే
ముచ్చటల ఊసులాటల
గుసగుసల పరిమళమే
పెళ్లినాటి మాధుర్యాల
గుబాళింపులే
తొలిరేయి తమకాల సవ్వడులే
మగని మనసు చూరగొనే
మగువ వేణిలోని ముత్యాలే
రారమ్మంటూ మత్తుగ పిలిచే
రస గుళికలే
వినూత్న సవ్వడుల
ఒరవడుల రాపిడిలే
మరువనివ్వని
నిదురపోనీయని
గుబాళింపుల పూవులే
వెన్నెలతో పోటీ పడుతూ
వెండిధారల ఘుమఘుమలే
మల్లెలు కావవి
మగువ మనసుల చిరు సొగసులే

-పురం మంగ

వేసవి పరిమళం

మండుటెండల్లో
ఓ పిల్లతెమ్మెర
మోసుకొస్తున్న పరిమళం
ఎక్కడిదీ అనే సంభ్రమంతో
కిటికీ రెక్క
ఓరగా తెరిచాను
తెల్లని సోనలు కురిపిస్తూ
మల్లెతీగ లో ఉగిసలాడుతూ
విరిసిన కుసుమాలు
చిరునవ్వులతో పలకరించాయి.
ఆ సువాసనలు
మైమరచి ఆఘ్రాణిస్తూ
అరమోడ్పు కనులతో
చెలికాని కౌగిలిలో
ఒదిగిపోయే
ఊహాచిత్రాలేవో
మదిలో వెదిలి జాలువారాయి
కవితలు
ఈ మహిమ నా కలానిదా?
కాదు.. కాదు..
మల్లెపువ్వులదే సుమా!.

– లీలారెడ్డి

పూసిన మల్లెలు

కం.
మల్లెలు పూచెను మెండుగ
తెల్ల దనంబును గలిగియు తెగముచ్చటగన్
గొల్లలు దెంపిరి రోజును
చిల్లర గవ్వల కొరకని చిత్రము రామా!.

-జక్కని గంగాధర్

శ్వేత పుష్పాలు

సూర్యోదయం మొదలు
మల్లె తోటల్లో పూలు
ఘుమ ఘుమ గుబాళింపు
ఆలయాల్లో మల్లెదండల
అలంకారాలు అద్భుతాలు
మధురమైన దరహాసం
మల్లెల తో పోలిక
తెల్లని మల్లెల తో
అందమైన పోలిక
ముత్యాలు తెల్లగ మెరుస్తూ
మల్లెల పోలిక
వేసవిలో మల్లెల అందాలు
ఎంతో అద్భుతాలు
సర్వ కాలాల్లో పూజకు
మంచి సుగంధ పుష్పాలు
పెళ్లి పేరంటాల లో పెద్ద పీట
పూజల్లో మల్లెదండల లో
కనకాంబరం మాచిపత్రితో
దేశ జండాను పోలిన
అలంకరణ
అమ్మాయిలకి పూలతో
జడల అల్లికలు
ఎన్నో రకాల
ప్రత్యేక అలంకరణకు మల్లెలు
నేడు పెళ్లి పందిరిలో
మల్లె పూలతో అద్భుత
అందాల అలంకరణలు.

-నారుమంచి వాణీప్రభాకరి

కాలంగాని కాలం

కాలం గాని కాలంలో
దర్పణంలో విరిసే మల్లెపూలు
వర్షాల ముసుగులో ఉల్లి కంపు
ఎక్కడ మల్లెల గుబాళింపు!?.
తెల్లనైన మల్లికి
లేదు గొడుగు
సెంట్ స్ప్రే చల్లుకుని
పెళ్లి పేరంటాలతో హడావిడి.
నాకవితలో
మల్లెలు విరియవు
కాగడా వేసి వెతికితే
జాజులు చేమంతులు
మల్లెలాంటి దుస్తులు
బురదమరకల బెదురుతో
ధరించరు.

-ఎ.రాజ్యశ్రీ

పరిమళాలు

మల్లెపూలు తెల్లగా
మంచి మనస్సు చల్లగా
సుగంధాల వ్యాపనానికి మల్లెపూలు
మమతల పంపిణీకి మంచి మనస్సు
బొడ్డు మల్లె అయినా
కాడమల్లె అయినా
సువాసనతో
ముక్కు పుటాలకు కానుక
పక్కవారి మనస్సు రంజింపజేసేందుకు
దారంతో జతకట్టి దండగా పరివర్తనం
శిఖలోచేరి ఆభరణం
పలువురికి ఉపాధి
ఎన్ని పరిమళాలు వెదజల్లినా
రూపు గుణం మారనంతవరకే
మారాయో చెత్త బుట్ట పాలే
చివరికి పెంట పాలే
మనిషి చేసిన మంచిపనులు
మనిషి ఉన్నా లేకున్నా
చిర స్థాయి.

-గుండం మోహన్ రెడ్డి



సిరులనవ్వులు

పూల అందాలు
పూపరిమళాలు
మనసుకు అమితానందకరం
మల్లెల వేళ
వెన్నెల కురిసే వేళ
మల్లెల గుబాళింపులు.
మనసుని దోచే సమయాన
మధుర మంజుల మురళీ గానం
మనసు నలరించేందుకు
మెదిలింది మదిలో
రాధా మాధవీయం
మల్లెపువ్వు వాసన
మనుగడకే అపురూపం
మదిలో భావనల కవ్వింతలు
వెన్నెల రాత్రుల్లో మల్లెల హవా
విప్పారిన కనుల సైగలు
మదిని మురిపించేందుకు
అమిత ప్రేమ వాహిని
నింపుతుంది హృదయ పీఠికపై
పరమాత్మను
మల్లెలు మనసుని దోచు
మనసు భగవంతుని తలచు
ప్రకృతి మాత వరాల బిడ్డ!!.
ఈ మల్లెల నునుసిగ్గుల
తెల్లని పూలు
అలరించేందుకు వచ్చాయి
అందరి హృదయాల్లో
పరిమళాలు నింపేందుకు!!!

-కె.కె.తాయారు

దేవుని గుడికి

పల్లవి: మల్లెపూల హారాలతో
అర్పణ చేద్దామా
మనసు అర్పణ చేద్దామా
మనసే మందిరంలో నిలిపి
నయన కాంతిలో నిలుపుదామా
నయన కాంతిలో నిలుపుదామా
చరణం: కదిలే దేవతలకు పిలుపుమాల
నందన జీవనమే నీవయి
జగతిలో వెన్నెల వెలుగులు
నిలిచిపోయే హృదయ హారతులే ఇచ్చి
మనసు కోయిలగా నిలిపీ
పాటల మాలలో నిలిపే
కనుల ముందు నిలిచీ
హృదయ రాగమే నిలిపీ
చరణం 2: కోటి రాగాలు వికసించి
నవజీవనవేదం నిలిపీ
భవితలో వెలుగు నీడవయి నిలిచి
కథలలో నీవై కవితల వానై
కలిపిన మమతల కోవెలలో
కదిలించే నాదము నీవై
మధుర హృదయ రాగమై
వికసించిన వేణునాదమై.

– వి. సంధ్యారాణి

కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న
'బుధవారం బాద్షా' పోటీ ఫలితాలు

అడ్మిన్: రమాదేవి కులకర్ణి
8985613123



నిర్వహణ: శ్రీమతి సత్య నీలిమ

(ప్రథమ)

ఛేదించాలి

చీకటి చీల్చే సూర్యకిరణంతోనే
ఆరంగ్రేటం చేస్తున్నట్టున్నాయి
నక్కి నక్కి దాక్కున్న సమస్యలు..
అభిమన్యునిలా ఛేదిస్తున్నా..
ప్రతీ పేజీ జఠిల ప్రశ్నలతో
సాలెగూడులా
కృష్ణవర్ణాన్ని అద్దుకుని
నేస్తున్నాయి కర్మ నేతగాళ్ళ వలె..
చెరగని చిరుదరహాసాన్ని
మోముపై పూసుకుంటున్నా..
కన్నీటి తుఫాన్లు హెచ్చరిక లేకుండా
అలజడి చేసి పోతున్నాయి..
అయిన అలసిన మేనుకి
ఓ దివ్య స్వాంతన కలిగిస్తుంది
ధైర్యమనే లేపనం
హృదయం పూస్తూ..
రేపటి పేజీ మ్రోగించిన
విజయఢంకా నభోవీధికి వినబడాలంటే
నేను పడిలేచే నిత్య కెరటమవ్వాలి కదా!
అప్పుడే విజయం వజ్రములా మెరుస్తుంది..



-శ్రీదేవి సురేష్ కుసుమంచి

(ద్వితీయ)

సమస్యలతో పోరాటం

ఎన్నాళ్ళని తప్పటడుగుల నడకను సాగిస్తావు...
పరుగెత్తు నిన్ను నీవు నిరూపించుకునే జీవన పరుగుపందెంలో...
ఎదురైన ప్రతీసమస్యాక గురువవుతుంటే...
తారసపడే ప్రతీమలుపొక పాఠమవుతుంటే...
ఎన్నేళ్ళని ఎదురుదెబ్బలు తింటావు...
తిరగబడు నీసత్తా ఏంటో చూపుతూ...
పొంచియున్న గుంటనక్కల వంచనను తిప్పికొడుతూ....
ఎంతకాలమని నిరాశలవలయంలో చిక్కి విలవిలలాడుతావు...
అపజయాలను తిప్పికొట్టే సత్తా నీకున్నప్పుడు...
ఆకలిప్రేగుల రాగం నీకేం కొత్తకాదుగా...
ఆశయాన్ని చేరలేనని సంశయించడానికి...
ఒంటరిపయనం నీకు అలవాటేగా...
ఆపద సమయాల్లో అయినవారి నిరాదరణను చవిచూస్తూ..
ఇప్పటికైనా తెలుసుకో....
నిన్నునీవు నిలదొక్కుకునేందుకు పోరాడక తప్పదని...
జననమరణాల్లో సైతం ఏకాకివేననే
జీవనతాత్పర్యాన్ని గ్రహిస్తూ...

-స్వప్నకృష్ణ

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.